మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 19-3-2022 • సంపుటి:7 • సంచిక:48 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, ఆదివారం, తిథి: ద్వాదశి, ఉ.8.07 వరకు, తదుపరి త్రయోదశి, నక్షత్రం: ధనిష్ఠ, ఉ.12.29 నుంచి రా.10.04 వరకు, వర్జ్యం: ఉ.4.32-5.59 వరకు, దుర్ముహూర్తం: మ.12.00-12.47 వరకు, రాహుకాలం: సా.4.53-6.23 వరకు

ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి పసిడి ధర..!

ముంబై: పసిడి ధర రికార్డు స్థాయికి చేరుకుని వినియోగదారులకు షాకిస్తోంది. బులియన్ వర్గాల అంచనాలకు అనుగుణంగానే ఆల్ టైం రికార్డులను బ్రేక్ చేసింది. దేశీయంగా గతం వారంరోజుల వ్యవధిలో ధర రూ.3,520 కు పైగా పెరిగింది. బంగారం ధర ఈ మధ్యకాలంలో ఇంత పెరుగుదల ఎప్పుడూ నమోదు కాలేదు. అమెరికా బ్యాంక్ సంక్షోభం పసిడి ధరలకు ఊతమిస్తోంది. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 55,300గా వద్ద ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,320 రూపాయలను దాటేసింది. శుక్రవారం నాటి ధరతో ..మిగతా 2లో

పుతిన్‌పై ఐసీసీ అరెస్ట్ వారెంట్..

మాస్కో, మార్చి 18: రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించడం వంటి యుద్ధ నేరాలకు బాధ్యుడిగా పేర్కొంటూ ఈ మేరకు వారెంట్ జారీ చేసినట్లు ఐసీసీ స్పష్టం చేసింది. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై సైనిక చర్య మొదలు ఈ నేరాలకు పాల్పడినట్లు పేర్కొంది. అయితే.. తాము ..మిగతా 2లో

అవన్నీ యూపీఏ హయాంలోని కేసులే

దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాయి

సీబీఐ, ఈడీ దాడులపై అమిత్ షా స్పందన

న్యూఢిల్లీ, మార్చి 18: సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు హోంశాఖ మంత్రి అమిత్ షా గట్టి సమాధానం ఇచ్చారు. సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తోన్న కేసుల్లో రెండు మినహా మిగతావన్నీ యూపీఏ హయాంలో నమోదైనవేనన్నారు. ఆ సంస్థలు పాదర్శకంగా ..మిగతా 2లో

పేపర్ లీకేజీ కేసులో.. ఎవ్వరినీ వదలం..

కుట్ర కోణంపై దర్యాప్తు చేస్తున్నాం

దోషులను కఠినంగా శిక్షిస్తాం

రాజశేఖర్ వెనుక ఎవరున్నారో తేలుస్తాం

ఆ ఇద్దరి వల్లే పేపర్ లీకేజీ

రాజకీయాల కోసం పిల్లల జీవితాలతో ఆడుకోవద్దు

టీఎస్‌పీఎస్సీ.. దేశంలోనే అత్యుత్తమ సంస్థ

మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 18 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో ఏ2గా ఉన్న రాజశేఖర్ రెడ్డి వెనుకాల ఎవరున్నా వదిలిపెట్టం.. చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తేల్చిచెప్పారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంపై బీఆర్కే భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డి బీజేపీ పార్టీ క్రియాశీలక కార్యకర్త. ఆయన వెనుకాల ఎవరైనా ఉన్నారా..? ఏదైనా కుట్రకోణం ఉందా..? అన్న కోణంలో దర్యాప్తు చేయాలని డీజీపీకోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు. నేను నిరాధారంగా మాట్లాడటం లేదు. బీజేపీ కార్యకలాపాల్లో రాజశేఖర్ రెడ్డి పాల్గొంటున్నారు. బీజేపీకి అనుకూలంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు. ఆ పార్టీకి ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్న ఫోటోలు కూడా బయటకు వచ్చాయి. అలాంటి వ్యక్తి దీని వెనుకాల ఉన్నాడంటే మాకు అనుమానం ఉంది అని కేటీఆర్ తెలిపారు.

నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలివ్వడం కుట్రనా..?

ఇలా వరుసగా నోటిఫికేషన్లు ఇస్తూ పోతుంటే దాన్ని కుట్ర అని బండి సంజయ్ అన్నారు. నోటిఫికేషన్లు ఇచ్చి మా దగ్గరికి రాకుండా కుట్ర చేస్తున్నారని బండి సంజయ్ గతంలో వ్యాఖ్యానించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వడం, పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం కుట్ర అని మాట్లాడుతున్న సంజయ్ పార్టీకి చెందిన వ్యక్తే ఏ2గా ..మిగతా 2లో

కరోనా డేంజర్ బెల్స్..

మరోసారి కేసుల సంఖ్యలో పెరుగుదల

24 గంటల్లో 800కు పైగా పాజిటివ్‌లు నమోదు

4 నెలల్లో ఇదే అత్యధికం!

న్యూఢిల్లీ, మార్చి 18: భారతదేశంలో కరోనా మహమ్మారి మరోసారి పడగ విప్పుతోంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో చేప కింద నీరులా విజృంభిస్తోంది. దేశంలో రోజువారీ కోవిడ్ కేసులు నాలుగు నెలల్లో అత్యధికంగా నమోదయ్యాయి. గత 24 గంటల్లో 800 కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 841 కేసులు నమోదుకాగా.. 5,389 యాక్టివ్ కేసులు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. జార్ఖండ్, మహారాష్ట్రల్లో ఒక్కొక్కరు ఒక్కో మరణాన్ని నమోదు చేయగా, కేరళలో ఇద్దరి మహమ్మారికి బలైయ్యారు. కరోనా మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం కేసుల సంఖ్య 4.46 కోట్లకు చేరింది. కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్‌లలో అత్యధికంగా వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు నమోదయ్యాయని కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. రోజువారీ కేసులు నెలలో ఆరు రెట్లు పెరిగాయి. ఒక నెల క్రితం (ఫిబ్రవరి 18) సగటు రోజువారీ కొత్త కేసులు 112 కాగా, ఇప్పుడు (మార్చి 18) 626కి పెరిగింది. యాక్టివ్ కేసులు ఇప్పుడు ..మిగతా 2లో

మూల్యం చెల్లించుకోక తప్పదు

కొందరు రిటైర్డ్ జడ్జిలు భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహిస్తున్నారు

కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ, మార్చి 18: కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు చేశారు. కొంతమంది రిటైర్డ్ జడ్జిలు భారతదేశ వ్యతిరేక ముఠాలో చేరారన్నారు. వారు న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని, దేశానికి వ్యతిరేకంగా ప్రవర్తించే వారు మూల్యం చెల్లించుకోక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. ఇండియా టుడే కాంక్లేవ్ 2023 లో మాట్లాడుతూ కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ మధ్య క్లియర్‌గా రాజ్యాంగంలో విభజన ..మిగతా 2లో

తెలంగాణలో భారీ వర్షాలు..

మరో రెండు రోజులు ఇదే పరిస్థితి

తడిసి ముద్దయిన మహానగరం!

హైదరాబాద్, మార్చి 18 (మనం న్యూస్): తెలంగాణకు కేంద్ర వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెదర్ డిపార్ట్మెంట్ పేర్కొంది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని, బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాల నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఈ ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని వెదర్ డిపార్ట్మెంట్ తెలిపింది. ఈ క్రమంలో ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే గత రెండు రోజుల నుంచి తెలంగాణలో పలుచోట్లు భారీ వర్షాలతో పాటు వడగాళ్ల వాన కూడా పడుతుంది. వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలో వడగాళ్ల వర్షంతో భారీగా ఆస్తి నష్టం కూడా జరిగినట్లు ..మిగతా 2లో

టీఎస్‌పీఎస్సీపై సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష

ఛైర్మన్‌తో ప్రగతిభవన్‌లో కీలక భేటీ

హైదరాబాద్, మార్చి 18 (మనం న్యూస్): పరీక్షా ప్రశ్నపత్రాలు లీకేజీ వ్యవహారం కుదిపేస్తున్న నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ అంశంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం ప్రగతిభవన్‌కు వెళ్లిన టీఎస్పీఎస్సీ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి సీఎంతో సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారం, పరీక్షల నిర్వహణ, తదుపరి కార్యాచరణపై ..మిగతా 2లో

భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు కదా..

న్యాయశాఖ మంత్రితో వాదించదలుచుకోలేదు..

కొలీజియం వ్యవస్థపై సీజేఐ కీలక వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ, మార్చి 18: న్యాయశాఖ, ప్రభుత్వం మధ్య అభిప్రాయ భేదాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం కొలీజియం వ్యవస్థపై అసహనం వ్యక్తం చేస్తోంది. దీంతో పాటు పలు కార్యనిర్వాక వ్యవస్థ నియామకాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవడంతో ఇరు వ్యవస్థల ..మిగతా 2లో

కేటీఆర్‌ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలి..

రేపు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పిలుపు

హైదరాబాద్, మార్చి 18 (మనం న్యూస్): కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, రేపు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పిలుపు నిచ్చింది. పేపర్ లీక్ వ్యవహారంలో చిన్న చేపలను బలి చేసి.. చైర్మన్, బోర్డు మెంబర్లు, కేటీఆర్, కేసీఆర్ తప్పించుకుంటున్నారని రేవంత్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ..మిగతా 2లో

కవిత విషయంలో తప్పుగా మాట్లాడలేదు..

తెలంగాణలో ఒక సామెతను మాత్రమే వాడా

మహిళా కమిషన్ ముందు బండి సంజయ్

హైదరాబాద్, మార్చి 18 (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పై చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు మహిళా కమిషన్‌కు సమాధానం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ..మిగతా 2లో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో ట్విస్ట్..

ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టుకు ఈడీ..

కవితకు మరోసారి నోటీసులు జారీ

2

సెర్ప్ ఉద్యోగులకు శుభవార్త..

పే స్కేల్ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 18 (మనం న్యూస్): తెలంగాణలోని సెర్ప్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలుకు సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సెర్ప్ ఉద్యోగుల కనిష్ఠ పే స్కేలు రూ. 19 వేల ..మిగతా 2లో

100 కార్లతో ఛేజ్ చేసి.. అమృత్‌పాల్ సింగ్ అరెస్టు..!

చండీగఢ్, మార్చి 18: ఖలిస్థానీ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు అమృత్పాల్ సింగ్‌ను ఆ రాష్ట్ర పోలీసులు శనివారం అరెస్టు చేశారు. 100 కార్లతో ఛేజ్ చేసి మరీ అతడిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అతడితో పాటు ఆరుగురు మద్దతుదారులను కూడా అరెస్టు చేశారు. దీంతో పంజాబ్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్ సింగ్‌కు అత్యంత సన్నిహితుడైన లవ్‌ప్రీత్ సింగ్ అలియాస్ తూఫాన్ సింగ్‌ను ఇటీవల పంజాబ్ పోలీసులు ఓ కిడ్నాప్ కేసులో అరెస్టు చేశారు. దాన్ని వ్యతిరేకిస్తూ అమృత్‌పాల్ పిలుపు మేరకు ఫిబ్రవరి 24న పెద్ద సంఖ్యలో యువత అమృత్‌సర్ జిల్లాలోని అజ్నాలా పోలీస్‌స్టేషన్‌పై దాడికి తెగబడ్డారు. నిరసనకారులు బీభత్సం సృష్టించడంతో పోలీసులు మరో దారిలేక లవ్‌ప్రీత్‌ను విడిచిపెట్టాల్సి వచ్చింది. అప్పట్లో ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర యంత్రాంగం అల్లర్లు జరిగేలా యువతను రెచ్చగొట్టాడన్న ఆరోపణలపై ..మిగతా 2లో

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

అధికారులను ఆదేశించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 94 వేల 616 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారు

2

మంచిమాట

ఎక్కడ అహంకారం ప్రారంభం అవుతుందో అక్కడ మనిషి పతనమూ ప్రారంభమవుతుంది.

శుభోదయం

పుతిన్‌పై ఐసీసీ అరెస్ట్ వారెంట్..

(మొదటిపేజీ తరువాయి)

ఐసీసీని గుర్తించడం లేదని, అందువల్ల దాని చర్యలు రష్యాపై చెల్లుబాటుకావని క్రెమ్లిన్ ఇప్పటికే స్పష్టం చేసింది. మరోవైపు.. పుతిన్‌ను అదుపులోకి తీసుకునే అవకాశాలు అసాధ్యమని నివేదికలు చెబుతున్నాయి. అంతర్జాతీయ సమాజానికి ఆందోళన కలిగించే.. మారణహోమం, మానవతాపై దాడులు, యుద్ధ నేరాల వంటి అత్యంత తీవ్రమైన నేరాలను ఐసీసీ విచారిస్తుందని 'హ్యూమన్ రైట్స్ వాచ్' తెలిపింది. కానీ, ఐసీసీకి అనుమానితులను అరెస్టు చేసే అధికారాలు లేవు. ఐసీసీ ఒప్పందంపై రష్యా సంతకం చేయలేదు. దీంతో అనుమానితులను అప్పగించడం అసాధ్యం. మరోవైపు.. అధ్యక్షుడిగా పుతిన్‌కు స్వదేశంలో సర్వాధికారాలు ఉన్నాయి. రష్యాలో ఉన్నంత వరకు.. పుతిన్‌కు అరెస్టు భయం లేదు. ఒకవేళ రష్యాను వీడితే మాత్రం ఆయన్ను అదుపులోకి తీసుకోవచ్చని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో.. ప్రయాణాల విషయంలో పుతిన్ అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుంది. అయితే, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో.. పుత్పి దాదాపు అన్ని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో.. ఐసీసీ ఆదేశాలు అమలు చేయాలనుకునే దేశంలో పుతిన్ పర్యటించడం కుదరదు. ఇదిలా ఉండగా.. ఈ వ్యవహారంలో రష్యా బాలల హక్కుల కమిషనర్ మారియా ల్వోవా బెలోవాపై కూడా ఐసీసీ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.

ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి పసిడి ధర..!

(మొదటిపేజీ తరువాయి)

పోలిస్తే ఏకంగా 10 గ్రాములకు రూ. 1500 పెరిగింది. అటు వెండి ధరలు కూడా ఇదే బాటలో ఉన్నాయి. హైదరాబాద్‌లోలో 24 క్యారెట్ల బంగార ధర 10 గ్రాములు రూ. 60,320 వద్ద ఉంది. సుమారు రూ. 1,630 మేర పెరిగింది. కిలో వెండి ధర రూ. 1300 పెరిగి రూ. 74,400 వద్దకు చేరింది. గ్లోబల్‌గా కూడా అమెరికా మార్కెట్లో ట్రేడింగ్ ప్రారంభంలోనే శనివారం రికార్డు స్థాయిలో ధరలు పెరిగాయి. 1,988 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు వారం ముగింపుతో పోలిస్తే ఔన్స్‌కు 6.48 శాతం పెరిగింది. రాబోయే కొద్ది రోజుల్లో ధర 2వేల డాలర్లను కూడా దాటేసి 2,500 డాలర్లకు చేరుకుంటుందని అంచనా. వెండి కూడా బంగారంతోసమానంగా వారానికి దాదాపు 9.22 శాతం భారీ లాభాలను ఆర్జించింది. ఇదే రేంజ్‌లో దేశీయంగా కూడా ధరలు ప్రభావితం కానున్నాయని మార్కెట్ నిపుణుల అంచనా. మార్చి 21న జరిగే ద్రవ్య విధాన సమీక్ష సమావేశంలో ఫెడరల్ రిజర్వ్ ముఖ్యంగా అమెరికా బ్యాంకింగ్ సంక్షోభం నేపథ్యంలో బ్యాంకింగ్ రంగాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోకపోతే పసిడి ధరలు మరింత పెరుగుతాయనేది విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా అమెరికా చరిత్రలో రెండవ అతిపెద్ద బ్యాంక్ క్రాష్ సిలికాన్ వ్యాలీ బ్యాంక్ పతనంతో వడ్డీ రేట్ల పెంపు ఆందోళనకు దారి తీసింది. అటు క్రెడిట్ సూయిస్ షేర్లలో పతనం ప్రపంచ మార్కెట్ గంద రగోళానికి దారితీసింది. దీంతో అంతర్జాతీయంగా శుక్రవారం బంగారం ధరలు 2 శాతానికి పైగా పెరిగిన సంగతి తెలిసిందే.

అవన్నీ యూపీఏ హయాంలోని కేసులే

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్నాయని అన్న కేంద్ర మంత్రి.. ఆ దర్యాప్తుల్లో తప్పుందనిపిస్తే కోర్టుకెళ్లొచ్చని తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు చెందిన ఓ బడా నాయకురాలు మాట్లాడుతూ.. 'అవినీతి పాల్పడితే ఎందుకు విచారించట్లేదు' అని మమ్మల్ని ప్రశ్నించారు. ఇప్పుడు దర్యాప్తు సంస్థలు ఆ పని చేస్తుంటే మేం కుట్ర చేస్తున్నామని ఆరోపిస్తున్నారు. ఈ దర్యాప్తు సంస్థలు కోర్టులకు అతీతమేమీ కాదు. నోటీసులు, ఎఫ్ఐఆర్‌లు, ఛార్జీట్లపై వారు న్యాయస్థానాల్లో సవాల్ చేయొచ్చు. వారు కోర్టులకు వెళ్లకుండా బయట ఎందుకు అరుస్తున్నారు..? కోర్టులకు వెళ్లకుండా వారిని ఎవరు అడ్డుకుంటున్నారు? మా కంటే వారి పార్టీలోనే (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) మంచి లాయర్లున్నారు. అయినా ఓ వ్యక్తిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు దర్యాప్తు చేపట్టకూడదా? ఇప్పుడు దర్యాప్తు చేస్తున్న కేసుల్లో రెండు మినహా మిగతావన్నీ వారి ప్రభుత్వంలో(యూపీఏ హయాం) నమోదైనవే'' అని అమిత్ షా పేర్కొన్నారు. 10 ఏళ్ల యూపీఏ పాలనలో రూ.12లక్షల కోట్ల విలువైన కుంభకోణాలు చోటు చేసుకున్నాయని షా ఈ సందర్భంగా దుయ్యబట్టారు. అప్పుడు పరిస్థితులను సద్దుమణిగించేందుకు నాటి యూపీఏ ప్రభుత్వం సీబీఐతో కేసులు నమోదు చేసిందని గుర్తుచేశారు. అందులో ఏమైనా మనీలాండరింగ్ ఆరోపణలు వస్తే.. ఈడీ తప్పకుండా దర్యాప్తు చేస్తుందని తెలిపారు. 'దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాయి. ప్రతి ఒక్కరూ చట్టాలను పాటించాల్సిందే. అదొక్కటే మనకున్న మార్గం' అని అమిత్ షా తెలిపారు.

'అదానీ' వ్యవహారంపై స్పందించిన షా..

ఈ సందర్భంగా అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారంపైనా షా స్పందించారు. 'ఆ ఆరోపణలపై దర్యాప్తు చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇద్దరు విశ్రాంత న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ వ్యవ హారంపై ఎవరి దగ్గరైనా సాక్ష్యాలుంటే ఆ కమిటీకి సమర్పించొచ్చు. తప్పు జరిగిందని తేలితే ఎవర్నీ వదిలిపెట్టబోం. న్యాయపరమైన ప్రక్రియపై అందరూ విశ్వాసం ఉంచాలి. అయితే, నిరాధారమైన ఆరోపణలు చేయ కూడదు. అటు సెబీ కూడా దీనిపై దర్యాప్తు చేస్తోంది' అని అమిత్ షా వివరించారు.

మూల్యం చెల్లించుకోక తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

ఉందని గుర్తు చేశారు. ఇటీవల న్యాయమూర్తుల జవాబుదారీతనంపై ఒక సెమినార్ జరిగింది. దీని గురించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థను ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలాగా వ్యతిరేకిస్తున్నారన్నారు. న్యాయమూర్తులకు ఏ రాజకీయాల్లో భాగం కాదని తెలిపారు. కాంగ్రెస్ వల్ల కొలీజియం వ్యవస్థ వచ్చిందని, రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తుల నియామకం ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుందని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి సుప్రీంకోర్టు, హైకోర్టుకు న్యాయమూర్తులను నియమిస్తారని గుర్తు చేశారు. అయితే కొత్త వ్యవస్థను తీసుకువచ్చే వరకు కొలీజియం వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. ఇటీవల ఎన్నికల కమిషనర్లను నియామకంలో ప్రధాని, ప్రతిపక్షనేత, సుప్రీం ప్రధాన న్యాయ మూర్తితో కూడిన కమిటీ నిర్ణయం తీసుకోవాలని తీర్పు ఇచ్చింది. అయితే దీనిపై కిరణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగంలో కార్యనిర్వహణ వ్యవస్థ, న్యాయవ్యవస్థకు మధ్య లక్షణ రేఖ ఉందని వ్యాఖ్యానించారు. కార్యనిర్వహణ వ్యవస్థలోకి న్యాయవ్యవస్థ వస్తే న్యాయపరమైన పనిని ఎవరు చేస్తారంటూ ప్రశ్నించారు. ఇది అమలులోకి వస్తే అనేక విమర్శలు వస్తాయన్నారు. ఒక నియామకంలో న్యాయవ్యవస్థ పాలుపంచుకుంటే, ఏదైనా సమస్య వస్తేకోర్టులు ఆశ్రయిస్తే ఆనియామకంపై తీర్పు ఎలా ఇవ్వగలరన్నారు.

పేపర్ లీకేజీ కేసులో.. ఎవ్వరినీ వదలం..

(మొదటిపేజీ తరువాయి)

దొరికాడు. దీని వెనుకాల ఏదైనా కుట్ర కోణం ఉందా? ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం జరుగుతుందా..? అప్రతిష్టపాలు చేయాలనే కుట్ర ఏమైనా ఉందా..? అనే అంశాలపై విచారణ జరిపించాలని డీజీపీని కోరుతున్నాం. పేపర్ లీక్ వెనుకాల ఎవరున్నా బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎవరున్నా వదిలిపెట్టేది లేదు. వెయ్యికి వెయ్యికి శాతం వందకు వంద శాతం తప్పకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

పిల్లల జీవితాలతో ఆడుకోవద్దు..

పిల్లల జీవితాలో ఆడుకోవద్దు అని ఆయా రాజకీయ పార్టీలకు కేటీఆర్ సూచించారు. రాజకీయాల్లో విజయాలు, ఓటములు సర్వసాధారణం. కానీ మీ ప్రయోజనాల కోసం, ప్రభుత్వాన్ని బద్నాం చేయడం కోసం, పిల్లల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టడం సరికాదు. ఇది మంచిది కాదు. ఆరేడు నెలల్లో ఎన్నికలు ఉన్నాయి. మంచి ఏదో, చెడు ఏదో ప్రజలకు తెలుసు. మీ వ్యాఖ్యానాల వల్ల సున్నిత మనస్కులైన పిల్లలను ఇబ్బంది పెట్టొద్దు అని కేటీఆర్ సూచించారు.

పటిష్టంగానే టీఎస్పీఎస్సీ..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పటిష్టంగానే ఉందని, కేవలం ఇద్దరు వ్యక్తుల వల్లే పేపర్ లీకేజీ జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారంతా మళ్లీ పరీక్షలకు హాజరు కావొచ్చని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ కమిషన్ ఏర్పడిన తర్వాత మొత్తం ఇప్పటి వరకు 37 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఏ ఎగ్జామ్‌పై కూడా ఆరోపణలు రాలేదు. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్మెంట్లో భాగంగా 99 పరీక్షలు నిర్వహించాం. నాలుగున్నర లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పారదర్శకత తీసుకురావాలని అనేక చర్యలు చేపట్టడం జరిగింది. యూపీఎస్సీ చైర్మన్ రెండుసార్లు తెలంగాణకు వచ్చి టీఎస్పీఎస్సీని విజిట్ చేసి అధ్యయనం చేశారు. దేశంలోని 13 రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు కూడా మన మార్పులను చేర్పులను అధ్యయనం చేసి వారి రాష్ట్రాల్లో అమలు చేసేందుకు యత్నిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

రాతపరీక్ష, మెరిట్ లిస్ట్ ఆధారంగా ఉద్యోగ నియామకాలు

దేశంలోనే ఏ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేయని విధంగా.. అత్యధికంగా ఉద్యోగ నియామక ప్రక్రియలను పూర్తి చేసింది టీఎస్పీఎస్సీ. ఏడు భాషల్లో ఒకేసారి పరీక్షలు నిర్వహించిన ఘనత కమిషన్ది. ఉమ్మడి ఏపీలో ఏపీపీఎస్సీ మీద ఆరోపణలు వచ్చేవి. కానీ 37 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఒక్క ఆరోపణ కూడా రాలేదు. గతంలో ఇంటర్వ్యూల్లో తప్పులు జరిగాయని టీఎస్పీఎస్సీ రద్దు చేసింది. రాతపరీక్ష, మెరిట్ లిస్ట్ ఆధారంగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం అని కేటీఆర్ తెలిపారు.

యువతలో భరోసా నింపాల్సిన బాధ్యత మా మీద ఉంది..

దురదృష్టవశాత్తు ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పు వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వచ్చిందన్నారు. ఇది జరగకూడని పని. నివారించాల్సిందే. రాష్ట్ర యువతలో భరోసా నింపాల్సిన బాధ్యత మా మీద ఉంది.. కచ్చితంగా ప్రవీణ్, రాజశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులే కాదు.. వీళ్ల వెనకాల ఎవరున్న తప్పకుండా వారిని కఠినంగా శిక్షిస్తాం. ఈ విషయంలో ఎలాంటి రెండో అభిప్రాయం పెట్టుకోవద్దు. ఇది వ్యవస్థ తప్పు కాదు.. ఇది కేవలం ఇద్దరి తప్పు. పరీక్షలను రద్దు చేయడం వల్ల లక్షలాది మంది పిల్లలకు ఇబ్బంది కలుగుతుంది. మేం కూడా బాధపడుతున్నాం. నీళ్లు, నిదులు, నియామకాలు అనే పునాది మీదనే తెలంగాణ ఉద్యమం నడించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయని గొప్పపని చేశారు.. స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లు కల్పించాం. 2 లక్షల 30 వేల ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.. పొరపాట్లను సరిదిద్దుతుంది. సంస్కరణలను తీసుకొస్తాం అని కేటీఆర్ తెలిపారు.

ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు..

అభ్యర్థులు ఎవరూ మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ నాలుగు పరీక్షలు గతంలో రాసిన వారు మళ్లీ చెల్లించాల్సిన అవసరం లేదు. వీలైనంత త్వరగా ఎగ్జామ్స్ నిర్వహిస్తాం. పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తాం. అభ్యర్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో.. గ్రూప్-1, టీపీబీవో, డీఏవో, ఏఈఈ ఎగ్జామ్స్కు సంబంధించిన మెటిరీయల్ను ఆన్లైన్లో అందుబాటులో పెడుతాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్టడీ సర్కిళ్లను బలోపేతం చేస్తాం. జిల్లాల్లో రీడింగ్ రూమ్స్ 24 గంటలు తెరిచి ఉంటాయి. ఫ్రీ మెటిరీయల్తో పాటు ఉచిత భోజన వసతి కూడా కల్పిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

కవిత విషయంలో తప్పుగా మాట్లాడలేదు..

(మొదటిపేజీ తరువాయి)

ఒక సామెతను మాత్రమే వాడనని పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయలేదు కాబట్టే మహిళా కమిషన్ ముందు హాజరయ్యానని తెలిపారు. కవిత విషయంలో తప్పుగా మాట్లాడలేదన్నారు. తానెవరినీ కించపరచలేదని అన్నారు. కేసులోని నిందుతురాలు రేణుక కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ నేతలేనని బండి సంజయ్ ఆరోపించారు. పేపర్ లీక్ కేసును సిట్టింగ్ జడ్జితో ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాగా బండి సంజయ్ శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ ముందు హాజరైన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో బుద్ధ భవన్లోని మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. బీజేపీ లీగల్ సెల్ మహిళా న్యాయవాదులతో కలిసి కమిషన్ కార్యాలయానికి వెళ్లారు. ఇదిలా ఉండగా బండి సంజయ్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు మహిళా కమిషన్ వద్ద ఆందోళన చేపట్టారు. బీజేపీ నేతకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితపై వ్యాఖ్యలు చేసిన బండి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సీరియస్ ప్రచారం అవాస్తవం

నాపై రాష్ట్ర మహిళ కమిషన్ సీరియస్ అయ్యిందంటూ మీడియాలో, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేశారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్. సమాజానికి మంచి జరిగే విషయాలు లీక్ ఇస్తే తప్పులేదు కానీ అందుకు భిన్నంగా లీకుల పేరుతో ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. నా విషయంలో మహిళా కమిషన్ లీక్ ఇచ్చినట్లుగా నేను భావించడం లేదని, మీడియాకు లీకుల పేరుతో జరుగుతున్న ప్రచారంపై మహిళా కమిషనే వివరణ ఇవ్వాలన్నారు. రాజ్యాంగబద్ధంగా స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సంస్థలపై నాకు గౌరవం ఉందని, ప్రజల్లోకి మంచి సంకేతాలు వెళతాయనే ఉద్దేశంతోనే మహిళా కమిషన్ పిలవగానే హాజరయ్యానన్నారు. మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులకు లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చానని బండి సంజయ్ వెల్లడించారు. నా స్టేట్ మెంట్ ను మహిళా కమిషన్ రికార్డు చేసిందని ఆయన తెలిపారు. మహిళా కమిషన్ అడిగిన ప్రశ్నలకు సుహృద్భావ వాతావరణంలో జవాబిచ్చానన్నారు.

100 కార్లతో ఛేజ్ చేసి.. అమృత్‌పాల్ సింగ్ అరెస్టు..!

(మొదటిపేజీ తరువాయి)

అమృత్‌పాల్‌పై కేసు నమోదు చేసింది. అయితే జీ-20 సదస్సు దృష్ట్యా ఇన్నాళ్లు అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జీ-20 సదస్సు ముగిసన మరుసటి రోజే అమృత్‌పాల్ అరెస్టుకు పోలీసులు నేడు వ్యూహాన్ని అమలు చేశారు. జలంధర్లోని షాకోట్‌కు అతడు వస్తున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో పక్కా ప్రణాళిక ప్రకారం అమృత్‌పాల్, అతడి అనుచరులను చుట్టుముట్టారు. పోలీసులు అరెస్టు చేసేందుకు వస్తున్నారని తెలియగానే అతడు పారిపోయేందుకు యత్నించాడు. దీంతో ప్రత్యేక పోలీసుల బృందం 100 కార్లలో అతడిని ఛేజ్ చేసింది. జిల్లా సరిహద్దులను మూసేసింది. కొన్ని గంటల పాటు వెంబడించి చివరకు జలంధర్లోని నాకోదార్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. అంతకుముందు అతడి ఆరుగురు అనుచరులను కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టుతో ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. భారీగా పోలీసులు మోహరించారు. అమృత్సర్ సమీపంలోని జుల్లుపూర్ ఖేరా గ్రామంలో అమృత్పాల్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. పంజాబ్ వ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం వరకు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. అయితే అతడి అరెస్టుపై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు.

ఎవరీ అమృత్‌పాల్ సింగ్..

ఇంజినీరింగ్ చదివిన 29 ఏళ్ల అమృత్పాల్ సింగ్ సిక్కులకు ప్రత్యేక దేశం కోరుతూ ఖలిస్థాన్ నినాదాలతో పంజాబ్ యువతను ప్రభావితం చేస్తున్నాడు. 2022 ఫిబ్రవరి వరకు అతడు ఎవరికీ తెలియని ఓ సాధారణ వ్యక్తి మాత్రమే. ఆధునిక జీవనశైలిని అనుసరిస్తూ కనీసం తలపాగా కూడా ధరించేవాడు కాదు. తన బంధువుల రవాణా వ్యాపారంలో మద్దతుగా ఉండేందుకు దుబాయిలో నివశించాడు. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపేవాడు. కానీ, 'వారిస్ పంజాబ్ దే' సంస్థ వ్యవస్థాపకుడు, యాక్టర్ దీప్‌సిద్ధూ మరణంతో అమృత్పాల్ జీవితం ఒక్కసారిగా మారిపోయింది. సిద్ధూ అనుచరులకు మార్గదర్శకాలు చేసేవారు కరవైపోయారు. దీనిని అమృత్పాల్ తెలివిగా వాడుకొన్నాడు. 'వారిస్ పంజాబ్ దే'కు తానే నాయకుడినని ప్రకటించుకొన్నాడు. తొలి రోజుల్లో సిద్ధూ కుటుంబీకులు ఇందుకు అంగీకరించలేదు. కానీ, అమృత్పాల్ మాత్రం పాపులర్ అయ్యాడు. ఖలిస్థానీ కార్యకలాపాలకు అమృత్పాల్.. పంజాబ్నే స్థావరంగా ఎంచుకోవడంతో ఖలిస్థానీ సానుభూతిపరులను ఆకర్షించి నాయకుడయ్యాడు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో ట్విస్ట్..

న్యూఢిల్లీ, మార్చి 18: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణపై అభ్యంతరకరం తెలుపుతూ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించింది ఈడీ. తమ వాదనలు వినకుండా కవిత పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయద్దని అత్యున్నత న్యాయస్థానంలో కేవియెట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ వాదన విన్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని పిటిషన్లో కోరింది ఈడీ. కాగా ఈడీ కార్యాలయానికి మహిళను విచారణకు పిలవవచ్చా? అనే అంశంపై సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఒక మహిళను ఈడీ విచారణకు పిలుస్తోందని ఇది పూర్తిగా చట్టానికి విరుద్ధమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత తరపున న్యాయవాదులు వివరించారు. ఫోన్ సీజ్ వ్యవహారాన్ని కూడా పిటిషన్లో ప్రస్తావించారు కవిత. తమకు ఇచ్చిన నోటీసుల్లో ఇతరులతో కలిపి విచారిస్తామని చెప్పారని.. కానీ అలా చేయలేదని కవిత నోటీసుల్లో పేర్కొన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే మొబైల్ ఫోన్లు సీజ్చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు కవిత. సీఆర్పీసీ సెక్షన్ 160 ప్రకారం ఓ మహిళను ఆమె ఇంటికి వెళ్లి మాత్రమే విచారించాల్సి ఉన్నా.. ఈడీ కార్యాలయానికి పిలవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాదు విచారణ నుంచి కూడా మినహాయింపు కోరారు కవిత. దీనిపై ఈనెల 24న సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది. ఇప్పుడీ పిటిషన్కు వ్యతిరేకంగానే సుప్రీం కోర్టును ఆశ్రయించింది ఈడీ. కాగా లిక్కర్ స్కామ్ కేసులో కవిత శుక్రవారం (మార్చి17)న ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఢిల్లీలోనే ఉన్న ఆమె అనారోగ్య కారణాలతో హాజరుకాలేకపోతున్నానని.. మీరు అడిగిన ప్రశ్నలకు నా సమాధానం ఇదే అంటూ తన ప్రతినిధితో ఈడీ అధికారులకు లేఖ పంపారు. దీంతో కవితకు మరోసారి నోటీసులు జారీ చేసింది ఈడీ. 20న విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది.

భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు కదా..

(మొదటిపేజీ తరువాయి)

మధ్య ఉద్రిక్తత ఏర్పడుతోంది. అయితే న్యాయ ఽమూర్తుల నియామకానికి సంబంధించిన న్యాయమూర్తుల కొలీజియం వ్యవస్థను సమర్థిస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఇండియా కాంక్లేవ్, 2023 కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉండాలంటే బయటి ప్రభావాల నుంచి రక్షించబడాలని ఆయన అన్నారు. అయితే ప్రతీ వ్యవస్థ పరిపూర్ణం అయినది కాదని.. అయితే కొలీజియం మనం ఏర్పాటు చేసుకున్న అత్యున్నత వ్యవస్థ అని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థ స్వాతంత్రాన్ని పరిరక్షించడం లక్ష్యం అని ఆయన అన్నారు. న్యాయమూర్తులుగా నియమించడానికి సిఫారసు చేసిన పేర్లను ప్రభుత్వం ఆమోదించకపోవడానికి గల కారణాలను సుప్రీంకోర్టు కొలీజియం బహిర్గతం చేయడంపై న్యాయ మంత్రి కిరణ్ రిజిజు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై కూడా సీజేఐ స్పందించారు. ఈ విషయంలో కేంద్రమంత్రితో వాదలనలు చేసుకోవాలకోవట్లేదని, ఆయనకు ఓ అభిప్రాయం ఉంది, నాకో అభిప్రాయం ఉంది, భిన్నమైన అభిప్రాయాలు ఉంటే తప్పేంటని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థలో అభిప్రాయభేదాలు ఎదురవుతుంటాయని ఆయన అన్నారు. తీర్పుల్లో ప్రభుత్వ జోక్యం ఉందని, కేసుల్లో ఎలాంటి తీర్పు ఇవ్వాలనేదానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఒత్తడి ఉండదని ఆయన అన్నారు. న్యాయమూర్తిగా నా 23 ఏళ్ల కెరీర్లో ఏదైనా కేసులో ఇలాంటి తీర్పు చెప్పాలని ఎవరూ నాకు చెప్పలేదని ఆయన అన్నారు.

కరోనా డేంజర్ బెల్స్..

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం ఇన్ఫెక్షన్లలో 0.01 శాతం ఉన్నాయి. కోవిడ్-19 రికవరీ రేటు 98.80 శాతంగా నమోదైంది. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. వ్యాధి నుండి కోలుకున్న వారి సంఖ్య 4,41,58,161కి పెరిగింది.కేసు మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ కింద 220.64 కోట్ల డోస్‌ల కోవిడ్-19 వ్యాక్సిన్ ఇవ్వబడింది. కాగా, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా మొత్తం 5 లక్షల 30 వేల 799 మంది కరోనాతో మరణించారు. మరోవైపు ఆకస్మికంగా కరోనా కేసులు పెరగడంతో కేంద్రం అప్రమత్తమైంది. పెరుగుతున్న వైరల్ ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడంపై దృష్టి పెట్టాలని కేంద్రం ఆరు రాష్ట్రాలకు లేఖ రాసింది. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలకు లేఖ రాశారు. పరీక్షలు, చికిత్స, ట్రాకింగ్, టీకాలు వేయడం లాంటి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. కొన్ని రాష్ట్రాల్లో కోవిడ్ టెస్ట్ పాజిటివిటీ రేట్లు క్రమంగా పెరుగుతున్నాయని ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్ శనివారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖ రాశారు.

తెలంగాణలో భారీ వర్షాలు..

అధికారులు తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం కూడా తడిసి పోయింది. తమిళనాడు నుంచి మధ్య ప్రదేశ్ వరకు గల ద్రోణి ఇప్పుడు దక్షిణ కర్ణాటక నుంచి జార్ఖండ్ వరకు తెలంగాణ, ఛత్తీస్ గఢ్, ఒడిశా మీదుగా కొనసాగుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో ఇవాళ, రేపు తేలిక పాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల పడే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిస్తే అవకాశం ఉంది. అలాగే ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్లు సంభవించే అవకాశం కూడా ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ భారీ వర్షాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో గత రెండు రోజులుగా వాతావరణం కూల్ గా ఉంది. దీంతో పాటు నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ భార్షం పడుతుంది. దీంతో రోడ్ల మీద నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే వర్షంలో నగరంలోని రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఆఫీస్ ల నుంచి ఇళ్లకు వెళ్తున్న వారు ట్రాఫిక్ లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

టీఎస్‌పీఎస్సీపై సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీ

పంటనష్టపోయిన రైతులను ఆదుకోలేని కేసీఆర్ ప్రభుత్వం

రాష్ట్రంలో ఫసల్ భీమాను ఎందుకు అమలు చేయడంలేదు.?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

వీణవంక, మార్చి 18 (మనం న్యూస్): ప్రకృతి వైపరీత్యాల వల్ల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని కెసీఆర్ ప్రభుత్వం ఏనాడు ఆదుకున్నదిలేదని, మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌భీమా పథకాన్ని రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడంలేదని బిజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కష్ణారెడ్డి ప్రశ్నించారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కురిసిన వడగళ్ల వానకు నేలకొరిగిన మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనే కనీస జ్ఞానం లేకుండా పోయిందని అన్నారు. గత 9 సంవత్సరాలుగా పలుమార్లు అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఏనాడు ఒకరూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి 80వేల రూపాయలు పరిహారం అందించాలని ,ఫసల్‌భీమాయోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి,సురేందర్‌రెడ్డి, చేపూరి రాజు,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, బొంగోని సదానందంగౌడ్, మారం తిరుపతిరెడ్డి, అల్లపురెడ్డి దేవేందర్‌రెడ్డి, సంది సురేందర్‌రెడ్డి, పోతరవేణ రాజు, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బర్రె బలి

- రైతు ఆవేదన

పెద్దవంగర, మార్చి 18 (మనం న్యూస్) : కుక్కల దాడికి బర్రెదూడ బలైన సంఘటన మండలంలో చోటుచేసు కుంది, శనివారం రోజున మండలంలోని రామచంద్రు తండాకు చెందిన పానుగోతు మంగీలాల్ కు చెందిన లేగ దూడ కుక్కల దాటికి తట్టుకోలేక అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, ఈ సందర్భంగా రైతు చనిపోయిన బర్రెదూడను చూసి ఆవేదన వ్యక్తం చేస్తూ, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గ్రామపంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా పట్టించుకోక పోవడం వల్లనే మనుషులే కాకుండా గొర్లు, బర్లు అనే తేడా లేకుండా ప్రతి కూడా కుక్కల దాటికి హతంకావాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం చర్య తీసుకొని మరొక రైతుకు నష్టం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు, బర్రెలను మేపడం వాటి ద్వారా వచ్చే పాలతో నా కుటుంబాన్ని గడుపుకుంటున్నానని, కానీ ఇప్పుడు అదే బర్రె కుక్కల దాడిలో చనిపోవడం వలన 50 వేలు రూపాయల నష్టం వాటిలిందని ఈ నష్టాన్ని పూడ్చేవారు ఎవరు అని ప్రభుత్వాధికారులను ప్రశ్నించారు, నాలాంటి నష్టం మరే రైతుకు, మరే కుటుంబానికి జరగవద్దని, కుక్కలపై నియంత్రణ చర్యలను అతి త్వరలో తీసుకుంటేనే బాగుంటుందనితెలియజేశారు,ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని వేడుకున్నారు.

దళిత కాలనీకి మురుగునీరే శరణ్యమా..?

- ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోరా..?

మెట్ పల్లి, మార్చి 18 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా మెట్ పల్లి దళిత కాలనీ వాసులకు తాగునీటినందించే మిషన్ భగీరథ పైపులైన్ల ద్వారా మురుగునీరు సరఫరా అవుతోంది. ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని దళిత కాలనీ కోనేరు వద్ద సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందర వెళ్లే మిషన్ భగీరథ పైపులు లీకేజీ వల్ల గత నెల రోజులుగా తాగునీరు వృధాగా పోతూ వస్తోంది. ఈ సమస్య గురించి అనేక మంది ప్రజలు నేరుగా అధికారులను కలిసి విన్నవించారు. చివరకు సెల్ ఫోన్‌లతో ఫొటోలను చిత్రీకరించి, సంబంధిత మున్సిపల్ అధికారులకు వాట్సాప్ ద్వారా సందేశాలను పంపించారు. దీనికి ఎట్టకేలకు స్పందించిన సదరు అధికారులు పైపు లైన్ లీకేజిని సవరించి, తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా మరమ్మత్తులు చేసిన స్థలంలోనే తిరిగి మిషన్ భగీరథ పైప్ లైన్ గత 15 రోజుల నుంచి లీకేజ్ అవుతూ, నల్లాల ద్వారా మురుగునీరు సరఫరా అవుతోంది. ఈ విషయమై మున్సిపల్ అధికారుకు సమాచారం అందించినా ఎవరూ స్పందించడం లేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. మార్చి నెల కావడంతో ఇంటి పన్నుల గురించి తమ వద్దకు వస్తున్న సిబ్బంది దృష్టికి తమ సమస్యను తీసుకువెళితే, అది తమ పని కాదని, సంబంధిత అధికారులకు తెలియపరచాలని పేర్కొంటున్నట్లు తెలిపారు. తమ సమస్య పరిష్కారం చెప్పుకునేందుకు అందుబాటులో లేని సంబంధిత అధికారులకు వాట్సాప్‌ల ద్వారా సమాచారం అందించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులైన దృష్టి సారించి, తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

జగిత్యాల ఖిల్లాను గొప్ప పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతాం

- ఖిల్లా పూర్వ వైభవం కోసం కృషి

- కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 (మనం న్యూస్): శతాబ్దాల క్రితం నిర్మించిన, చారిత్రక ప్రాశస్త్యం గల జగిత్యాల ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు. శనివారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ తో కలిసి ఖిల్లా ప్రస్తుత పరిస్థితిని క్షేత్ర స్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం గల జగిత్యాల ఖిల్లా అర్కిటెక్చర్ స్ట్రక్చర్ దెబ్బతినకుండా పురావస్తు శాఖ నిపుణుల సహాయంతో చారిత్రక ప్రాశస్త్యం, వైభవం ఉట్టిపడేలా, పర్యాటకులను అమితంగా ఆకర్షించేలా ఖిల్లా ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం పర్యాటక పరంగా జగిత్యాల కోటను మరింత అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ, మున్సిపల్, ఇతర ప్రభుత్వ శాఖల సహకారం, సమన్వయంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను త్వరలో సిద్ధం చేసి అనుమతి కోసం ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే పేరెన్నికగన్న అర్కియాలజిస్ట్‌లు, ల్యాండ్ స్కేపింగ్ నిపుణుల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేసి ఖిల్లా వైభవాన్ని ప్రజలందరికీ తెలిసేలా చేస్తామని చెప్పారు. రాబోయే కాలంలో టూరిజం హబ్ గా ఖిల్లా ను మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆర్డీఓ మాధురి, డిఎఫ్ఓ వెంకటేశ్వర్ రావు,మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ నరేష్ , డిఆర్డీవోలక్ష్మినారాయణ, అర్కియాలజి ఎడి సాగర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికార్యక్రమాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వేములపల్లి, మార్చి 18 (మనం న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. మండలంలోని వేములపల్లి గ్రామంలోని ఉపాధిహామీ పథకం నర్సరీ పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని అన్నారు. నర్సరీలో మొక్కల పెరుగుదలకు కావలసిన అన్ని రకాల చర్యలు చేపట్టాలని, విరివిగా పెరిగిన మొక్కలను రోడ్ల వెంట నాటాలని అన్నారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి ఆహ్లాదకర వాతావరణ కల్పించేలా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇక ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, ఎంపీడీవో అజ్మీరా దేవిక, ఎంపీఓ సంగీత, సర్పంచ్ చిర్ర మల్లయ్య ,కార్యదర్శి శ్రవణ్, ఫీల్ అసిస్టెంట్ తులసి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణం

చిల్పూర్. మార్చి 18, మనం న్యూస్ : చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి వార కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ సామితి రంగాచార్యులు నేతత్వంలో స్వామివారి కళ్యాణాన్ని భక్తజనుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ కార్యక్రమానికి ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు కమిటీ సభ్యులు హాజరు కాగా కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు కళ్యాణ మెత్సవం అనంతరం వివిధ సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు స్వామి వారి కళ్యాణ మెత్సవంసం దర్భంగా బెంగళూరుకు చెందిన వెంకటాద్రి విజయలక్ష్మి లు స్వామివారి కళ్యాణానికి హాజరైన భక్తజరులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మెత్సవానికి పరిసర గ్రామాలకు చెందిన అనేకమంది భక్తజనులు హాజరయ్యారు

ఘనంగా మృత్యుంజయ మహాలింగ ప్రతిష్ట

నాగార్జునసాగర్, మార్చి 18 (మనం న్యూస్) : నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అదనంగా శివ మహదేవ పరివార దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శాస్త్రబద్ధంగా శివ పంచాయతన రీతిలో మృత్యుంజయ మహాలింగ ప్రతిష్టతో పాటు 108 శివలింగాలు, పార్వతీదేవి, గంగా భవాని, సిద్ధి వినాయక, సుబ్రహ్మణ్యస్వామి,సూర్య భగవానుడు, అయ్యప్ప స్వామి ,నందీశ్వర దేవతామూర్తుల ప్రతిష్ట మంత్రోచ్చారణలతో ,ప్రత్యేక పూజలతో నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ప్రత్యేకమైన పూజలు, హోమాలతో పంచ గవ్యాభివాసంలతో ప్రధాన అర్చకులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో రాధాకృష్ణమాశాస్త్రి, రాదయ్యాచార్యులు, రామాంజనేయ శర్మ ,వెంకట శర్మలా సహకారంతో దేవతామూర్తుల ప్రతిష్టా కార్యక్రమాన్ని వైభవముగా నిర్వహించారు ,రేమెళ్ళ నారాయణమూర్తి, ఎం హనుమంతరావు,త్రిమూర్తులు మిహిర ప్రియ, నల్గొండ ఎల్లయ్య, అనిల్ కుమార్ దంపతులు మరియు భక్తుల సహకారంతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ఏకాదశి పూజలు

హుజూర్‌నగర్,మార్చి18,మనంన్యూస్: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం పాల్గుణ మాసం బహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి 5వ సహస్రనామ పాల పుష్పార్చన భక్తులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి సహకారించిన బోనాల శ్రీనివాస్‌రావు చంద్రకళ దంపతులను స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు వితరణ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణ్‌రావు, అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమారాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, సిబ్బంది కిరణ్, రమేష్, గోపాల కృష్ణ, వేణు, వెంకటి, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవాలు

మేళ్ళచెర్వు,మార్చి18,మనంన్యూస్ః మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమ శ్రీ నగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీదేవిభూమి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి 25వ వార్షిక కల్యాణ మహోత్సవంలో భాగంగా చివరిరోజు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... ప్రతిఒక్కరూ అధ్యాత్మిక భవాని కలిగి ఉండాలని,



సేవగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం స్వామివారికి మంగళ శాసనములతో అహోబిల చిన్న జీయర్‌స్వామి, దయానందస్వామి సమక్షంలో ఉత్సవమూర్తులకు 108 అష్టోత్తరశత, కలశాభిషేకము, బ్రహ్మోత్సవ పూజకార్యక్రామాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇట్టి పూజ కార్యక్రమంలో మైహోం పరిశ్రమ చైర్మన్ డా. జూపల్లి రామేశ్వర్‌రావు కుమారి దంపతులు, వైస్ చైర్మన్ వినోద్‌రావ్‌భార్గవి దంపతులు, ఎండి రంజితరావు, డైరెక్టర్ రామురావుమేఘన దంపతులు, డైరెక్టర్ శ్యాముురావు, మునగాల రామ్మోహన్‌రావు, అరుణ, తెలంగాణ రాష్ట్ర ప్యాక్టరీస్ డైరెక్టర్ రాజగోపాల్‌రావు పద్మావతి దంపతులు, పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రావు దంపతులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు తాగునీటి ప్యూరీఫయర్ అందించిన ప్రధానోపాధ్యాయురాలు

ఇల్లందకుంట, మార్చి 18 (మనం న్యూస్: కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం బూజునూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థుల కోసం వాటర్ ప్యూరీఫయర్‌ను అందించగా, ఎంపిపి సరిగొమ్ముల పావని 30 గ్లాసులను పంపిణీ చేశారు. శనివారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎంఇవో విడపు శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తను సంపాదించిన సంపాదనలో

కొంత సమాజసేవ కొరకు ఉపయోగించాలని అలా అయితేనే తను సంపాదించిన సంపాదనకు సార్థకత ఉంటుందన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పెద్దలు చేసే కార్యక్రమాలను పిల్లలు అలవర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి విద్యానికేతన్‌లో ఎడ్యుఫెస్ట్

పెద్దపల్లి,మార్చి18(మనంప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి పంక్షన్ హాల్‌లో శనివారం గాయత్రి విద్యానికేతన్‌లో ఎడ్యు ఫెస్ట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బిఐ,ఏడిబి మేనేజర్ గోపాలక్రిష్ణమూర్తి, గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీశ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్‌జ్యోతి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు ఇంగ్లీషులో చేసిన ప్రదర్శించిన పలు సంభాషనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వివిధ రకాల పళ్లు, కూరగాయాలు లాంటి వేషాధారణలో వాటిని చక్కగా వివరించడం ఆహుతులని ఆకట్టుకుంది. విద్యార్థులు పలు ఉపన్యాసాలు, ఇంగ్లీష బాష యొక్క

ప్రాముఖ్యతను వివరించే ఉపన్యాసం, సాహస నారి అరుణిమ గురించిన ఉపన్యాసం అందరినీ ఆలోచింపజేశాయి. మన భారత దేశం నుండి తొలిసారి అస్కార్ అవార్డు పొందిన నాటు నాటు పాటకి అనుగుణంగా లయవర్థిని, మహాలక్ష్మీలు చేసిన నృత్యం అందరినీ ఉర్రూతలూగించింది. భారత సైనికుల త్యాగాలను, వారి పోరాట పటిమను, దేశభక్తిని

పెంపొందించే పాటలపై విద్యార్థులు చేసిన నృత్యం అందరినీ ఉత్తేజితులను చేసింది. నేటి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాల నుండి నేటి తరం మహిళలు ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలి అనే అంశంపై చేసిన వివిధ కరాటే విన్యాసాలు, ఒక విద్యార్థిని చేసిన కరాటే విన్యాసాలు, విద్యార్థిని తన ఒంటిపై ఒక రాయిని పగులగొట్టుకోవడం అందరూ ఉత్సుకతతో వీక్షించారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం విద్యాబోధనే కాకుండా పిల్లలు అన్ని రంగాల లో ఎలా విజయం సా ధించాలి, అందుకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చేయడంలో భాగంగా ఆంగ్లభాషపై పట్టు సాధించేలా ఈఈ ఎల్ఎల్ కార్యక్రమ నిర్వహణ, పాఠశాలలో కరాటే శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఎస్‌బిఐ మేనేజర్ గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇంగ్లీష్ బాషపై విద్యార్థులు పట్టు సాధించేలా ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న యాజయాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రజియుద్దీన్, లింగేశ్వర్, నవీన్, సదానందం, నందిని, చందన, శిరీష, నాసియ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఛలో ఢిల్లీ ధర్నాను జయప్రదం చేయండి

- ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు

గార్ల, మార్చి 18 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరణ చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు అనేక వాగ్దానాలు చేసిందని అందులో ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయకపోవడం విచారకరమని అందుకు నిరసనగా మార్చి 20న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఎస్ కె ఎం పిలుపులో భాగంగా ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద లక్షల మందితో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు పిలుపునిచ్చారు .శనివారంనాడు గార్లమండల కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సదస్సును నిర్వహించారు .ఈ సదస్సులో సక్రు ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం చట్ట ఉపసంహరణ సందర్భంగా రైతుల గిట్టుబాటు ధర అమలు చేస్తామని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని ఉద్యమంలో చనిపోయిన రైతులందరికీ ఎక్స్ గ్రేషియాను చెల్లిస్తామని హామీ ఇచ్చిన నేటి వరకు అమలు చేయలేదని ఈ డిమాండ్ల సాధనకై మార్చి 20న జరుగు ధర్నా ప్రదర్శనకు అధిక సంఖ్యలో రైతులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ గార్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సూత్రపు మనోహర్ ,ఎం వీరభద్రం, ఎస్ మంగయ్య .పి వై ఎల్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ ,వి సక్రు, వి చిన్న ,బి మంగీలాల్, జగన్, బి రాందాస్ ,ఎన్ కిషన్, పి వెంకటేశ్వర్లు, పి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల మండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలి

- గంగావత్ లక్ష్మణ్ నాయక్

గార్ల, మార్చి 18 (మనం న్యూస్): గార్ల మండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని కోరుతూ ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ కు శనివారం గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఇల్లందు బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గార్ల మండలం అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని, తెలంగాణ సాయుధ పోరాటలకు నిలయమైన గార్ల గడ్డ పోరాటాలకు అడ్డగా ఉండేదన్నారు. నాడు యువకులు, మేధావులు, కవులు కళాకారులు క్రీడాకారులను అందించిన గడ్డ నేడు యువత సరైన క్రీడా ప్రాంగణం లేక చెడు వ్యసనాలకు బానిసగా మారి వారి భావి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు కలిగి ఉండి కూడా గార్ల మండల కేంద్రంలో ఒక్క క్రీడా మైదానం కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.గార్ల ప్రజలు, మహిళలు, సీనియర్ సిటిజన్స్, వాకర్స్ అసోసియేషన్ వారికి నడక కొరకు వృద్యాపంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదని, గతంలో ఇల్లెందు నియోజకవర్గ నుంచి పోటీ చేసిన ఎంతోమంది ఎమ్మెల్యే అభ్యర్థులు హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచిన అనంతరం ముఖం చాటేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి తమరు గార్ల యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రీడా మంత్రిత్వ శాఖ ద్వారా మండల కేంద్రానికి క్రీడా ప్రాంగణం మంజూరు చేయించగలరని కోరారు. భూమి లబ్బితలేని పక్షంలో స్థానిక ముత్యాలమ్మ తల్లి గుడి ప్రాంగణమునందు దక్షిణ మధ్య రైల్వేకి సంబంధించిన భూమి అందుబాటులో కలదని కావున శాసనసభ్యులు అయినటువంటి తమరు ప్రత్యామ్నాయంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గారితో మాట్లాడి మాకు ప్రత్యామ్నాయ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయగలరని ఎమ్మెల్యే హరిప్రియను కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎంపిటీసి శీలంశెట్టి రమేష్, సర్పంచులు సక్రు నాయక్ ,మోతిలాల్, బిఆర్ఎస్ పార్టీ గార్ల పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రావుజి ,బుడిగె మురళి, రాజు యాదవ్, మండా శీను గౌడ్, లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల లైసెన్స్ ఫీజులు ఇంటి పన్నులు ఆన్లైన్లో కట్టేయాలి

- మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



తొర్రూరు, మార్చి 18 (మనం న్యూస్): దుకాణా లైసెన్స్ ఫీజులు ఇంటి పన్నులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం బిల్ కలెక్టర్లు వార్డ్ ఆఫీసర్ లతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొర్రూర్ లో ఉన్నటువంటి దుకాణ దారులు తమ లైసెన్స్ ఫీజులను మీ సేవ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని లేనియెడల దుకాణాలను సీజ్ చేయబడతాయని అన్నారు. అలాగే ఇంటి పన్నులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరు. మా బిల్ కలెక్టర్ మీ ఇంటి ముందుకు వచ్చినప్పుడు అతనికి సహకరించి మీ ఇంటి పనులు ఆన్లైన్లో కట్టేయాలన్నారు. దుకాణ ఫీజులు కూడా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. లేనియెడల పెనాల్టీ విధించబడుతుందని అన్నారు.తమ లైసెన్సులను రెన్యువల్ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. నేడు కూడా మా బిల్ కలెక్టర్ అందరూ అందుబాటులో ఉంటారని దయచేసి వారికి సహకరించగలరని అన్నారు. హౌస్ పర్మిషన్ ఆన్లైన్లో అప్లై చేసిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలని. ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్. చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తున్న

మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- మతం పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు
- భూపాలపల్లి జన చైతన్య యాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

భూపాలపల్లి, మార్చి 18, మనం ప్రతినిధి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర లో భాగంగా శనివారం యాత్ర భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ క్రీడా మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని వీర భద్రం మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి,రైల్వే,సింగరేణి బొగ్గు గనులను కారు చౌకగా బడా కాంట్రాక్టర్లకు అప్పచెప్పేందుకు పెద్ద కుట్ర చేస్తున్నారని అన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని విమర్శించారు.మత విద్వేషాలను రెచ్చ గొడుతూ కాలం గడుపుతుందని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబి స్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్న మైందని వీరభద్రం అన్నారు. కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీని గద్దె దించితేనే రాజ్యాంగ పరిరక్షణ నెల కొంటుందని కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిత్యవసర సరుకులతో పాటు గ్యాస్ ధర విపరీతంగా పెంచారని అన్నారు. మోడీ ప్రభుత్వం అన్సరిస్తున్న మతోన్మాద చర్యలకు నిరసనగా లౌకిక శక్తులన్నీ ఏకం కావలసిన అవసరం ఉందని వీరభద్రం పేర్కొన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యంగా ఎన్నికైన కొన్ని రాష్ట్ర ప్రభు త్వాలను దొడ్డి దారిన గవర్నర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రధాని మోడీ కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలను ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని అన్నారు.సంక్షేమం మతసామరస్యం ప్రజా స్వామ్యం సామాజిక న్యాయం కోసం సిపిఎం వామపక్ష పార్టీలు పోరాడు తున్నాయని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా తమతో కలిసి రావటం అభినందనీయమని వీరభద్రం అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు అందజేస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించి ఏ ఒక్కటి అమలు చేయలేదని తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేని వారికి భూ పోరాటాలు నిర్వహించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. అదే విధంగా భూపాలపల్లి లో గత మూడు నెలలుగా పేద ప్రజలు ప్రభుత్వ భూములను చదును చేసుకుని గుడిసెలు నిర్మించుకునేందుకు పోరాటాలు చేస్తున్న క్రమంలో ఈ పోరాటానికి సిపిఎం,సిపిఐ పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలిపి నిరుపేదలకు అండగా నిలిచినందున ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని సభాముఖంగా వీరభద్రం కోరారు.ఈ సమావేశానికి మద్దతుగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తుందని రాష్ట్రంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను బెదిరించడమే కాకుండా చివరకు ఎమ్మెల్సీ అయిన కల్వకుంట్ల కవితను కూడా ఈడి విచారణ పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమ ర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వామపక్ష పార్టీలు చేస్తున్న పోరాటానికి బి.ఆర్.ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపటమే కాకుండా కలిసి పనిచేస్తామని అన్నారు భూపాలపల్లి లో సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు 58 . 59 జీవో ప్రకారం పట్టాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర సభాముఖంగా హామీ ఇచ్చారు. గతంలో కూడా భూపాలపల్లిలో కారల్ మారక్స్ కాలనీ,సుభాష్ కాలనీ లో నిరుపేదలు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. వెంకటేష్ సాదుల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సిపిఎం నాయకులు వెలిశెట్టి రాజయ్య కంపేటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం...

- ఖోఖో పోటీలో విజయం సాధించిన తొర్రూర్ జట్టు
- కబడ్డీ పోటీలో విజయ సాధించిన మహబూబాబాద్ జట్టు
- విజయం సాధించిన ఇరు జట్టులకు బహుమతులు అందజేసిన జిల్లి ఎస్పీ శర్ చంద్ర పవార్

మహబూబాబాద్, మార్చి 18 (మనం ప్రతినిధి): పోలీసులు శారీరక దృఢత్వాన్ని కాపా డుకోవడానికి, మానసి కోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. శని వారంనాడు స్థానిక జిల్లా కేంద్రములోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన మహిళా పోలీస్ కబడ్డీ, కోకో పోటీలలో జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిలోని నాయ కత్వ లక్షణాలను తట్టి లేపడంతో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఓ జర్మన్ తత్వవేత్త చెప్పిన మాటను ఎస్పీ ఉదహరించారు. ఆటల్లో గెలు పోటములనేవి సహజమని, గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పేర్కొన్నారు. అనంతరం కబడ్డీ కోకో పోటీలలో గెలుపొందిన ఇరు జట్లకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ బహుమతులను అందజే శారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు,గేమ్ ఆర్గనైజర్ అర్. ఐ సురేష్, టౌన్ సీఐ సతీష్, రూరల్ సీఐ రమేష్, అర్.ఐ నరసయ్య, లాల్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ పెర్ఫార్మర్ ఇన్ కన్స్యూమర్ రైట్స్ అవార్డు

స్టేషన్ ఘన్పూర్, మార్చి 18, మనం న్యూస్ : వినియోగదారుల హక్కుల సేవా పురస్కారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్, మాక్స్ ముల్లర్ మార్గ్, లోధి రోడ్ లో జరిగిన వేడుకలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నుండి కిరణ్ ఫౌండేషన్ ఫౌండర్ భక్తిని కిరణ్ కుమార్ ఎంపికయ్యారు, గత కొన్ని సంవత్సరాలుగా విశేష కషి చేసిన శనివారం నేషనల్ కన్స్యూమర్ రైట్ కమీషన్ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరిపిన వినియోగదారుల సేవా పలు సంస్థల ఎంపిక పోటీలో అర్హత సాధించి బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు ను ఎన్సిఆర్సి ఫౌండర్ చైర్మన్ ఎంవిఎల్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిథి ప్రసన్న కుమార్ పట్సన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు అనేక రకాలుగా సహకరించి నాతోటి మిత్రులు అధికారులకు కషి చేసిన వారిని ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో గుండు సుదర్శన్, వంగిపురపు రవికుమార్, సైకాలజిస్ట్ మోటివేటర్ రాజ్ కుమార్ ధారు, దీపా అంటిల్, నికిద బాస్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నెక్కొండ, మార్చి 18, మనం న్యూస్ : ఓ శతాధిక వద్ధురాలు అనారోగ్యంతో మతి చెందింది ఈ సంఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చోటుచేసు కుంది. మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కొంకల వీరమ్మ (108) అనే శతాధిక వద్ధురాలు శనివారం అనారోగ్యంతో మతి చెందింది. మతురాలికి ఇద్దరు కుమారులు ఓ కుమార్తె ఉన్నారు. ఆమె మతి పట్ల పలువురు కాలనీవాసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి నివాళులర్పించారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం

నెక్కొండ, మార్చి 18, మనం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ గుణాత్మకమైన విద్యను అందించడానికి తల్లి దండ్రులు తమ వంతు బాధ్యత వహించాలని అన్నారు. పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద చదువుకోవడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిల్లలందరూ విద్యలో రాణించడానికి దోహదం చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపా. ద్యాయులు ఐలయ్య, గంగాధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు భిక్షపతి మృతి

లింగాల ఘనపురం, మార్చి 18, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, నక్కల బిక్షపతి, గత కొద్ది రోజుల నుండి ఆరోగ్యంతో బాధపడుతూ మతి చెందాడు. శనివారం టిడిపి నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి మతదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిక్షపతి మరణం పార్టీకి తీరనిలోటని వారి కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు నీలం బిక్షపతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వకోదర్ రెడ్డి, కోడి తాల శేఖర్ కుమార్, బోయిని సత్యనారాయణ, ప్యాట ముత్తయ్య, గట్టగల్ల విష్ణు, మల్లయ్య పాల్గొన్నారు.

పాడి రైతు కుటుంబానికి కరీంనగర్ పాల డైరీ పుస్తె మట్టెలు అందజేత

నర్మెట్ట, మార్చి 18, మనం న్యూస్ : మండ లంలోని అమ్మపూర్ గ్రామా నికి చెందిన పాడి రైతు మాచర్ల మల్లయ్య సత్యమ్మ కూతురు మౌనిక వివాహానికి కళ్యాణమస్తు పథకం కింద శనివారం వారి కుటుంబానికి కరీంనగర్ పాల డైరీ వారు పుస్తె మట్టెలు అందజేశారు ఈ సందర్భంగా కరీంనగర్ డైరీ పాల ఎంసిసి హుస్నాబాద్ మేనేజర్ నాగయ్య మాట్లా డుతూ కరీంనగర్ పాడి రైతులు అందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పోగుల చంద్రారెడ్డి, ఎల్లయ్య, రాజు, ఇంచార్జ్ జంగిటి అనిల్, ల్యాబ్ అసిస్టెంట్ ప్రశాంత్, విఏ రాజశేఖర్, అమ్మాపూర్ పాడి రైతులు పాల్గొన్నారు

పుస్తె మట్టెల బహుకరణ

బచ్చన్నపేట, మార్చి 18, మనం న్యూస్ : ఆడప డుచు వివాహానికి పుస్తె మట్టెలు విరాళంగా అందిం చారు బిజెపి రాష్ట్ర నాయ కుల ముక్కెర తిరుపతిరెడ్డి శనివారం మండల కేంద్రా నికి చెందిన కర్నె ఎల్లమ్మ కిష్టయ్య కుమార్తె రేఖ వివాహానికి సామాజిక సేవాకర్త, బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి పుస్తె మట్టెలు విరాళంగా అందించి ఆడబిడ్డకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఉమ్మెంతల మల్లారెడ్డి, మండల ఉప అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, పెండెం నాగేష్, పెద్దటి కేశయ్య, రాంబాబు, సందెల రామ్, కక్కెర్ల చంద్రం, కనకయ్య, జంజిరాల కిషన్, రాందాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గుత్తి సంపత్, మల్ల కుమార్, మల్ల శ్రీకాంత్, పేర్న అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా

సీఎం కేసీఆర్‌కి దన్యవాదములు తెలిపిన సెర్ప్ సిబ్బంది

మొగుళ్లపల్లి, మార్చ్ 18, మనం న్యూస్ :పేస్కేల్ వర్తింపు చేస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు జీవో నెంబర్ 11ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సిబ్బంది తమ ఇరువై సంవత్సరాల చిరకాల కోరిక నెరవేర్చి నందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలిపారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కి,ఎమ్మెల్సీ కవితకి రాష్ట్ర మంత్రి మండలికి,ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి ఉన్నత సెర్ప్ అధికారులకు, మొగుళ్ళపల్లి మండల సిబ్బంది తరపున ఎ.పి.యమ్ ఎ.రవివర్మ, జిల్లా సెర్ప్ జె.ఏ.సి. నాయకుడు బి.ప్రవీన్ ధన్యవాదాలు తెలియజేసారు.

మృతుడు యాకయ్య కుటంబానికి బియ్యం అందజేత

తొర్రూరు, మార్చి 18 (మనం న్యూస్): పోలెపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల యాకయ్య 10 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం దశదిన కర్మ సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి సంస్థ ప్రతినిధి, జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పయ్యావుల ప్రవీణ్ సహకారంతో 25 కిలోల బియ్యం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోశాధికారి షరీఫ్, సంస్థ ప్రతినిధులు కాసోజు రాజేష్, అనిల్ యాదవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, మార్చి 18 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన గండి వెంకటేష్, కవితల కుమారుడి వివాహ మహోత్సవం ఎల్లంపేట గ్రామంలో శనివారం అంగరంగ వైభంగా జరిగింది. ఈ వివాహ వేడుకు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, డోర్నకల్ యువనేత రవిచంద్ర ముఖ్యఅతిథులుగా హాజరై వధూవరులు గండి సాయి ఐశ్వర్య లను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలని దీవించారు. అనంతరం పెళ్లికి హాజరైన అతిథులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆత్మీయంగా పలకరించారు. అదే విధంగా పెళ్లిలో కలిసిన తన మిత్రులను పలకరించి కుషల సమాచారం తెలుసుకున్నారు. వారివెంట సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, యల్లంపేట సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి రఘు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆయూబ్, బీఆర్ఎస్ నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి, వల్లూరి చెన్నారెడ్డి, మురళి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి 18 (మనం న్యూస్): తాత ముత్తాతల నుండి ఉన్న నా భూమిలో మహబూబాబాద్ పట్టణా నికి చెందిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా నా ఫెన్సింగ్ ను ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అదేవిధంగా నా భూమికి రక్షణ కల్పించి నాకు న్యాయం చేయాలని మహబూబాద్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ నాయక్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్ భుక్య శ్రీనివాస్ చెందిన భూమిలో పట్టణానికి చెందిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి ఆయన అనుచరులు దౌర్జన్యంగా ఆ భూమిలోని పెన్సింగ్ ధ్వంసం చేశారని అదేవిధంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలన్నారు 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్.

గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

భీమదేవరపల్లి, మార్చి 18, మనం న్యూస్: డా రంగారావు గురుకుల కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థులకు హుజూరాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీ ద్వారా పరీక్షల ప్యాడ్స్ శనివారంనాడు అందచేశారు. ఈ సందర్భంగా అంబుజా గ్యాస్ ఏజన్సీస్ నిర్వహకులు భీమ దేవరపల్లి మాజీ మండల ఉపాధ్యక్షులు పివి మదన్ మోహన్ మాట్లాడుతూ గత చాలకా లంగా విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో పదో తరగతి, సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్లో మంచి మార్కులు సాధించి ఉన్నత లక్ష్యాలను చేరాలన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అంచించే లక్ష్యంతో పివి ప్రధానిగా వున్నప్పుడు నాటి విద్యా మంత్రి డా పివి రంగారావు పాఠశాల ప్రారంబించిన విషయాన్ని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ పాఠశాల అభివద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు, శాసన సభ్యులు, పివి కుటుంబం ఎంతో సహకరిస్తున్నారని ఇంకా కొన్ని సమస్యల పరిష్కారానికి క్రుషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది ధర్మ, భార్గవి, అఫ్రిన్ సుల్తానా, అమూక్త, సై

రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

పెన్‌పహాడ్, మార్చి 18, (మనం న్యూస్): రైతు రుణమాఫీ చేస్తాఅని చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు దేశ సంపదను కొంత మంది కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తు రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా భారత్ జోడో పాదయాత్ర స్ఫూర్తితో పటేల రమేష్‌రెడ్డి హత్ సే హత్ జోడో అభియాన్ మహా పాదయాత్ర శనివారం 29వ రోజు మండల పరిధిలోని రంగయ్యగూడెంకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మిక వర్గాల యొక్క తెలంగాణ అకాంక్షను గుర్తించిన సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రసాదించారని తెలిపారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల, గుంటకండ్ల గత తొమ్మిది సంవత్సరాలుగా తమ సంపాదనపైన దృష్టి పెట్టి సామాన్యుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని తుంగతుర్తికి చెందిన జగదీష్ రెడ్డిని అక్కున చేర్చుకొని సూర్యాపేట నుండి రెండు సార్లు గెలిపించిన ప్రజలకు మంత్రిగా ఎనాడైనా, ఏ గ్రామానికి ఆయన విచ్చేసి ప్రజల సమస్యలు ఏమిటని పరిశీలించాడా అని నిలదీశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షపీ, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, స్వామినాయుడు, ఫరూక్, నామ ప్రవీణ్, యాట ఉపేందర్, బెల్లకొండ శ్రీరాములు, ఎంపీటీసీ పవన్, గద్దల నాగరాజు, వెంకట్‌రెడ్డి, మండలి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చిన రణం శ్రీనివాస్‌గౌడ్

దౌల్తాబాద్, మార్చి 18, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల ప్రజలకు తాను ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ప్రజల సమస్యలు తీర్చే నాయకుడిగా నిలుస్తున్నారు రణం శ్రీనివాస్ గౌడ్. మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలతో సమస్యగా ఉందని మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రెడ్డి సంఘం, ముదిరాజ్ సంఘం నాయకులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే ఎంపి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ.1.40 లక్షలు మంజూరు చేయించి స్తంభాల మార్పుకు పనులు చేపట్టారు. ఈ మేరకు పెద్దమ్మగుడి, మహంకాళమ్మ దేవాలయం నిర్మాణం చేపట్టారు. జెడ్పిటిసి నిధులు సుమారు రూ.1.50 లక్షలతో బోరుమోటారు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

- ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభించిన రణం శ్రీనివాస్‌గౌడ్

దౌల్తాబాద్, మార్చి 18, మనం న్యూస్: వినియోగదారులకు, ఆహారప్రియులకు రుచికరమైన భోజనాన్ని అందించి వినయోగదారుల మన్ననలు పొందాలని దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో శ్రీకృష్ణసాయి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల వ్యాపారవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అండగా ఉంటామన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి ఎనిమిదేళ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గ్రామాలు పట్టణాలుగా దినదినాభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు సయ్యద్ ఖలీలొద్దీన్, నాగరాజు, గొడుగుపల్లి సర్పంచ్ శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆపద్భాంధవులు మంత్రి, ఎంపి

- ప్రజలకు అండగా ఎల్లప్పుడూ నిలుస్తా
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర

దౌల్తాబాద్, మార్చి 18, మనం న్యూస్ : ఆపదలో, కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకునే ఆపద్భాంధవులు మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలని వారి సేవలు ప్రజలకు నిరంతరం అందుతాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ అన్నారు. మండల పరిధిలోని గువ్వలేగి గ్రామానికి చెందిన సఫాయి కార్మికురాలు జంగపల్లి లక్ష్మి కుమార్తె సౌందర్య వివాహానికి శనివారం పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా అంటే చాలు నేన్నానంటూ స్పందించే మానవతామూర్తి, కష్టాల్లో ఉన్నారని తెలిస్తే రెక్కలు కట్టుకొని వాలిపోయే సేవా స్ఫూర్తి కలిగిన దయామయుడు అన్నారు. ఉమ్మడి మండల ప్రజలకు దయాకర్ వంటి నాయకుడు లభించడం ఇక్కడి ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఎలాంటి సాయానికైనా ముందుండి ప్రజల కష్టాన్ని తీర్చడంలో ఆయన సేవలు ఎల్లప్పుడూ నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అల్లి శేఖర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, ఉప్పరపల్లి సర్పంచ్ చిత్తారిగౌడ్, ఉప సర్పంచ్ బోయిని రవి, ఏఎంసి డైరెక్టర్‌నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నరేష్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి గౌడ్, ఉప్పరపల్లి బిఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షులు రమేష్, సంభాగ యాదగిరి, రాజు, సత్తయ్య, సందీప్, సాయిలు, స్వామి, నర్సింలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే పైలెట్ లక్ష్యం

- బీఆర్ఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షులు రాములు నాయక్

బషీరాబాద్, మార్చి 18, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో నీళ్లపల్లి నీళ్లపల్లి తండా జలాల్ పూర్ జలాల్ పూర్ తాండ కోర్వి చేడ్ గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాములు నాయక్ మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గం లో అపరిస్కృతంగా ఉన్న సమస్యలన్నీ గుర్తించి పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు ఎక్కడ ఏ సమస్య ఉంటే అక్కడ ఎమ్మెల్యే మరియు పార్టీ కార్యకర్తలు సమస్యలను గుర్తిస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కారమే పైలెట్ లక్ష్యమని పేర్కొన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని 134 కోట్ల రూపాయలు నిధులను నియోజకవర్గానికి తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారికి దక్కిందని రాబోయే రోజుల్లో మనవేనని ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నీళ్లపల్లి సర్పంచ్ ముకుంద జలాల్ పూర్ సర్పంచ్ వెంకటయ్య ఉప సర్పంచ్ హనుమంత్ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో వికారాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, మార్చి 18, మనం న్యూస్: తెలంగాణకు నాలుగు రోజులపాటు వర్షాలు పడే అవకాశం వర్షాల వేల జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని అవసరమైతే తప్ప బయటకి రావద్దు.విద్యుత్ వైర్లు,కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలి వైర్ల దగ్గర తీగలపై బట్టలు వేయవద్దు. రైతులు బావులు వద్ద సమస్య ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలి. పిడుగులు పడే ప్రమాదం కూడా ఉంటుంది. చెట్ల కింద ఎవ్వరూ ఉండవద్దు లోతట్టు ప్రాంతాల వారు అలర్ట్ గా ఉండాలి.చిన్న పిల్లలు, వృద్ధులు, చలిగాలులు, వర్షాలకు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. కావున వారు బయటకు వెళ్లవద్దు.వర్షం పడి రోడ్లు జారే అవకాశం ఉంటుంది కావున వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలి అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.

మా ఊరి మాణిక్యం సర్పంచ్ హనుమంత్‌నాయక్

త్రిపురారం, మార్చి 18 (మనం న్యూస్): మా ఊరి మాణిక్యం, మా ఊరి మారాజు హనుమంత్ నాయక్ (సర్పంచ్, ఒక రియల్ హీరో) తేది : 02-02-2019:- లోక్యతండ త్రిపురారం, నాగార్జున సాగర్, నల్గొండ జిల్లా :- నాటి నుండి నేటి వరకు లోక్యా తండలోనిఅలాంటి సామాన్య, పేద వాడైనా హనుమంత్ నాయక్ గురించే ఈ ఆర్టికల్. హనుమంత్ నాయక్ ప్రస్తుతం (సర్పంచ్) లోక్యతండ లో విధులు నిర్వహిస్తూన్నాడు, సర్పంచ్ గా 2019లో నియామకం అయ్యారు. ఈ స్థానం సాధించడానికి హనుమంత్ నాయక్ పడ్డ కష్టం, బాధలు వర్ణాతీతము. ఒక ప్రక్క తను ఒక బాధ్యత గల ఒక సర్పంచ్ గా నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూనే మరో ప్రక్కన తన సొంత ఊరైనా లోక్యా తండలో ఎన్నో రకాల కార్యక్రమలు చేసూన్నారు. హనుమంతు నాయక్ స్థానంలో మరెవరైనా ఉంటే ఆస్తులు, ఐస్వర్యాలు కూడ గట్టుకుంటారు. కానీ ఈ హనుమంత్ నాయక్ అలా చేయలేదు. ఇతని చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన హనుమంత్ నాయక్ కుటుంబం, పేదరికం, గౌరవం, విలువలు, అభిమానం అంటే ఏంటో తెలుసుకొని ఏదైనా చేయాలి అనే సంకల్పంతో సమాజ సేవా చేయడం మొదలు పెట్టారు ఈఆ క్రమంలో తన సొంత ఊరికి అతను చేసిన త్యాగం, సేవలను గురించి చెప్పడానికి, వ్రాయడానికి నా విద్యా, జ్ఞానం, వయస్సు, అనుభవం సరిపోదనుకుంటాను. హను మౌత్ నాయక్ ఇంత చిన్న వయస్సులోనే ఎన్నో రకాల సేవా కార్యక్రమం చేశారు అవేంటి అనేది ఒక్కొక్కటిగా వివరిస్తాను. ఈ లోక్యతండలోని ,విధుల్లో 25 లక్షలు రూపాయలతో సీసీరోడ్లు వేయించారు,2 లక్షలు రూపాయలతో సిసి డ్రైనేజ్, రైతులు పడుతున్న కష్టాన్ని చూసి తన కష్టంగా భావించి ఒక రాజకీయ నాయకుని అండదండలతో అధికారుల చుట్టూ తిరిగి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న 40 ఏళ్ల కల చరిత్రను తిరగరాశి పది లక్షల రూపాయల వ్యయంతో మట్టి రోడ్డును వేయించిన ఘనత హనుమంత్ నాయక్ ది, విద్యార్థులకు ఇబ్బంది పడకుండా పాఠశాల నూతనంగా ఫ్యాన్లు లైట్లు మరియు తన యొక్క ఆడపడుచులు పడుతున్న ఇబ్బందులు చూసి లక్ష రూపాయల వ్యయంతో బోరు వేయించిన ఘనత హనుమంత్ నాయక్, అదేవిధంగా గత 15 సంవత్సరాల కిందట వేసిన బీటీ రోడ్డు ని ఒక రాజకీయ నాయకునీ అండదండలతో ఎమ్మెల్యే గారి సహకారంతో అట్టి రోడ్డు రెన్యువల్ చేయించిన ఘనత సర్పంచ్ హనుమంత్ నాయక్ ది, అదేవిధంగా లోక్యతండ గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కలను తిరగ రాయాలనే సంకల్పంతో రామాయలం గుడి నిర్మాణం తనకున్న ప్రజాబలం, మిత్ర బలం, బంధుత్వ బాలలసహకారంతో అట్టి గుడిని నిర్మాణ దశలో నడిపిస్తున్న ఘనత హనుమంతు నాయక్ ది ఇట్టి కార్యక్రమాలు చూసి ఊరి జనాలు ఆశ్చర్యపోతున్నారు అదేంటీ అంటే ఈ ఊరే నా ఆస్తి, మీరందరు నా ఆస్తూలే, నాకే ఆస్థి అవసరం లేదు, మీరందరు బాగుంటే నాకదే పెద్ద ఆస్థి అంటున్నారు ఇంత గొప్ప మనస్సు వున్నా మా హనుమంత్ నాయక్ మా ఊరి వాడైనందుకు మేము అతనికి శిరస్సు వంచి సెల్యూట్ చేస్తున్నాము. ఈ రోజుల్లో హనుమంత్ నాయక్ లాంటి త్యాగము గల, సేవా ధృక్పదము గల వారు మన రాష్ట్రంలో, భారతదేశంలో ప్రతి ఊరు, వాడ, పట్టణంలో ఒక్కరు ఉంటే బాగుంటుంది అని ఈ ఆర్టికల్ యొక్క సందేశం.

ఈ సమాజంలో మేధావులు, గొప్ప వారు, మహనీయులు అయిన మహాత్మాగాంధీ, సోక్రటీస్, ఇందిరాగాంధీ, రాజీవగాంధీ, నందమూరి తారక రామారావు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇలా చెప్పుకుంటే పోతే ఎందరో మహానుభావులకు సమాజం ఏం చేసింది చంపేసింది ? కాబట్టి ఈ సమాజములో ఎలాంటి స్వార్థం, స్వలాభం, ఆశించకుండా లోక్యతండ గ్రామ అభివృద్ధి అతని లక్ష్యమంటూ ముందుకు సాగుతున్న మా సర్పంచ్ హనుమంతునాయక్ గారికి మా యొక్క ధన్యవాదములు.

ఎస్ఎంఓ పరీక్షలో స్టేట్ టాపర్‌గా ఎస్ ఆర్ ప్రైమ్ విద్యార్థి

నల్లగొండ, మార్చి 18 (మనం న్యూస్): ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్, స్టేట్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ప్రైమ్ పాఠశాల విద్యార్థి స్టేట్ టాపర్ గా నిలిచినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న టీ. యక్షిత్ రెడ్డి స్టేట్ టాపర్ గా నిలువగా ఖమ్మంలో జరిగిన ఈ పోటీలలో ఖమ్మం జిల్లా సెషన్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఎస్ ఆర్ ప్రైమ్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, నల్లగొండ జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఏవో సరితా రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు యక్షిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్): మండలంలోని వెంకిర్యాల గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక పంచాయతీ కార్యదర్శి ఒంగేటి సత్తిరెడ్డి- భాగ్య వేణి, కుమారుడు భరత్ రెడ్డి- శ్వేత, మనుమరాలు వెన్నెల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తమ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ధర్మకర్తలు బచ్చు అశోక్ కుమార్ గుప్తా, డబ్బికార్ రాజేశ్వర్, మెరుగు శివ కుమార్ గౌడ్ , కోఆప్షన్ మెంబర్ మడుపు రాకేష్ , బురుగుపెల్లి రాజు సాగర్, డబ్బికార్ సందీప్, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో దేవాలయంలో సీసీ నిర్మాణ పనులు చేయించిన సర్పంచ్, వార్డు సభ్యులు

జాజిరెడ్డిగూడెం, మార్చి 18, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, వార్డు సభ్యులు చింతల దీపికసురేష్, గోగుల మమతరాంమ్మూర్తి, చెనగాని యాగానందంలు తమ సొంత ఖర్చులతో వడ్డేర కులస్తులు నిర్మించుకున్న ఎల్లమ్మ దేవత గుడి చుట్టూ సీసీ రోడ్డు వేయించడం జరిగిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి బంగారి ఆనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, బొమ్మరబోయిన రాంమ్మూర్తి, పెద్ది శ్రీనివాస్, నర్సింగ వెంకటేశ్వర్లు, కుంభం నాగరాజు, ఈదుల రాములు నిమ్మల యాదయ్య, లోడంగి నాగరాజు, చిన్నన్న, నరేష్, సైదులు వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడితో మారుతున్న ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు

- ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్

బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నట్లు ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా భట్టుగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీపీ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదేవి రాములు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

కేసీఆర్ చిత్రపటానికి సెర్పు ఉద్యోగులు క్షీరాభిషేకం

బషీరాబాద్, మార్చి 18, మనం న్యూస్: బషీరాబాద్ మండల కేంద్రము శనివారం రోజు తెలంగాణ ప్రభుత్వం సేర్పు ఫికస్డ్ టెన్యూ ర్ ఎంప్లాయిస్ పే స్కేల్ గా జీవో నెంబర్ 11ను ప్రభుత్వం జారీ చేయడంతో సెర్పు ఉద్యోగులు మహిళా సమైక్య భవనం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఏపీఓ పద్మారావు భీమ్ సింగ్ కృష్ణ రాములు సేవ్య నాయక్ అంబన్న మహిళా సిబ్బంది పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎన్ని రోజుల నుంచి కష్టపడి పనిచేసినందుకు మాకు ఫికస్డ్ టెన్యూ ర్ ఎంప్లాయిస్ పే స్కేల్ గా చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పొంగిన వాగు నిలిచిన రాకపోకలు

వికారాబాద్, మార్చి 18, మనం న్యూస్: వికారాబాద్ నియోజక వర్గంలో మర్పల్లి, ధారూర్ మండలాలలో శనివారం నాడు ఈదురు గాలులతో వర్షం పడుతూ వడగండ్ల వర్షం కురిసింది.వసంతకాలం ప్రారంభంలో కురుస్తున్న వర్షాలు పంటలను దెబ్బతీస్తున్నాయి. కురిసిన భారీ వర్షానికి మర్పల్లి మండల పరిధిలోని దామస్తాపురం వాగు పొంగి పొర్లాడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

వ్యతిరేక విధానాలకు పాల్పడితే ఊరుకునేది లేదు

- పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి

తాండూర్, మార్చి 18, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ సమీపంలో గల కాగ్న నదిపై నిర్మించిన చెక్ డాం వద్ద నిల్వ ఉన్న నీరు బయటికి పోయే విధంగా గండి కొట్టినటువంటి వ్యక్తులు ఎంతటి వారైనా ఊరుకునేది లేదని హెచ్చరించారు. అక్రమ ఇసుక తరలించెందుకా కావాలని చేశారా అనేదాని పైన ఆరా తీస్తున్నట్లు సిఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ప్రజలకు ఇబ్బందికరంగా కలిగించే వారు ఎవరైనా సరే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెండింగ్‌లో ఉన్న 14.15 ఫైనాన్స్ నిధులను త్వరగా విడుదల చేయాలి

- పెద్దెములు జెడ్పిటిసి ధారాసింగ్

పెద్దేముల్, మార్చి 18, (మనం న్యూస్)ఫ పెదేముల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిష కార్యాలయ జడ్పిటిసి ఛాంబర్ లో శనివారం జడ్పిటిసి దారాసింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జెడ్పిటిసి ధారాసింగ్ మాట్లాడుతూ పెద్దేముల్ మండలానికి సంబంధించిన 2021 నుండి 2023వరకు పెండింగ్ లో ఉన్న 14.15 ఫైనాన్స్ నిధులను త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల నుండి చేసిన పనులకు డబ్బులు రాక కాంట్రాక్టర్లు.సర్పంచులు. నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెద్దముల్ మండలానికి 2021 నుండి 2023 వరకు 14.15. ఫైనాన్స్ నిధులు కోటి పైచిలుక రూపాయలు. పెండింగ్ లో ఉన్నాయన్నారు ఇన్ని రోజులు డబ్బులు రాక కాంట్రాక్టర్లు సర్పంచులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజింగ్ లో నుండి తీసి కాంట్రాక్టర్లకు సర్పంచ్లకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు

వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్



త్రిపురారం, మార్చి 18, (మనం న్యూస్): త్రిపురారం మండలంలోని రాగడప గ్రామ వాస్తవ్యుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు - మంగమ్మ గార్ల ద్వితీయ కుమార్తె హారిక - లీలామోహన్ సాయి ల వివాహ వేడుకకు హాజరై నూతన వదు వరులను ఆశీర్వదిస్తున్న తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ గారు, నిడమనూర్ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురువయ్య యాదవ్, బిఆర్ఎస్ త్రిపు రారం మండల పార్టీ అధ్యక్షులు బహునుతల నరేందర్ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు అనంతరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మడుపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

చెక్కు అందజేత



తుంగతుర్తి, మార్చి 18, మనం న్యూస్: మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పులుసు వెంకన్నకు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ చోరువతో రూ. 60వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం ఉప్పలయ్య, వీరబోయిన రమేష్, పులుసు ఉప్పలయ్య, యాదగిరి, రామకృష్ణ, యాదగిరి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

సూర్యాపేట టౌన్, మార్చి 18, మనం న్యూస్: పట్టణంలోని 11వ వార్డు రాయినిగుడెంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తెలంగాణ సాయుధపోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నేడు నిర్వహించే ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా ఆ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతరాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మల దహనానికి పిలుపు

● చెవిటి వెంకన్న యాదవ్

సూర్యాపేట టౌన్ మార్చి 18 మనం న్యూస్ః జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ, మండల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాలు లీక్ చేయడం, ఉద్యోగ నియామకాలను అపహస్యంగా పరిణమించాయని, అడ్డగోలుగా అవినీతి, డబ్బులతో ఉద్యోగాలను అమ్ముకుంటున్నారన్నారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ వీటిపై నైతిక బాధ్యతను తీసుకుని రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలీసు కళాబృందం

● షీటిమ్స్‌తో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

తుంగతుర్తి, మార్చి 18, (మనం న్యూస్): ఇంఛార్జి సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎస్ఐ డానియల్ కుమార్ సహకారంతో తుంగతుర్తి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో షీటీమ్స్ గురించి సైబర్ నేరాలపై శనివారం అవగాహన మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు మరియు పిల్లల భద్రత, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబందం చేత షీటీమ్స్ మహిళ భద్రత రక్షణ, మానవ అక్రమ రవాణా లింగ వివక్షత గురించి 100డైల్ గురించి సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్ సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్ ఫోన్‌ల ద్వారా కాలిగే అనార్థల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి ఎస్ఐ డానియేల్, సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, ఏఎస్ఐ రామకోటి, షీ టీం సిబ్బంది కానిస్టబుల్ శివరాం, ప్రిన్సిపల్ శ్యామలత, సిబ్బంది మురారి సైదులు, సతీష్, నరేందర్, విజయ్, కళాబృందం ఇంఛార్జిలు యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణ విద్యార్థినిలు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తిరుమలగిరి, మార్చి 18, (మనం న్యూస్): తిరుమలగిరి మున్సి పాలిటిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యా ర్థులు స్వపరి పాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి, హోమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఐఏఎస్.డీఈఓ, ఎంఈవో, జడ్పీచైర్ పర్సన్, ప్రిన్సిపల్ వివిధ హోదాలలో భారీ ర్యాలీతో పాఠశాలకు వచ్చారు. తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో మహనీయులు అంబేద్కర్, జ్యోతిబాపూలే తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేసి నివాళుల ర్పించారు. విద్యార్థుల పాత్రలను అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు నరేష్, పాష, సతీష్, సలీం, యాదగిరి, పీటర్, కళ్యాణి ఉపేంద్ర, అరుణ, ఉష, వినోద, సరస్వతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి..

బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్): అనారోగ్య బారిన పడిన నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన అజయ్ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 30వేల చెక్కును సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్, మంద నాగేంద్ర బాబు, బీఆర్ఎస్ మండల కార్మిక విభాగం అధ్యక్షుడు వాకిటి రాజేశ్వర్ రెడ్డి , పార్టీ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్ , గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిన్నగల్ల అశోక్, ఉపాధ్యక్షులు పెంటబోయిన వేణు, పార్టీ సీనియర్ నాయకులు కడెం అశోక్, మంద శ్రీశైలం, బద్దం మాధవ రెడ్డి, నాయకులు ఎండి అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార దృక్పథంతో కాకుండా

సేవా దృక్పథంతో హాస్పిటల్ నిర్వహించాలి

● కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, మార్చి 18 (మనం న్యూస్): అందని ద్రాక్షగా ఉన్న కార్పొరేట్ వైద్య సేవలు పేదలకు సైతం అందించాలని కోదాడ శాసన సభ్యులు మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లతో కలిసి అరుణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభించిన కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో పేద మధ్యతరగతి వర్గాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభసూచకం అన్నారు.కార్పొరేట్ వైద్యం నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కోదాడలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించి అరుణ హాస్పిటల్ యాజమాన్యం మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. కోదాడకు చెందిన డాక్టర్లు ఇతర దేశాలకు వెళ్లకుండా జన్మభూమి, పుట్టిన ఊరులోనే వైద్య సేవలు అందించాలని వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్ర మంలో హాస్పిటల్ నిర్వాహకులు కొండ రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, కే ఎల్ ఎన్ ప్రసాద్, కారింగుల అంజి, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, బెజవాడ శ్రావణ్, మేదర లలిత, అలవాల అపర్ణ వెంకట్, ఖదీర్, వంటిపులి శ్రీనివాస్, సంపేట ఉపేందర్ గౌడ్, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు సాయం అందని గడప లేదు

● ఎమ్మెల్యే గొంగిడి సునీత



గుండాల, మార్చి 18 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సర్కారు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని గడపలేదని ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలం గాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు అందేలా చూస్తున్నారని తెలిపారు.

ప్రజలకు ఇంకా ఏమైనా చేయాలని నిరంతరం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు రైతులు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఉచిత కరెంటు ఇస్తూ సాగునీరు అందిస్తూ రైతుబంధు రైతు బీమా తో కుటుంబాలను ఆదుకుంటున్నారని తెలిపారు. మహిళలకు వైద్యం అందించడానికి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం రోజున మహిళలకు 8 రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి కత్తుల శ్రీనివాస్ కుంచాల అంజిరెడ్డి మాదిరబోయిన రామళ్లు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగారం, మార్చి 18, (మనం న్యూస్): మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి తొండ గ్రామానికి చెందిన సుంచు నర్సింహ(32) వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన బైక్‌పై తుంగతుర్తి గ్రామంలో ఉన్న తన అత్తగారింటికి వెళుతూ మార్గమాద్యలో ఫణిగిరి శివారులో బంధం మైసమ్మ గుడి దగ్గర బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న కల్వర్ట్‌కు తగలడంతో తలకు బలమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఉండగా ఆమె ఆరు నెలల గర్భిణీ కావడంతో కుటుంబంలో విషాదచాయలు ఆలుముకున్నాయి.

పట్టు వస్త్రాలు, పుస్తెమెట్టెలను అందజేసిన వైస్ ఎంపీపీ

నాగారం, మార్చి 18, (మనం న్యూస్): నాగారం మండల కేంద్రానికి చెందిన వి3 డిజైనర్ వద్దిగళ్ల ఉపేందర్-వరానిక నవ వధువరుల వివాహానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశానుసారం వైఎస్ ఎంపీపీ గుంటకండ్ల మాణిమాల చేతుల మీదుగా పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ప్రజలకు సాయం చేయడం కృషి మంత్రి జగదీష్‌రెడ్డి ఎంతో కృషి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, బాలస్వామి, మధు, లక్ష్మయ్య, మహేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన

జాజిరెడ్డిగూడెం, మార్చి 18, (మనం న్యూస్): జాజిరెడ్డి గూడెం మండలం కొత్తగూడెం గ్రామంలో ప్రభుత పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబందంచే ఆటపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సూర్యాపేట ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెన్నల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడితో మారుతున్న ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు

బీబీనగర్, మార్చి 18 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నట్లు ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో బాగంగా భట్టుగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీపీ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదేవి రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అసమర్థతతోనే పేపర్ లీకేజీ

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్

మర్రిగూడ, మార్చి 18 (మనం న్యూస్): ప్రభుత్వ అసమర్థతతోనే టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీ జరిగిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేపర్ లీకేజీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంమే బాధ్యత వహించాలని అన్నారు. 30లక్షల మంది నిరుద్యోగ యువకుల జీవితాలతో ప్రభుత్య యంత్రాగం చెలగాటం ఆడుతున్నాదని అతను మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా సాధారణ వ్యక్తులు ఇంత పెద్ద ఘోరానికి పాల్పడతారా అని ప్రశ్నించారు. కేవలం ఇద్దరు వ్యక్తులు పేపర్ లీకేజీ చేసిందానికి టీఎస్పీఎస్సి కి సంబంధం లేదని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకుని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ను తొలగించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. దీనిపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ చేయించాలని నష్టపోయిన నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. పేపర్ లీకేజీ పై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించకపోవడం దారుణం అన్నారు. కెసిఆర్ తన కూతురు కవిత లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కుపోతే మంత్రివర్గ సమావేశం పెట్టి చర్చించిన ముఖ్యమంత్రి లక్షలాదిమంది యువత జీవిత సమస్య అయిన పేపర్ లీకేజీ పై కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. న్యాయ విచారణ జరిపించి దోశలను శిక్షించి పారదర్శకంగా షెడ్యూల్ ప్రకారము పరీక్షలు నిర్వహించలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మర్రిగుడెం మండల పార్టీ కన్వీనర్ దోమల వెంకన్న, గట్టుప్పల్ మండల కన్వీనర్ నెట్టు శ్రీకాంత్ నాయకులు పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, కొట్టాం జంగయ్య, దేవరకొండ సత్తయ్య, ముత్యాలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌కి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ, మార్చి 18, (మనం న్యూస్): మండలంలోని రాజపేట తండా గ్రామ పంచాయతీ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంపాల జయప్రసాద్ తండ్రి జంపాల కిషన్ వారం క్రితం అరోగ్యం క్షీణించడంతో మరణించగా అతని కుటుంబ సభ్యులను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం స్వయంగా అతని ఇంటికెళ్లి అతన్ని, కుటుంబ సభ్యులను పరామర్శించి కిషన్ యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మర్రిగూడ ప్యాక్స్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ నున్సవత్ సక్కుబాయి బిచ్చు నాయక్ నాయకులు గోపి నాయక్, వెంకటేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి

మర్రిగూడ, మార్చి 18, (మనం న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక విజయ గార్డెన్స్ లో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల బీజేపీ నాయకులు శ్రీ రావుల రాములు గౌడ్ మేనకోడలి వివాహ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టియుడబ్ల్యూజేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె రవి గౌడ్, టిడిపి మునుగోడు ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డిలు, హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఈదుల కంటి బిక్షం, టీడీపీ మండల నాయకులు పగడాల లింగయ్య, బీజేపి నాయకులు జమ్మల వెంకటేష్ గౌడ్, బడేటి జంగయ్య, బూరెల రఘు, యాదయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భగత్

మాడుగులపల్లి, మార్చి 18, (మనం న్యూస్): మాడుగుల పల్లి మండలం మాచనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూర నలభై లక్షల నిధులతో రామాలయం చెన్నకేశవ దేవాలయ పనులకు ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గోలి దశరథ రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ దశరథ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పగిళ్ల సైదులు, నిడమనూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిలీప్ కుమార్, యాదగిరి రెడ్డి, వార్డ్ నెంబర్ జోగు జానయ్య, కుందూరు లింగారెడ్డి, తుమ్మల బక్క రెడ్డి, దర్శనం శీను, కొండేటి నరసింహ, దర్శనం నాగయ్య, కొండేటి సంజీవ, బొప్పని శ్రీను, గొడుగు రమేష్, పగిళ్ల మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

తుంగతుర్తి, మార్చి 18, (మనం న్యూస్): తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి శనివారం స్థానిక శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ మరియు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగేందర్‌రావు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గుడిపాటి సైదులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని దుర్గయ్య, గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి, మార్చి 18, (మనం న్యూస్): మండలంలోని తొండ గ్రామ సర్పంచ్ నెమరగొమ్ముల శాతవాహనరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్న సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమురగొమ్ముల స్నేహలత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు శవ రాజకీయాలు మానుకోవాలి

రాజన్న సిరిసిల్ల, మార్చి 18 (మనం న్యూస్): ప్రతిపక్షాలు శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సుంకపాక మనోజ్ అన్నారు. సిరిసిల్లలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవీన్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, ఆయన మరణించిన తర్వాత మంత్రి కేటీఆర్ స్పందించి కుటుంబంలోని ఓ వ్యక్తికి ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. నవీన్ కుటుంబానికి మంత్రి అండగా ఉంటారని మనోజ్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మర్చిపోయారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కత్తెర వరుణ్ కుమార్, షఫీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

రాజన్న సిరిసిల్ల మార్చి18(మనంన్యూస్) సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న న వీన్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి కెటిఆర్ అన్నారు.శనివారం నవీన్ తండ్రి నాగభూషణంతో పోన్‌లో పరామర్శించారు.నవీన్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు.

ఘనంగా ఎంహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 18 (మనం న్యూస్)ః మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత రెండున్నర దశాబ్దాలుగా పోరాటం సాగిస్తూ అనేక మంది మాదిగలు అసువులు బాస్తున్నా పాలకుల్లో చలనం రావడం లేదన్నారు. మాదిగల ఓట్లతో అధికారంలోకి వస్తోన్న ప్రభుత్వాలు, కేవలం ఓట్ల వరకే మాదిగ సామాజిక వర్గాన్ని వాడుకుంటున్నాయని, అధికారంలోకి వచ్చిన అనంతరం విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొంకటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కల్లేపల్లి విజయ్, నాయకులు బండ శంకర్, కిన్నెర సంజు, కాశిపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా రాజమౌళి

శంకరపట్నం, మార్చి 18 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం ఆమదాలపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా చింతల రాజమౌళి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సహకార శాఖ జూనియర్ ఇన్స్‌పెక్టర్ ఎస్.తిరుమల్ రావు తెలిపారు. శనివారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశాన్ని నిర్వహించి సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా చింతల రాజమౌళి, ఉపాధ్యక్షునిగా చొప్పరి రమేష్, కార్యదర్శిగా తరుణ్, సంఘం పాలకవర్గ సభ్యులుగా చింతల సంపత్, జునుగురి కనకయ్య, బంగారి రవి, బోనగిరి ఆంజనేయులు, హరీష్, సా తకారి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

సిరిసిల్ల టౌన్, మార్చి 18 (మనం న్యూస్)ః ముస్తాబాద్ మండలం మోహినికుంటలోని బుడగజంగం కాలనీకి చెందిన కనుకయ్య ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసిన 23 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్సైలు మారుతి, పరుశురాంతో పాటు సిబ్బంది కలిసి దాడి జరిపి, బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఆటోను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తిరుపతి, శ్రీనివాస్, అక్షర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఆవిష్కరణ

సుల్తానాబాద్,మార్చి18(మనంన్యూస్)సుల్తానాబాద్ మండలం లోని తొగర్రాయి గ్రామంలో శనివారం బీజేపీ జెండాను బూత్ అధ్యక్షుడు పిట్టల రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామానికి తొలిసారిగా వచ్చిన ఆయనను గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి మాట్లాడుతూ తొగర్రాయి, కనుకుల గ్రామాలు బీజేపీకి కంచుకోట లాంటి గ్రామాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో దొంగలు రాజ్యమేలుతున్నారని, ఈప్రాంత ప్రజల హక్కు అయిన ఇసుకను దోచుకుపోతూ ప్రజల మాన ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పాత కొత్త సీనియర్ జూనియర్ తేడా లేకుండా పనిచేస్తానని, నేను మీవెంటే ఉండి సామాన్యకార్యకర్తగా పనిచేస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకో స్తానన్నారు. మనం తెలంగాణ తెచ్చుకుంది నీళ్ల నిధులు నియామకాల కోసం అయితే లీకేజీల ప్రభుత్వం, ప్యాకేజీల ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ దందా, తెలంగాణ దొంగల పాలు అయ్యిందని దుయ్యబట్టారు. మన రాష్ట్రం మళ్లీ బాగుపడాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, భారత ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో, దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేవిధంగా మనమందరం కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

బొమ్మ వెంకన్న ఆశయాలను నెరవేరుద్దాం

కొత్తపల్లి, మార్చి 18 (మనం న్యూస్)ః తెలంగాణ మున్నూరు కాపుల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన బొమ్మ వెంకన్న ఆశయాలు నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ అన్నారు. శనివారం బొమ్మ వెంకన్న 4వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ శివారులోని బొమ్మకల్ లోని మున్నూరు కాపు సంక్షేమ హాస్టల్లో స్వర్గీయ బొమ్మ వెంకన్న విగ్రహా నికి గంగుల సుధాకర్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, బొమ్మ రాధాకిషన్, నలువాల రవీందర్, బండారి వేణు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కొండపల్కల సతీష్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం ఎనలేని కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాపుల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన హయాంలోనే సంక్షేమ హాస్టల్ వసతి రూపకల్పన చేసుకోవడం జరిగిందని, బొమ్మ వెంకన్న స్ఫూర్తితోనే మున్నూరు కాపులు ముందుకెళ్లాలని సూచించారు. పార్టీలకతీతంగా మున్నూరు కాపు సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాన్ని విస్త రింప చేయాలన్నారు. మున్నూరు కాపు కళ్యాణ మండపం కోసం మంత్రి గంగుల కమలాకర్ కోటి రూపాయలు కేటాయించారని తెలిపారు.

మున్నూరు కాపుల అభివృద్ధికి మంత్రి గంగుల కమలాకర్ విశేష కృషి చేశారని తెలిపారు. బొమ్మ వెంకన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. మున్నూరు కాపుల ఐకాన్ బొమ్మ వెంకన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగుల సుధాకర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, బండారి వేణు, కొండపల్కల సతీష్ కుమార్, బొల్లం లింగమూర్తి, ఇంజ నీర్ కోల అన్నారెడ్డి, కళ్యాడపు ఆగయ్య, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షు లు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దూలం జగన్మోహన్, మున్నూరు కాపు సంఘం నా యకులు సుగుణాకర్, సాన రాజయ్య, కిషన్, అక్కినేని శ్రీనివాస్, ముప్పిడి బాలకిషన్, ముప్పిడి సునీల్, సత్తినేని శ్రీనివాస్, బొమ్మ రాత్రి రామచంద్రం, కనకయ్య, అడ్వకేట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో...

సీపీఆర్‌పై అవగాహన సదస్సు

తిమ్మాపూర్, మార్చి 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కళాశాల ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ కార్డియోపల్మోనరీ రిససిటేషన్ టెస్ట్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ బ్రాంచ్ చైర్మన్ కేశవరెడ్డి, సెక్రటరీ రాధా కృష్ణా రెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ సాయిచరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు, ఊపిరితిత్తులు శ్వాస తీసుకునే స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ సిపిఆర్ అని తెలిపారు. హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానమన్నారు. సిపిఆర్ విధానం వల్ల గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చని విద్యార్థులకు డెమోసెషన్ ను ప్రాక్టికల్ గా చేసి చూపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు కంగారు పడకుండా ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు సిపిఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండడం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతున్న యశ్వంత్ రెడ్డి ఇటీవలే గవర్నర్ ద్వారా అవార్డు, మెడల్స్ అందుకోగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస రావు ఆ మెడల్స్ ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ బ్రాంచ్ వారిని, జ్యోతి ష్మతి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విశ్వ ప్రకాష్ బాబు లను కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ప్రణీత, భాగ్య, సతీష్ చంద్ర, కియా హాస్పిటల్ ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో

చెలగాటమాడుతున్న కేసీఆర్

పెద్దపల్లి,మార్చి18(మనంప్రతినిధి)ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మన నీళ్లు, మన ఉద్యోగాలు, మన నియామకాలు, ఇంటికో ఉద్యోగం అని కళ్లబొల్లి మాటలు చెప్పి తెలంగాణ యువతను ఘోరంగా మోసం చేశారని భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షుడు బద్రి దేవేందర్ పటేల్ మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూపు పరీక్ష పత్రాలు లీక్ అవడం ప్రభుత్వ నిర్లక్ష్య దోరణికి నిదర్శనమన్నారు. నిరుద్యోగుల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చెలగాటమా డుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజీకి కారణమైన మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసంఘటనలో ఆరోపణలు ఎదుర్కోంటున్నా అధికారులను ప్రాసిక్యూట్ చేసి, టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలన్నారు. పరీక్ష రాసిన అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బాధ్యులను పక్కన పెట్టి ప్రతిపక్షనేతలను అరెస్టు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రసాదులను తక్షణమే విడుదల చేయాలని అల్టిమేటం ఇచ్చారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కేసీఆర్ ప్లేక్సీని కార్యకర్తలు చించివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ మం డలాధ్యక్షులు పర్స సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్, పల్లె సదాన ందం, జంగ చక్రాధర్‌రెడ్డి, ఎండీ ఫహీం, య వమోర్చ ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్, నరేష్, కాసనగొట్టు విజయ్, పెండ్యాల కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగి ఆత్మహత్యపై ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 18 (మనం న్యూస్)ః నిరుద్యోగి నవీన్ ఆత్మహత్య మంత్రి కెటిఆర్ చేసిన హత్యగా భావిస్తూ ప్రభుత్వంపై పోలీసులు కేసు నమోదు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్ట ఎరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాగానే ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఇస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీ మర్చిపోయారన్నారు. ప్రగతి భవన్ నుంచే ప్రశ్నాపత్రాలు లీకేజీ అయ్యాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి వల్ల గ్రామపంచాయితీలకు నిధులు కేటాయించక, చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, సర్పంచ్‌లు, యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కెసిఆర్, ఆయన మంత్రి వర్గం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నాలుగు ఉద్యోగాలు మాత్రం కెసిఆర్ కుటుంబానికి వచ్చాయన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ పెద్దపల్లి

కన్నుల పండుగగా వేంకటేశ్వరస్వామివారి కల్యాణం

వీణవంక-మార్చి18(మనం న్యూస్) మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రవణం నక్షత్రం ను పురస్కరించుకొని ఉదయం భక్తులు అంగప్రదక్షణలు చేశారు. శ్రీరామోజు సత్యనారాయణ ,పాకాల లక్ష్మారెడ్డి, కాసర్ల తిరుపతి లు కళ్యాణ దాతలుగా వ్యవహరించగా ఆలయ అర్చకులు సంతోష్ చార్యులు,నరసింహచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అలాగే బీరెల్లి నితీష్‌రెడ్డి దూపదీప, నైవేద్యం, ఆలయ నిర్వహణ కొరకు 5016 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో న్యూట్రిషియన్ కిట్స్ పంపిణీ

వీణవంక-మార్చి 18 (మనం న్యూస్) మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆయూష్‌విభాగం ఆర్‌డిడి డా॥రవి నాయక్ ఆదేశానుసారం పిల్లల మానసికఎదుగుదల, జ్ఞాపకశక్తిని పెంపొందుకు మండలంలోని పోతిరెడ్డిపల్లి ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం పదవరగతి విద్యార్థినీలకు న్యూట్రిషియన్ కిట్ లు పంపిణీ చేశారు. అంతకుముందు పేరెంట్స్ ,టీచర్స్ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క ప్రగతిని గూర్చి వివరించడం జరిగింది. అదేవిధంగా బాలసభ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్,పద్యాలు,సామెతల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవికుమార్, రవీందర్‌రావు, పాఠశాల ప్రత్యేక అధికారిని ఎలిగేటి లావణ్య, ఏఎన్ఎం తిరుపతిదేవి, ఫార్మాసిస్ట్ కవిత,సువర్ణ,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

స్పీడ్ పోస్టు ద్వారా ఇంటికే భద్రాద్రి తలంబ్రాలు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 18 (మనం న్యూస్)ః శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ తలంబ్రాలు ఇంటి వద్దకే స్పీడ్ పోస్టు ద్వారా అందించడానికి ప్రాంతీయ తపాలా శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వై.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి సంద ర్భంగా భద్రాచలం సీతారాముల కళ్యాణానికి సంబంధించిన అంత్రాలయ అర్చన కళ్యాణ తలంబ్రాలు 450, ముత్యాల తలంబ్రాలకు 150 రూపాయలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. భద్రాద్రి వెళ్లే వీలుకాని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని, ఈ నెల 28 వరకు బుక్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

వీనస్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం, మార్చి 18 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం కేంద్రంలోని కేశవపట్నంలో నూతనంగా ఏర్పాటుచేసిన వీనస్ హాస్పిటల్ ను మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీనస్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్

మధిర, మార్చి 18 (మనం న్యూస్): మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల మరియు పట్టణానికి చెందిన వివిధ గ్రామాల ,వార్డుల రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైనటువంటి 5,57,500/-లక్షల రూపాయల విలువ చేసే 16 చెక్కులను నేరుగా లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.

ఏజీఎం పర్సనల్‌గా పదోన్నతి పొందిన సామ్యూల్ సుధాకర్

- సన్మానించిన రుద్రంపూర్ సేవ సమితి సభ్యులు

సింగరేణి, మార్చి 18 (మనం న్యూస్): సింగరేణి కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న సామ్యూల్ సుధాకర్ డి వై జి ఎం పర్సనల్ స్థాయి నుండి ఏజీఎం పర్సనల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన కార్యాలయములో శనివారం నాడు రుద్రంపూర్ సేవ సమితి సెక్రెటరీ భూలక్ష్మి, సేవ సమితి సభ్యులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని సింగరేణి సంస్థకు మంచి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ సేవ సమితి సెక్రెటరీ భూలక్ష్మి, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవ సమితి సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సోయంగంగులుగూడెం భూవివాదంపై హైకోర్టు స్టే

ములకలపల్లి, మార్చి 18 (మనం న్యూస్): మండల పరిధిలోని పూసుగూడెం రెవిన్యూ లోని సర్వే నెం:241 లో గల 40 ఎకరాల భూవివాదానికి సంబంధించి మూడు నెలలు స్టే విధిస్తూ శుక్రవారం నాడు హైకోర్టు ఆర్డర్స్ ఇచ్చింది.ది:17/2/23 నాడు ఇరు వర్గాల వాదోపవాదనలు అనంతరం హైకోర్టు స్టేటస్ కో పాటించాలని ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం తహశీల్దార్ ను కలిసిన ఆదివాసీ జేఏసి నాయకులు హైకోర్టు ఆర్డర్ కాపీలను అందిచడం జరిగింది.హైకోర్టు ఉత్తర్వుల లో సంబంధిత భువివాడంపై మూడు నెలల వరకు స్టేటస్కో మెయింటైన్ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెవెన్యూ అధికారులను ,పోలీస్ అధికారులను హైకోర్టు ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వుకే ముత్తేశ్వరరావు, సోయం సత్యనారాయణ, బాడిస బిక్షం, సోయం బాబురావు, పద్దమ్ నాగరాజు,శెట్టిపల్లి రజనీ కుమార్,కోంద్రు సత్యనారాయణ లు పాల్గొన్నారు.

విశ్వ హరిహర పీఠంలో పంచాంగ ఆవిష్కరణ

- ప్రముఖ పంచాంగ కర్త పెద్దింటి సూర్యనారాయణ మూర్తి
- ఆవిష్కరించిన , గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, సత్తుపల్లి ఎంపీపీ

సత్తుపల్లి, మార్చి 18 (మనం న్యూస్): మండల పరిధిలోని గంగారంలో గల శ్రీ మహా కాలభైరవ పీఠం,శ్రీ విశ్వహరి పీఠం ట్రస్ట్ లో ప్రముఖ సిద్ధాంతకర్త, దైవజ్ఞ రత్న బిరుదంకితులు, పంచాంగ కర్త శ్రీ పెద్దింటి సూర్యనారాయణమూర్తి చే రూపొందించిన దృక్సిద్ధాంత గంటల పంచాంగమును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్రావు, మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ ల చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాంగ కర్త పెద్దింటి సూర్యనారాయణమూర్తి అతిథులను శాలువాతో సన్మానించి, సత్కరించారు.....

దివ్యాంగులకు ఉచిత బస్ పాస్

- ఏపీయం కుంట శ్రీనివాస్

భీంగల్, మార్చి 18, (మనం న్యూస్): భీంగల్ మండల మహిళ సమాఖ్య ఐకేపి కార్యాలయం లో సోమవారం దివ్యాంగులకు టి ఎస్ ఆర్ టి సి వారు బస్సు పాస్ ల గురించి క్యాంపు ఉంటుందని. శనివారం ఐకేపి ఎపియం కుంట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు,దివ్యాంగుల అభ్యర్థులు భీంగల్ మండల సమాఖ్య కు వచ్చేటపుడు సదరంసర్టిఫికేట్ ,ఆదార్ కార్డు ,ఫోటో తీసుకొని రావాలని ఎపియం తెలిపారు. కావున ఈ ఉచిత బస్ పాస్ అవకాశాన్ని అందరు దివ్యాంగులు ఉపయోగించు కోవాలని తెలిపారు.

పర్యాటక ప్రాంతంగా వెన్నెల జలపాతం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

మణుగూరు, మార్చి 18 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని వెన్నెల జలపాత ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు శనివారం నాడు సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నెల జలపాతం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు, సీఎం కేసీఆర్ ఈ ప్రాంతాన్ని పర్యటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పర్యటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేస్తున్నామన్నారు.

హింసకు గురైన మహిళలకు భరోసా సెంటర్ సాయపడుతోంది

- పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో): న్యాయం కోసం వచ్చిన బాధిత మహిళలకు అండగా నిలిచి...వారిలో మనో ధైర్యాన్ని నింపడానికి భరోసా సెంటర్ సాయపడుతోందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. భరోసా సెంటర్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో గల భరోసా సెంటర్‌ను శనివారం సందర్శించి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...హింసకు గురైన మహిళ ఎక్కడికీ వెళ్లే అవసరం లేకుండా అన్ని సేవలు అందిస్తూ వారికి అవసరమైన కౌన్సిలింగ్, వైద్యం సదుపాయం, న్యాయ సహాయం, పోలీస్ సహాయంతో భరోసాను కల్పిస్తున్నారని అన్నారు. 2022 మార్చి 18న ప్రారంభమైన ఈ భరోసా సెంటర్లో ఇప్పటివరకు పలు పోలీస్ స్టేషన్ల ద్వారా లైంగిక వేధింపులు మరియు లైంగిక దాడులు గురైన బాధిత మహిళల 95 కేసులని తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు 95 కేసులలో కౌన్సిలింగ్ ని,161 స్టేట్మెంట్ రికార్డింగ్-92, మెడికల్ సర్వీస్-39, కోర్టులో 164 స్టేట్మెంట్ రికార్డింగ్-90, బాధ్యత మహిళల హోం విజిట్-60, అవగాహన కార్యక్రమాలు-47, ప్రభుత్వం ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందించడం కోసం కాంపెన్సేషన్ అప్లై -59, విద్య మరియు వసతి సౌకర్యం కోసం బాధితులను బాలల సంక్షేమ సమితి-11, భరోసా నుండి బాధితులకు సహాయం అందించడం కోసం బాధిత మహిళల సహాయ నిధి ని 11 మందికి 55 వేల రూపాయలు సహాయం అందించటం జరిగిందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(ఎల్అండ్ఓ) సుభాష్ చంద్రబోస్, టౌన్ ఏసిపి గణేష్, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ట్రాఫిక్ సిఐ అంజలి, భరోసా ఇంచార్జ్ ఎస్ఐ ఉమా, సంధ్యారాణి, భరోసా కోఆర్డినేటర్ రాజకుమారి మరియు స్టాఫ్ పాల్గొన్నారు

ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో విశ్వశాంతి విద్యార్థిని ప్రతిభ

- జిల్లా న్యాయమూర్తిచే హర్షియాకు అవార్డు ప్రధానం

సత్తుపల్లి టౌన్, మార్చి 18 (మనం న్యూస్): ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎండి .హర్షియా ఖమ్మం జిల్లా టాపర్గా నిలిచారు. శనివారం ఖమ్మం ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఖమ్మం జిల్లా పేపర్ గా నిలిచిన హర్షియాకు ఈ సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి. సాంబశివరావు, ఖమ్మం రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్బిఐ టి చైర్మన్ కృష్ణ , ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు రామకృష్ణ చేతుల మీదుగా హర్సియా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా హర్షియా ను విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు ,నరుకుల్ల సత్యనారాయణ , ఉపాధ్యాయులు అభినందించారు.

మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

ఆర్మూర్, మార్చి 18, (మనం న్యూస్): ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా మెగా టెక్స్ టైల్స్ పార్కును తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి అంబేద్కర్ చౌరస్తా వద్ద పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా మెగా టెక్స్ టైల్స్ రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలన్న సంకల్పంతో 'ప్రధానమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ రీజియన్,అపారెల్ పార్క్ (పీఎం మిత్ర) స్కీంకు కేంద్రం శ్రీకారం చుట్టి 'ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్ అనే '5ఊ' సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ఈ స్కీమును రూపొందించి దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్ టైల్స్ పార్కులను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో తెలంగాణలో సైతం 4,445 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయడాన్ని, అదేవిధంగా మెగా టెక్స్ టైల్స్ పార్కును ఏర్పాటు చేయడంలో కృషి చేసినటువంటి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈ యొక్క టెక్స్ టైల్స్ పార్కు కారణంగా తెలంగాణలో 20 లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందని. ఈ యొక్క టెక్స్ టైల్స్ పార్కులో 'దారం తయారీ, రంగులు అద్దడం, డిజైన్లు ముద్రించడం, వస్త్రాల తయారీ' వరకు అన్ని పనులు ఒకే దగ్గర ఉండేలా ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతూ ఉందని. దీని వలన తెలంగాణలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగం లభించి వారు వారి యొక్క స్వశక్తి పైన ఆధారపడడం వలన తెలంగాణ అభివృద్ధి చెందుతుందని. కాని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణను పరిపాలిస్తున్నటు వంటి నయా నిజాం సర్కార్ అయినటువంటి కెసిఆర్ తెలంగాణ కోసం పోరాటం చేసినటు వంటి సబండవర్గాలు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, అమ్మాయిలు, రైతులు, దళిత, గిరిజన, ఓబీసీలు సైతం నానా కష్టాలు, ఇబ్బందులు పడతా ఉంటే తాను మాత్రం వీరి విషయం పట్టించుకోకుండా ఒక్క తన కూతురు కవిత విషయమే పట్టించుకోవడం ఇది తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా...? అని ప్రశ్నిస్తూ.

ఏ విధంగానయితే భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు' సబ్ కా సాత్, సబ్ కా ప్రయాస్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే సూక్తితో ముందుకెళ్తున్నారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిపాలకులు కూడా ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని లేనట్లయితే ఏ తెలంగాణ కోసమైతే సబ్బండవర్గాలు త్యాగం, కృషి, బలిదానం చేశాయో ఆ సబ్బండ వర్గాల చేతుల్లోనే ఈ యొక్క నయా నిజాం తుగ్లక్ సర్కార్ కెసిఆర్ సర్కార్ పతనమవ్వడం ఖాయమని. బీఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతంలో విసిరివేయడం ఖాయమని ఈ సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడమైనది. అదేవిధంగా కేంద్రంలో ఏ విధంగానైతే నరేంద్ర మోడీ పరిపాలన అవినీతి రహిత, అభివృద్ధి సహితంగా జరుగుతావుందో, అదేవిధంగా తెలంగాణలో సైతం పరిపాలన జరగాలంటే బిజెపిని తెలంగాణలో సైతం తెలంగాణ ప్రజలు బలపరచి సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నల్ల రాజారాం, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు బోట్ల విజయ్, ద్యాగ ఉదయ్, పుప్పాల సతీష్, శంకర్, మీసాల రాజేశ్వర్, పల్లె శ్రీనివాస్, సైవే రాజ్ కుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విజయానంద్, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు భవాని నవీన్, కౌన్సిలర్ బ్యావత్ సాయికుమార్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్, దళిత మోర్చ ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బ్యావత్ ప్రవీణ్, ఆర్మూరు పట్టణ మత్స్య సెల్ కన్వీనర్ మార్వాడి పోశెట్టి మరియు తోపారం పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 (మనం న్యూస్): ఇటీవల మృతిచెందిన ఆధ్యాత్మికురాలు వేముల లలితమ్మ కుటుంబాన్ని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన గీతాశ్రమ నిర్వాహకులు వేముల రాజిరెడ్డి భార్య లలితమ్మ 10 రోజుల క్రితం ఆకస్మాత్తుగా మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి ఇంటికీ వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతురాలి కుమారులు బాపురెడ్డి, రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లను జీవన్ రెడ్డి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజిరెడ్డి, బీర్పూర్ ఎంపిపి మసర్థి రమేష్, నర్సయ్య, జంగిలి ప్రభాకర్, కమలాకర్‌రావు, సింహారాజు ప్రసాద్, వెంకట్ రెడ్డి, కేశవరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి తదితరులున్నారు.

వృద్ధుల సంరక్షణ కేంద్రానికి నిరాశ్రయురాలి తరలింపు

రాజన్న సిరిసిల్ల, మార్చి 18 (మనం న్యూస్): వీధుల్లో నిరాశ్రయురాలిగా జీవిస్తున్న మహిళలను జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ్యం గుర్తించి వృద్ధుల సంరక్షణ కేంద్రానికి శనివారం తరలించారు. ఉదయం విధి నిర్వహణకు వస్తున్న సందర్భంలో బాలల పరిరక్షణ విభాగంలో పనిచేస్తున్న న్యాయ సేవల అధికారికి ఒక నిరాశ్రయులైన మహిళ కనిపించగా ఆమె వెంటనే జిల్లా సంక్షేమ అధికారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన లక్ష్మిరాజ్యం సఖి కేంద్రం నిర్వాహకురాలు బోనాల రోజాకు సమాచారం ఇచ్చి, వెంటనే సదరు మహిళలను సంరక్షణ కేంద్రానికి తరలించడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. వెంటనే అక్కడికి చేరుకొని బాల రక్షాభవన్ వాహనంలో సదరు మహిళను ఎల్లారెడ్డిపేటలోని వృద్ధుల సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఆమె వివరాలు తెలుసుకొని ఆమెను వారి పిల్లల చెంతకు చేర్చాలని, ఒకవేళ ఆమెకు సంబంధించిన వారు ఎవరూ లేనట్లయితే వృద్ధుల సంరక్షణ కేంద్రంలో తగు జాగ్రత్తలతో సంరక్షించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.

సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం

బోనకల్, మార్చి 18 (మనం న్యూస్): మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామ సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఈనెల 22వ తారీఖున రావినూతల గ్రామంలో జరుగు జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు రావినూతల గ్రామంలో. సాయంత్రం 6 గంటలకు జనచైతన్య సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే అందుకు ఈ యొక్క యాత్ర కొనసాగుతుందని భవిష్యత్తులో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మతోన్మాద బిజెపి పార్టీని ఓడించేందుకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని అందుకు ప్రతి ఒక్కరూ సైనికులు లాగా పనిచేయాలని అందుకు ఈ యాత్ర ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాజీ ఎంపీపీ జడ్పిటిసి కొమ్ము శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు ఏడునూతల లక్ష్మణరావు, ఉమ్మనీని రవి ఉప సర్పంచ్ కారంగుల. చంద్రయ్య, కళ్యాణపు బుచ్చయ్య నల్లమోతు నాగేశ్వరరావు డివైఎఫ్ఐ మధుర డివిజన్ మాజీ కార్యదర్శి తమ్మరపు లక్ష్మణరావు. వల్లంకొండ సురేష్, పొన్నం. రాంబాబు ,శాఖ కార్యదర్శి బండి చంద్రరావు , గోళ్ళ ముత్తయ్య, పుచ్చకాయల వలరాజు నాగ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి, పారిశుధ్యంపై శిక్షణా కార్యక్రమం

తిమ్మాపూర్, మార్చి 18 (మనం న్యూస్): పల్లె ప్రగతి, పారిశుధ్య కార్యక్రమంపై శనివారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని శనివారం తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమాన్ని తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణలో మరుగుదొడ్ల నిరంతర వాడకం, చెత్త చెదారం సక్రమ నిర్వహణ, మురికి నీటి నిర్వహణపై వివరంగా తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20వ తేదీన క్షేత్ర పరిశీలనలో భాగంగా మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామాన్ని శిక్షణ తీసుకునేవారు సందర్శించి గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను స్వచ్ఛభారత్ జిల్లా కో- ఆర్డినేటర్లు టి. రమేష్, కే. వేణు ప్రసాద్, కే శ్రీధర్ లు మాస్టర్ ట్రైనర్స్‌గా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో వీర బుచ్చయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీవో కిరణ్ కుమార్, యూనిసెఫ్ కో-ఆర్డినేటర్ కిషన్ స్వామి, క్లస్టర్ ఫెసిలిటేటర్ చేన్నబోయిన రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం లు, ఏఈ ఆర్. డబ్ల్యూ.ఎస్, అంగన్వాడి సూపర్వైజర్, ఏఓ అగ్రికల్చర్, హెల్త్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు, వివోఏలు, పాల్గొన్నారు.

భద్రాద్రి ఆత్మీయ సమ్మేళనం వాయిదా

భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్): ఈ నెల 19న జరగవలసిన భద్రాచలం నియోజకవర్గం పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనం వాయిదా పడింది భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సమావేశం తేదీని ఈనెల 25 కు మార్చారు. సుమారు 15 వేలు మంది తో నియోజకవర్గం మొత్తం మీద సమీకరణాలు జరిగాలని శ్రేణులు భావిస్తున్నాయి.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న తాటి

దమ్మపేట, మార్చి 18 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గొర్రె గుట్ట గ్రామంలో లక్ష్మీ నరసింహాస్వామి వారి(8) ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారు తాటి వెంకటేశ్వర్లు కు ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అడప కృష్ణారావు , పసుమర్తి రామభద్రం రావు, తాటి పోతురాజు , కాసాని ప్రసాద్ పానుగంటి రాంబాబు మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.. తదనంతరం దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి ధ్వజస్థంభము మరియు బొడ్రాయి,శ్రీ గణపతి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వారావుపేట ॥అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు జలగం వాసు ,సర్పంచ్ రాజు , తదితరులు పాల్గొన్నారు..

ప్రాణం ఖరీదు రెండు లక్షలా.. !

భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్): వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆరోగ్యంగా వున్న మహిళ మృతి చెందిందని గిరిజన మహిళ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే అశ్వాపురం మండలం మామిళ్ళ పల్లికి చెందిన మడకం గంగమ్మ (35) కు గొంతు పక్కన గడ్డ అవడంతో ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా వున్న ఆసుపత్రిలో చూపించారు. టాబ్లెట్లు ఇవ్వాలని మహిళ కుటుంబ సభ్యులు కోరగా, ఆపరేషన్ చేయలని లేకపోతే ప్రమాదమని వైద్యులు తెలిపారు. ముందుగా కొంత నగదును కట్టించుకొని, శనివారం నాడు ఉదయం ఆపరేషన్ చేసి గుండె పోటుతో మృతి చెందిందని వైద్యులు చెప్పారు. ఆరోగ్యంగా తిరిగే ఈమెకు గతంలో ఎలాంటి జబ్బులు లేవని, గొంతు పక్కన చిన్న గడ్డ ఉందని వైద్యులను ఆశ్రయించగా ఆపరేషన్ చేయాలని చెప్పారని, ఆపరేషన్ చేసి చనిపోయిన బాడీ అప్పగించారని ఆవేదన చెందుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే ఆపరేషన్ చేస్తున్న సమయంలో మత్తు ఎక్కువ ఇవ్వడం ఆపరేషన్ చేయడం రాక పోవడం వల్ల మృతి చెందిందని ఆందోళన చేస్తున్నారు. భద్రాచలంలో ఈ మధ్య కొత్త కొత్త ప్రైవేట్ ఆస్పత్రిలు పెడుతూ వచ్చి రాని వైద్యం చేస్తూ, గిరిజన పేదల వద్ద వేలకు వేలు లక్షలు వసూలు చేస్తూ వారి ప్రాణాలు బలి తీసుకుంటున్నారని ఆవేదన చెందుతున్నారు.

జాతీయ స్థాయి టాలెంట్ టెస్టు పోటీలలో రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం, మార్చి 18 (మనం న్యూస్): ఇండియన్ బ్రిలియంట్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు జాతీయ స్థాయిలో వివిధ అంశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులలో భాగంగా నేషనల్ జనరల్ నాలెడ్జి ఒలంపియాడ్ పరీక్షలో జిల్లా 1 వ ర్యాంకు సాధించిన గుర్రం జస్విత ఎనిమిదవ తరగతి ఫౌండేషన్ చదువుతున్న రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వి.డి.ఓస్ కాలని విద్యార్థినిని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ డైరెక్టర్ నీలిమా మొమెంటో మరియు ప్రశంసా పత్రం బహుకరిస్తూ తమ పాఠశాల విద్యార్థులు వివిధ టాలెంట్ టెస్టు పోటీలలో జాతీయ మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ సంపూర్ణ విద్యా వికాసవంతులు అవుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడుతూ తమ విద్యా సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తూ తమ విజ్ఞాన పరీక్ష సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ ముందుకెళ్తున్నారని కొనియాడుతూ విజయం సాధించిన విద్యార్థికి పాఠశాల డైరక్టర్లు శ్రీ ఆర్.వి. నాగేంద్రకుమార్, శ్రీ శ్రీధర్‌రావు పత్యేక అభినందనలు తెలియజేశారు.

ఆత్మ కమిటీ రైతు సేవకే పునరంకితం కావాలి

సత్తుపల్లి టౌన్, మార్చి 18 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రైతులకు ఓ వరం అని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ రైతుల దశ, దిశ మార్చి కొత్త రూపునిచ్చారు. ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) కమిటీదే. ఆత్మ కమిటీ రైతు సేవకే పునరంకితం కావాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కోరారు.సత్తుపల్లి మండల పరిధిలోని కొత్తూరు రైతు వేదిక వద్ద ఆత్మ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఆత్మ కమిటీ చైర్మన్గా సత్తుపల్లి పట్నానికి చెందిన వనమా వాసు , 24 మంది కమిటీ మెంబర్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. ఆత్మ పథకం రైతులకు అభివృద్ధి, శిక్షణ, నూతన ప్రదర్శన క్షేత్రాలు వంటి కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ రంగం గతంలో ఎటువంటి సంక్షోభంలో ఉందో, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతులు సగర్వంగా తలెత్తుకుని తిరిగేలా అభివృద్ధి పరిచిన ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. కాకతీయుల కాలంలో రైతుల అవసరాలను గుర్తించి చెరువులను ఏర్పాటు చేస్తే, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమంతో చెరువుల పునరుద్ధరణ, ఉచిత 24 గంటల కరెంటుతో రైతులకు పుష్కలంగా నీరు అందించిదన్నారు. రైతుబంధుతో రైతులకు పంటలకు ముందుగా పెట్టుబడి, రైతు కుటుంబాలకు భరోసాగా రైతు బీమాను అందించిందన్నారు.

ఎన్నికల బరిలోకి ఐక్యంగా వామపక్షాలు

- ఏప్రిల్ 9న వామపక్షాల సంయుక్త సభ
- మోడీ హయాం దోపిడిదార్లకు స్వర్ణయుగం
- ఎన్నికల్లో త్యాగాలకు సిద్ధంగా లేము

ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో): రానున్న ఎన్నికల్లో వామపక్షాలు ఐక్యంగానే ఎన్నికల్లో బరిలోకి దిగనున్నాయని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. వామపక్షాలు అవగాహనతో ముందుకు సాగుతున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిద్దినేనికర్ణకుమార్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ సి.పి.ఐ, సి.పిఎం లు రానున్న ఎన్నికల్లో కలిసిపోటీ చేస్తాయని పార్టీల మధ్య మరింత ఐక్యతను పెంపొందించేందుకు ఏప్రిల్ 9వ తేదీన నాయకత్వ స్థాయిలో సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కూనంనేని తెలిపారు. హైదరాబాదులో జరిగే ఈసమావేశానికి సి.పి.ఐ, సి.పి.ఎం జాతీయప్రధాన కార్యదర్శులు డి.రాజ, సీతారామ ఏచూరితో పాటు డాక్టర్ కె.నారాయణ, బి.వి.రాఘవులు తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో మతోన్మాధ శక్తులను ఓడించేందుకు కమ్యూనిస్టులుగా సిద్ధంగా ఉన్నామని మీరు త్యాగం చేయడండి మేము పోటీచేస్తామంటే తలూపడానికి సిద్ధంగా లేమని ఎన్నికల్లో త్యాగాలు చేసేందుకు సి.పి.ఐ సిద్ధంగా లేదని ఆయన అన్నారు. బలానికి అనుగుణంగా కలిసివచ్చే శక్తులతో కలిసి పోటీ చేస్తామన్నారు. ఎన్నికలకు ముందే ప్రజాస్వామ్యపరిరక్షణ కొరకు బీజేపీ హఠావ్ దేశ్‌కి బచావో పేరుతో రాష్ట్ర వ్యాపితంగా ప్రజా చైతన్య యాత్రలు చేపడుతామని సాంబశివ రావు తెలిపారు. 33 జిల్లాలలోను ఈ యాత్రలు కొనసాగుతాయన్నారు. యాత్రల సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందిస్తూ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాను మతోన్మాధ విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. మోదీహయాం దోపిడి దారులకు, కార్పోరేట్ శక్తులకు స్వర్ణయుగంగా మారిందన్నారు. అదాని ఆస్తులు అనేక రెట్లు పెరగడం వెనుకు మోడీ ఉన్నాడని కూనంనేని ఆరోపించారు. గతంలో అనేకమంది ప్రధాన మంత్రులను ప్రభుత్వ రంగసంస్థలను నిర్మిస్తే మోదీ మాత్రం వాటిని తగనమ్ముతున్నాడని కూనంనేని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులన్ని కార్పోరేట్ శక్తుల పరమవుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడిందన్నారు. అన్ని రంగాను తన గుప్పెట్లో పెట్టుకొని విపక్షాల పైకి ఆయుధాలుగా ప్రయోగిస్తున్నాడని ఆయన తెలిపారు. బీజేపీ మరో మారు గెలిస్తే ప్రజా స్వామ్య మనుగడ మనజాలదని ఆయన అన్నారు. సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రాజకీయాలను శ్చితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది డబ్బుతో రాజకీయాలను శాసించాలని ప్రయత్నం చేస్తున్నారని వీరిపట్ల అప్రమతత్తత అవసరమన్నారు. గ్రామ మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్రసమితిసభ్యులు జమ్ములజితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు లు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో): లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఖమ్మం కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాంక్ లోక్ అదాలత్ ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి 3 మాసములకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకులకు సంబంధించి కేసులు ఎక్కువగా పెండింగులో ఉన్నందున, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా బ్యాంక్ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు, ఇందులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర బ్యాంకులకు సంబంధించిన కేసులు పరిష్కరించనున్నట్లు ఆయన అన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక అనుమతితో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రత్యేక లోకదాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. రుణ గ్రహీతలకు వడ్డీ పూర్తిగా మాఫీ చేయటంతో పాటు అసలు రుణంలో కూడా తగ్గింపు ఇస్తున్న బ్యాంకు అధికారులను ఆయన అభినందించారు. శనివారం బ్యాంక్ లోక్ అదాలత్ లో రూ. 6 లక్షలకు సంబంధించి 130 ప్రి లిటిగేషన్లను పరిష్కరించారు. అంతకుముందు ప్రధాన న్యాయమూర్తి బాల కార్మికుల నిర్మూలన, వరకట్నం రూపుమాపు, భ్రూణ హత్యలు నేరం లపై ప్రజల్లో అవగాహన, చైతన్యం కొరకు విస్తృత ప్రచారానికి రూపొందించిన వాల్ పోస్టర్లను ఆటో ల వెనుక భాగంలో అంటించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆటో డ్రైవర్లతో పిల్లలను బాగా చదివించాలని, పనులలో పెట్టకూడదని, వరకట్నం నేరమని, ఇతరుల సొమ్మును ఆశించవద్దని, భ్రూణ హత్యలు పాపమని, తీవ్రమైన నేరమని అన్నారు. వీటి నిర్మూలనకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. డాని రూట్, ఎన్. అమరావతి, ఎన్. శాంతి సోని, పి. మౌనిక, ఆర్. శాంతిలత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి రామారావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం పార్థసారథి మురళి, బ్యాంకర్లు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

ఖమ్మం, మార్చి 18 (మనం బ్యూరో) : నివారించదగిన అంధత్వ రహిత తెలంగాణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఖమ్మం జిల్లాలో విజయవంతంగా చేపట్టబడుచున్నది. జిల్లాలోని 15,88,382 మంది జనాభాకు కంటి స్క్రీనింగ్, దృష్టి పరీక్ష నిర్వహించడం, కళ్ళద్దాలను ఉచితంగా అందించడం, తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. కంటి వెలుగు రెండో విడతలో భాగంగా జిల్లాలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు లక్ష్యంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పర్యవేక్షణలో సూక్ష్మ కార్యాచరణ ప్రణాళిక చేసి, పకడ్బందీ కార్యాచరణ చేపట్టడం జరిగింది. జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 125 డివిజన్/వార్డులు ఉండగా, గ్రామీణంగా 589 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్ని 100 రోజుల్లో కవర్ చేయుటకు (55) కంటి వెలుగు బృందాలు ఏర్పాటుచేసి, ఒక్కో బృందంలో ఒక వైద్యాధికారి, ఒక ఆప్టోమెట్రిస్ట్ తోపాటు 6 నుండి 8 మంది సహాయక సిబ్బంది అంటే సూపర్వైజర్, ఏఎన్ఎం, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆశా వర్కర్ లు వుంటారు ప్రతి బృందానికి ఒక వాహనం ఏర్పాటుతో పాటు, జిల్లాలో 2 బఫర్ బృందాలు సిద్ధంగా ఉంచడం జరిగింది. క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటుచేసి, కార్యక్రమ అమలు పర్యవేక్షణ చేయడం జరుగుచున్నది. గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, రైతు వేదికలు మొదలగు చోట్ల కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో ఆటో రిఫ్లాక్టో మీటర్, ట్రయల్ లెన్స్ బాక్స్ విత్ ఫ్రేమ్, స్నెల్లెన్ చార్ట్, టార్చిలైటు తదితర అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచి, మౌళిక వసతుల కల్పన చేయడమైనది. కంటి పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి రీడింగ్ కళ్ళద్దాలు పరీక్ష అయిన వెంటనే అందించడం, ప్రిస్క్రిప్షన్

కళ్ళద్దాలు అవసరం వారికి వారం పది రోజుల్లో వారి వారి ఇళ్ల వద్దకే అందేలా పటిష్ట కార్యాచరణ చేపట్టినట్లు, అవసరమైన వారికి ఆపరేషన్లకు చర్యలు తీసుకుంటున్నారు.శిబిరాల వివరాలు ముందస్తుగా ఆయా డివిజన్/వార్డు/గ్రామ ప్రజలకు టాం టాం ద్వారా, పారిశుద్ధ్య ట్రాక్టర్, ఆటోలలో ఆడియో సందేశం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి తెలియజేయడం జరుగుచున్నది. మునిసిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా, అంగన్వాడీ టీచర్ల చే ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేయడం, ప్రజలను కంటి వెలుగు శిబిరానికి సమీకరణకు ఏర్పాట్లు చేయడం జరిగుతుంది. జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామాల్లో సర్వ సభ్య సమావేశాలు నిర్వహించి, ప్రజాప్రతినిధులకు కంటి వెలుగు కార్యక్రమ కార్యాచరణ అందజేసి, కార్యక్రమ విజయవంతానికి భాగస్వామ్యం చేయడం జరిగింది. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ చే శిబిరాల ప్రారంభోత్సవంతోపాటు, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ప్రతిరోజూ కంటి వెలుగు శిబిరాల సందర్శన, పథకం నూటికి నూరు శాతం లక్ష్యం మేరకు కంటి పరీక్షలు చేపట్టి, విజయవంతం అయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం జరుగుచున్నది. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జనవరి 18 న ప్రారంభించి, మార్చి 17 (శుక్రవారం) నాటికి 40 రోజులు పూర్తిచేసుకున్నాం. ఇప్పటి వరకు 2 లక్షల 89 వేల 145 మందికి కంటి పరీక్షలు చేపట్టడం జరిగింది. అందులో ఒక లక్షా 38 వేల 263 మంది పురుషులు, ఒక లక్షా 50 వేల 778 మంది స్త్రీలు, 60 మంది ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఇందులో ఒక లక్షా 81 వేల 105 మంది కంటి సమస్యలు లేనివారు ఉండగా, 67 వేల 17 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పరీక్షలు జరిగిన వెంటనే అందించడం జరిగింది. రీడింగ్ కళ్ళాద్దాలను అందజేసిన వారిలో 40 ఏళ్ల లోపు వయసున్న వారు 9 వేల 928 మంది ఉండగా, 40 ఏళ్ల వయస్సు దాటిన వారు 57 వేల 60 మంది ఉన్నారు. అవసరమైన 41 వేల 23 మందికి ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల కొరకు ఆర్డర్ వేయగా, ఇప్పటి వరకు 17 వేల 80 మందికి వారి వారి ఇండ్ల వద్దకే అందించినట్లు, మిగతా వారికి వచ్చినవి వచ్చినట్లు వెంట వెంటనే వారి వారి ఇండ్ల వద్దకు అందజేయనున్నారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు... ఆ కళ్ళు సరిగా లేకపోతే అన్ని సమస్యలే. మన ఇండ్లలో చాలా మంది పెద్దవాళ్ళు, తమకు కంటి సమస్యలు ఉన్నా, చూపు తగ్గినా... ఆ విషయం బయటకు చెప్పారు. డాక్టర్ దగ్గరికి వెళ్తే డబ్బు ఖర్చు అవుతుందని, రాజీ పడిపోతారు. ప్రజలకు చాలా మేలు చేసే పథకం కంటి వెలుగు పథకం. ప్రభుత్వం ద్వారా ఉచిత కంటి పరీక్షలతో పాటు, అవసరమైన మందులు, కళ్ళద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మం కొత్తగూడెం

మల్లాది వాసు జన్మదిన, వివాహ వార్షికోత్సవ వేడుకలు

మధిర, మార్చి 18 (మనం న్యూస్): బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత ల వివాహ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ హాజరు అయి శుభాకాంక్షలు తెలిపారు.మల్లాది వాసు జన్మదిన వేడుకల కేక్ ని అభిమానుల మధ్య కట్ చేశారు. అనంతరం వివిధ వర్గాల వారు మల్లాది వాసు సవిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మొండితోక జయకర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కనుమూరు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, కరివేద సుధాకర్, బి.వి.ఆర్, కౌన్సిలర్లు ధీరవత్ మాధవి, గద్దల మాధురి తదితరులు పాల్గొన్నారు.

మార్చి 19,20 తేదీలలో భద్రాచలం నియోజకవర్గంలో సీపీఎం జనచైతన్య యాత్ర

భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్): సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య బస్సు యాత్ర మార్చి 19వ తేదీ భద్రాచలం నియోజకవర్గం లోనీ వాజేడు మండలం లోకి రానున్నదని, జన చైతన్య బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్ర మార్చి 19వ తేదీ ఉదయం భద్రాచలం నియోజకవర్గం లోని వాజేడు మండలంలోకి ప్రవేశిస్తుందని అన్నారు. ఈ జన చైతన్య యాత్ర సందర్భంగా వాజేడు, వెంకటాపురం,చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండల కేంద్రాలలో బహిరంగ సభలు జరగనున్నాయని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామ, గ్రామాన వాడ, వాడలా విస్తృతంగా కరపత్రాలు పంచుతూ, వాల్ పోస్టర్లు వేస్తూ ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. జన చైతన్య బస్సు యాత్రతో భారీ సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో ప్రధానంగా గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా ఈ యాత్ర సాగుతుందని అన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు కేంద్ర ప్రభుత్వ కుట్ర పూరిత మతోన్మాద వైఖరిని ఎండ కొడుతూ ఈ జనచైతన్య యాత్ర ప్రజలను మేల్కొల్పుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ జన చైతన్య యాత్ర లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జూలకంటి రంగారెడ్డి జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు మొదలగు నాయకులు పాల్గొన్నారు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగే సభలలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తపాలా సేవలు వినియోగించుకోండి

సత్తుపల్లి, మార్చి 18 (మనం న్యూస్): మార్చి 30 వ తారీఖున భద్రాచలం నందు జరిగే శ్రీరాముల వారి కళ్యాణం తలంబ్రాలను పొందాలనుకునేవారికోసం స్పీడ్ పోస్ట్ ద్వారా అందించే గొప్ప అవకాశాన్ని తపాలా శాఖ కల్పిస్తుందని సత్తుపల్లి సబ్ డివిజన్ అధికారి కోరే ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రెండు రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. అంతరాలయం అర్చన తలంబ్రాల కోసం రూ 450 , ముత్యాల తలంబ్రాలకోసం రూ 150 చెల్లించవలసి ఉంటుందని వారు తెలియజేసారు, దీనిలో 10 గ్రాముల కల్యాణ తలంబ్రాలు, 2 ముత్యాలు, కలబంద ప్రసాదం, అక్షింతలు, పసుపు , కుంకుమ అందజేయబడును. ఈ తలంబ్రాలు, ప్రసాదములను స్పీడ్ఈ పోస్ట్ ద్వారా ఇంటివద్దకు చేరవేసేలాగా తపాలా శాఖ వారు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. భద్రాచలం వెళ్లలేని వారు ఈ సేవ కోసం దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ ని ఈ నెల 28 లోగా సంప్రదించవలసిందిగా కోరారు.....

ఐకేపీ కార్యాలయ రోడ్డుకు మరమ్మతులు చేయాలి..

తల్లాడ, మార్చి 18 (మనం న్యూస్): తల్లాడ మేజర్ గ్రామపం చాయతీ లో ఐకేపీ కార్యాలయానికి వెళ్లే రోడ్డులో గుంతలు ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆ రోడ్లకు అధికారులు, పాలకవర్గం మరమ్మతులు చేయాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆ

త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్, మార్చి 18, మనం ప్రతినిధి: వేసవిలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వచ్ఛమైన నీరు అందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , డిఆర్ఓ అశోక్ కుమార్ లతో పాటు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈఓ, డిపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో మార్చి నుండి జూన్ మాసం వరకు త్రాగు నీటి సమస్యలు ఎక్కువగా ఉంటాయని మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పని చేసి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం నీటి సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున కృషి చేసి ఇంటింటికి త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. లక్ష్యానికి అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, ప్రతి మున్సిపల్, గ్రామపంచాయతీ, అన్ని హ్యాపీటేషన్లలో సక్రమంగా నీరు అదే విధంగా పంచాయతీ రాజ్, మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేసి వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా చేయాలన్నారు. నీటి సరఫరా చేసే పైప్ లైన్ లలో లీకేజీలు లేకుండా చూసుకోవాలని, కొత్తగా చేపట్టే పైప్ లైన్ కొరకు చేపట్టే తవ్వకాలకు ముందు మిషన్ భగీరథ గ్రేడ్, ఏంట్రా, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ ఇంజనీర్లు అందరూ సంప్రదించుకొని నీటి సరఫరా పైప్ లైన్ లకు నష్టం కలగకుండా తవ్వకాలు చేపట్టాలన్నారు. పరిగిలో పైప్ లైన్ లీకేజ్ వల్ల త్రాగునీటిలో మురుగునీరు కలిసి కలుషితమై కొంతమంది అస్వస్థతకు గురైనట్లు గుర్తు చేస్తూ, ఇక ముందు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కలుషిత నీరు త్రాగడం వల్ల ప్రజలకు హాని జరిగితే సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా, లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు హ్యాబిటేషన్లలో నీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నట్లు ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ నీటి సరఫరా సరిగా జరిగేలా చూడాలన్నారు. నీటి సరఫరాపై వచ్చే శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యలు, పల్లె ప్రగతిలోని 10 అంశాలపై వచ్చేవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టిన పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

వికారాబాద్ జిల్లాలో పలుచోట్ల వడగళ్ల వర్షం

వికారాబాద్ మార్చి 18, మనం ప్రతినిధి: వికారాబాద్ జిల్లాలో శని వారం కూడా పలు చోట్ల వర్షాలు కురిశాయి. జిల్లా కేంద్రం వికారాబాద్ తో పాటు పరిగి కోటిపల్లి తాండూర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. కోట్పల్లి, పరిగి ప్రాంతంలో వడగళ్ల వర్షం కురిసింది. ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకు ద్రోణి కొనసాగుతోంది. బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాల నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీంతో వరుణుడు విజృంభించడం తో శని వారం కూడా విస్తారంగా వర్షాలు కురిసాయి. రెండు రోజుల క్రితం తేరాబాదు జిల్లాలో వడగండ్ల వర్షం కురిసి పెద్ద ఎత్తున పంటలు నష్టమైన విషయం విధితమే .అల్పపీడన ద్రోణి ప్రభావం ఇంకా కొనసాగుతున్నందున భారీ వర్షాలు పడే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా జిల్లాలో

పలు చోట్ల వర్షాలు కురిశాయి. ఈ అకాల వర్షాలు ఒకటి రెండు రోజులపాటు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అల్పపీడన ద్రోణి ప్రభావం ఇంకా కొనసాగుతున్నం దున భారీ వర్షాలు పడే చాన్స్ ఉందని వెల్లడించారు. వాయుగుండం ప్రభావంతో రెండు రోజులుగా జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ అకాల వర్షాలు ఇంకా రెండు,మూడు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో ముఖ్యంగా యాసంగి పంటలు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సారూ..ఈ గుంతలు పూడ్చరూ.... !

- ప్రమాదాలకు నిలయంగా మారిన మణుగూరు బిటిపిఎస్ ప్రధాన రహదారి

మణుగూరు, మార్చి 18 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ మండల కేంద్రంగా చెప్పుకునే మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు అత్యంత ప్రమాదకరంగా రోడ్లు తయారయ్యాయి. పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలో పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతున్న మణుగూరు చుట్టూ ఉన్న పరిశ్రమల కారణంగా ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలకు మంచే జరుగుతున్న గాని మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి మరమ్మత్తులు వెంటనే చేయించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రజలు వాపోయారు.మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వివిధ వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. రాత్రి సమయాలలో గుంతలను గమనించక అనేక మంది మోటార్ సైకిళ్ళు ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. దీనికి తోడు కొంతమంది బొగ్గు టిప్పర్ల డ్రైవర్లు అధిక స్పీడుతో వెళ్లడం వల్ల కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి మరమ్మత్తులు వెంటనే చేపట్టి, అదేవిధంగా బొగ్గు టిప్పర్ ల అధిక వేగాన్ని నియంత్రించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీరామనవమికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- కలెక్టర్ అనుదీప్

భద్రాచలం, మార్చి 18 (మనం న్యూస్) : శ్రీరామనవమి మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేటాయించిన విధులను పక్కద్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్ కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు 2500 టికెట్లు విక్రయించి నట్లు చెప్పారు. మహోత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహోత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి, ప్రతి జోనుకు ఒక ఎంపీవో తో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆయన చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743- 232444 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రతి సెక్టార్ కు మంచినీటి సరఫరాకు ఏఈలను నియమించాలని మిషన్ భగీరథ ఈ ఈ ని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను, ఎస్టింగ్విష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పట్టిస్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ కొరకు 5 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల్లోనే భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధానం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడింగ్ ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచు న్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఎర్పాట్లు పరిశీలించి విద్యుత్ అధికారులు దృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో గుర్తించడానికి వీలుగా జేబులో చిరునామాతో పాటు సెల్ ఫోన్ నెంబర్లను పెట్టాలని ఆయన భక్తులకు సూచించారు. హోటల్ యజమానులు ఆహార పదార్థాలకు నిర్ణీత ధరలను నిర్దేశించాలని, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫ రాల అధికారిని ఆదేశించారు. హోటల్లో రూములు ఖాళీలు, ఆక్రమణ పై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా 70 కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిపిఆర్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ పరితోష్ పంకజ్, దేవస్థానం ఈవో రమాదేవి,డిఆర్ఓ అశోక్ చక్రవర్తి ,ఆర్డిఓ రత్న కళ్యాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

కొత్తపల్లి, మార్చి 18 (మనం న్యూస్): విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని కరీంనగర్ అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శెడ్ గ్రామంలో ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నిర్వహించిన ప్రత్యేక జాతీయ స్థాయి శిబిరానికి ఆయనముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడం వల్ల వ్యక్తిగత వికాసానికి దోహద పడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సారార్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, దుర్శేడ్ గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఎంపిటిసి సభ్యులు రాజ్యలక్ష్మి, నల్లగుంటపల్లి సర్పంచ్ వడ్లూరి సంతోషకిరణ్, అధికారులు డి.డి నాయుడు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పంటల బీమా అందించాలి

ఇల్లందకుంట, మార్చి 18 (మనం న్యూస్): ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పంటల బీమా అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు ఎక్కేటి సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండలంలో వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే చివరి దశలో కురిసిన వర్షాలు అన్నదాతకు తీవ్ర ఆవేద నను మిగిల్చాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు బీమా అందిస్తున్న మాదిరిగానే పంట బీమా చేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు నష్టపోయే వరి మొక్కజొన్న పంట రైతులకు సీడు ఇచ్చే సీడు కంపెనీ యజమాన్యాలు రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

అద్భుత కట్టడం శ్రీ కొండలమ్మ ఆలయం

- జాతర సమయంలోనే పాముల రూపంలో అమ్మవార్ల దర్శనం..

- భారీగా భక్తుల దర్శనాలు

గార్ల, మార్చి 18 (మనం న్యూస్) : కాకతీయుల కట్టడాలలో ఒక అద్భుత కట్టడం శ్రీ కొండలమ్మ ఆలయ నిర్మాణం. ఎక్కువుగా ఆలయంల్లో భగవంతుడు విగ్రహరూపంలో దర్శనమిస్తుంటారు. కానీ ఇక్కడ మాత్రం పాముల సర్పాల రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. ప్రతి యేటా ఉగాది పర్వదినాన ఇక్కడి ఆలయంలో.. పాముల రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న కొండలమ్మ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామం శివారులో ఈ కొండలమ్మ ఆలయం ఉంది. కాకతీయుల కాలం నాటి అద్భుత కట్టడం శ్రీ కొండలమ్మ ఆలయం. ఈ ఏడాది అమ్మవారి జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ నెల 20 నుండి 23 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఆలయం కూడా వేయి స్తంభాల గుడిని పోలి ఉంటుంది. కాకతీయుల కాలంలో ఈ ప్రాంతంలో ముగ్గురు అక్కాచెల్లెల్ల పేరుతో కొండలమ్మ చెరువు, గారమ్మ చెరువు, బాయమ్మ చెరువు అనే మూడు చెరువులతో పాటు పినిరెడ్డి గూడెంలో గుడిని నిర్మించారట..ఈ గుడిలోనే కొండలమ్మ అమ్మవారిని ప్రతిష్టించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా ఇక్కడ జాతర ఘనంగా నిర్వహిస్తుంటారు. జాతర ప్రారంభం రోజు ఎడ్ల బండ్ల ప్రబలతో గుడి చుట్టు ప్రదర్శనలు చేస్తారు. ఉగాది రోజున ముగ్గురు అమ్మవార్లు మూడు పాముల రూపంలో దర్శనమిస్తారని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఎప్పటిలానే ఈ సారి కూడా అమ్మవారు పాముల రూపంలో భక్తులకు దర్శనమించనున్నారు.. అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తమకు మంచి జరగాలని ముడుపులు కడతారు. కోరికలు నెరవేరిన భక్తులు ముడుపులను విప్పి మొక్కులను చెల్లిస్తారు. ఈ జాతరలో మహబూబాబాద్, ఇల్లందు, ఖమ్మం, బయ్యారం, డోర్నకల్, కామేపల్లి, కారేపల్లి ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కేవలం జాతర సమయంలో మాత్రమే అమ్మవారి రూపంలో పాములు భక్తులకు కనిపించి తిరిగి ఎక్కడికి వేళతాయో ఎవరికీ తెలియదంటున్నారు భక్తులు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు విద్యార్థులు కలిసి భోజనం చేయాలి

ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ నిర్వహణ కోసం చర్యలు తీసుకుంటాం

జిల్లా స్థాయి ఎస్సీ /ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

జనగామ, మార్చి 18, మనం ప్రతినిధి ... జిల్లాలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డిసిపి సీతారాం, సంబంధిత అధికారులు, మెంబర్స్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు డాక్టర్ రాజమౌళి, టి వెంకటస్వామి, సత్యనారాయణ, రాగల్ల ఉపేందర్ తదితరులు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్స్ అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కషి చేస్తుందన్నారు జిల్లాలో వారికి సంబంధించిన భూసమస్యలు, విద్యా, సమస్యలు ఎస్సీ/ఎస్సీ కేసుల నష్టపరిహార విషయాలలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గహాలలో మెనూ ప్రకారం భోజనాలు సిద్ధం చేయాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, పిల్లలతో కలిసి భోజనం చేయాలన్నారు, బెస్ట్ అవైలబుల్ స్కీం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లలో సీట్లు పెంచుటకు, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తామని అన్నారు ప్రతి మూడు నెలలకు ఒకసారి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్ డే నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కొర్నియేలేస్, పిపి రమేశ్, డీఈవో కే రాము, డిసిఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, ఏసిపి లు దేవేందర్ రెడ్డి, రవిచందర్, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేపర్ లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని..

-కలెక్టరేట్ ఎదుట బిజెపి శ్రేణుల ఆందోళన - జిల్లా అధ్యక్షుడితో సహా బిజెపి శ్రేణుల అరెస్ట్

కరీంనగర్, మార్చి 18 (మనం న్యూస్: టి ఎస్ పి ఎస్ సి పేపర్ల లీక్ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కలెక్టరేట్ వద్ద శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డితో సహా బిజెపి శ్రేణులు అందరినీ అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకుపై శాంతియుతంగా ఆందోళన చేపడుతుంటే అక్రమంగా బిజెపి శ్రేణులు అందరినీ అరెస్టుచేయడం అప్రజాస్వామికమన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం నిరంతృత్వ నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ముఖ్యంగాతెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 8 ఏళ్ల తర్వాత కెసిఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి, పేపర్ లీకులు జరిగిందని సిగ్గు లేకుండాపరీక్షలను రద్దుచేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వానికి నిరుద్యోగుల బాధ, అవస్థలు పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటినుండి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన విమర్శించారు. కనీసం 2018 వ సంవత్సర ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ కూడా నిలుపుకోలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా టిఎస్పిఎస్సి లో 33 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగుల కోసం రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగాల మీద ఆశతో ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో వేల రూపాయలు వెచ్చించి, శిక్షణ తీసుకొని రేయింబవళ్లు చదువుకోవడానికి అనేక కష్టనష్టాలు పడిన నిరుద్యోగుల శ్రమ పేపర్ లికు వ్యవహారంతో బూడిదల పోసిన పన్నీరులా మారిందని కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల రద్దుతో లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డాయని, అయినా కూడా కెసిఆర్ ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోవడం దారణమన్నారు. ప్రభుత్వం సైలెంట్ గా ఉండడం చూస్తుంటే నిరుద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కుటుంబం కోసం కెసిఆర్ పాలన గాలికి వదిలేశారని , దీనివల్లే రాష్ట్రంలో అనేక సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి కూతురు కవిత అరెస్టు కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మంత్రులు , ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఢిల్లీకి వెళ్లి మకాం వేశారని, టిఎస్పిఎస్సి లీక్ సంఘటనలో లక్షలాదిమంది ఉద్యోగ అభ్యర్థుల జీవితాలు రోడ్డున పడితే ప్రభుత్వ పెద్దలకి ఏ ఒక్కరికి పట్టింపు లేకపోవడం దారుణమన్నారు.తెలంగాణ లో ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్న స్పందించని ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రాన్ని వదిలి దేశ రాజకీయాలు అంటూ డ్రామాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

నిరుద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసు కొని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, నష్టపోయిన నిరుద్యోగులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డి.శంకర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కళ్లెం వాసుదేవ రెడ్డి బత్తుల లక్ష్మీనారాయణ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ఆఫీస్ సెక్రెటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ కటకంలోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొం తల కళ్యాణ్ చంద్ర జానపట్ల స్వామి ఎడమ సత్యనారాయణ రెడ్డి జెల్ల సుధాకర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండ రమణారెడ్డి,కొలగాని శ్రీనివాస్, దురిశెట్టి అనూప్, నాగసముద్రం ప్రవీణ్,జాడిబాల్రెడ్డి, బల్బీ ర్ సింగ్, మాడ గౌతమ్ రెడ్డి, పుప్పాల రఘు, మామిడి చైతన్య, ఆవుదుర్తి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, పాదం శివరాజ్, కడార్ల రతన్,జీడి మల్లేష్, లక్ష్మణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లోకాదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

వికారాబాద్, మార్చి 18, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా స్పెషల్ బ్యాంకు లోకాదాలత్ లో మోమిన్ బ్యాంకు బ్రాంచ్ కి సంబందించిన ఎన్ పి ఏ రుణాలకి సంబందించిన రెండు ప్రీ ల్టిగేషన్ కేసులలో వన్ టైం సెటిల్మెంట్లో రూ.80,000 కు రుణము తీసుకున

నిజామాబాద్

ఘనంగా నూడా చైర్మన్ జన్మదిన వేడుకలు

- నుడా చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ అధ్యక్షులు

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 18, (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమం నుంచి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమ పోరాటం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన చామకూర ప్రభాకర్ రెడ్డికి తన నూడా కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. శనివారం నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నూ డా చైర్మన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, నూడ అడ్వైజర్లు పుష్పగుచ్చని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు నూడా డైరెక్టర్లు, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్ఈఆర్‌పి ఉద్యోగులకు తీపి కబుర్లు

బీమ్‌గల్, మార్చి 18, (మనం న్యూస్): గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని నేతనాలతో నామ మాత్రపు ఉద్యోగ భద్రతతో పనిచేస్తున్న సర్వ్ ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది కానుకగా తీపి కబురు చెప్పినందుకు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గత సంవత్సరం అసెంబ్లీలో మార్చి 15 న ప్రకటించిన ప్రకారం సరిపోద్యోగులకు పే స్కేల్ వర్తింపజేస్తూ జీవో నెంబర్ 11 ను ఈరోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఈ ఆర్ పి ఉద్యోగ సంఘాల స్టేట్ జేఏసీ నాయకులు కుంట గంగాధర్ రెడ్డి నరసయ్య సుదర్శన్ సుభాష్ జానయ్య వెంకట్ సురేఖలు ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ ఎస్ ఈ ఆర్ పి ఉద్యోగులు లాంచనంగా పాలాభిషేకం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున పాలాభిషేకం కార్యక్రమాలు జరపడంతో పాటు మంత్రులకు ప్రత్యేకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయనున్నట్టు ఎస్ ఈ ఆర్ పి. ఉద్యోగ సంఘాల స్టేట్ జేఏసీ నాయకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, సీనియర్ సిసి పురాస్తు నరేష్, సీసీలు రఘు, భాస్కర్, సిబ్బంది ముత్యం, ప్రసాద్ , మహిళలు పాల్గొన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

ధాత్రి టౌన్ షిప్ వేలం ప్రక్రియ ముగింపు

- ప్లాట్లు దక్కించుకునేందుకు పోటీ పడిన బిడ్డర్లు

నిజామాబాద్, కలెక్టరేట్ మార్చి 18 : (మనం న్యూస్): నిజామాబాద్ నగరానికి ఆనుకుని మల్లారం వద్ద ప్రభుత్వపరంగా నెలకొల్పిన ధాత్రి టౌన్ షిప్ లో ప్లాట్ల విక్రయాల కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో రెండవ విడతగా నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియ శనివారం సాయంత్రం నాటితో ముగిసింది. మొదటి రెండు రోజులు 100 ప్లాట్లకు సంబంధించిన వేలం ప్రక్రియ కొనసాగగా, శనివారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నేతృత్వంలో మిగతా 50 ప్లాట్లకు ఓపెన్ ఆక్షన్ నిర్వహించారు. టీఎస్ఐఐసి ఆధ్వర్యంలో ధాత్రి టౌన్ షిప్ లో సుమారు పది కోట్ల రూపాయలు వెచ్చిస్తూ విశాలమైన రోడ్లు, విద్యుత్, నీటి వసతి, డ్రైనేజీలు, ఎస్.టీ.పీ వంటి సౌకర్యాలను కల్పించనుండడంతో ఔత్సాహికులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. డీటీసీపీ అప్రూవ్డ్ లేఔట్ కలిగిన వెంచర్ కావడం, ఎలాంటి చిక్కులు లేకుండా ప్రభుత్వమే ప్లాటింగ్ చేయడం, నిజామాబాద్ నగరానికి చేరువలో ఉండడంతో తమకు నచ్చిన ప్లాట్లను కొనుగోలు చేసేందుకు పలువురు బిడ్డర్లు ఆసక్తి కనబరిచారు. ప్రభుత్వం చదరపు గజానికి ప్రారంభ ధర ఆరు వేల రూపాయలుగా నిర్ణయించగా, పోటాపోటీగా అంతకంటే ఎక్కువ ధర పాడి వేలంలో ప్లాట్లు దక్కించుకున్నారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, బిడ్డర్ల నుండి ఈ.ఎం.డీ ధరావత్తు పది వేల రూపాయల డీ.డీ ని స్వీకరిస్తూ, టోకెన్లు, దరఖాస్తు ఫారాలు అందించారు. ఒక్కో ప్లాట్ వారీగా అధికారులు నిబంధనలను అనుసరిస్తూ వేలం ప్రక్రియను నిర్వహించారు. అధిక ధర పాడిన వారికి ప్లాట్ ఖరారైనట్లు ప్రకటిస్తూ కేటాయింపు లేఖలు అందజేశారు. వారం వ్యవధిలో 33శాతం మొత్తాన్ని, 45 రోజుల్లో మరో 33 శాతం రుసుమును, 90 రోజుల్లో మిగతా మొత్తాన్ని చెల్లించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ముందుగా ప్రకటించిన మేరకు ధాత్రి టౌన్ షిప్ లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి స్పష్టమైన భరోసా కల్పించారు. వేలంలో పాల్గొని ప్లాట్లు దక్కించుకున్న వారికి అభినందనలు తెలిపారు. ధాత్రి టౌన్ షిప్ ను అన్ని అధునాతన వసతులు సమకూరుస్తూ, మోడల్ లేఔట్ తో కూడిన గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. వేలం ప్రక్రియలో టీఎస్ఐఐసి జిల్లా మేనేజర్ దినేష్, తహసీల్దార్లు సుదర్శన్, అనిల్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్లు రషీద్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీకి నిధులు మంజూరు

- మంత్రి వేములకు కృతజ్ఞతలు చేసిన గ్రామ ప్రజలు

భీంగల్ మార్చ్ 18: (మనంన్యూస్) శనివారం భీంగల్ మండలంలోని గోనుగోప్పుల గ్రామంలో మహిళా సంఘ భవనం ప్రహరీ గోడకు ఐదు లక్షల రూపాయలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగింది. మంజూరు కాపీని మహిళా సంఘాలకు అందజేశారు గోనుగుప్పుల గ్రామ మహిళ సంఘాలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి రుణపడి ఉంటామని మరియు మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చౌటుపల్లి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మండల అధ్యక్షుడు దొనకంటి నరసయ్య, గ్రామ సర్పంచ్ రాగి అనసూయ, జిల్లా కోఆప్షన్ మోహిజ్ ,సొసైటీ చైర్మన్ శివ సారీ నరసయ్య, రైతు సమన్వయ అధ్యక్షుడు శర్మ నాయక్, ఐకెపి సీసీ సీనియర్ పురస్తు నరేష్ ,సిబ్బంది మరియు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగుతున్న ఇంటర్ పరీక్షలు

మిరుదొడ్డి, మార్చి 18, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం జరిగిన పరీక్షకు 260 మంది జనరల్ విద్యార్థులకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో 56 మందికి 56 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- నర్సరీలు, మన ఊరు - మన బడి పనుల పరిశీలన
- ఉపాధి హామీ కూలీలతో వేతనాల గిట్టుబాటుపై ఆరా
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ కలెక్టరేట్, మార్చి 18, (మనం న్యూస్): హరితహారం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నవీపేట మండలంలోని అభంగపట్నం, అబ్బాపూర్ గ్రామాలలో జీ.పీల ఆధ్వర్యంలో నెలకొల్పిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. నవీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం స్కూళ్లలో మన ఊరు-మన బడి పనులను తనిఖీ చేశారు. అభంగపట్నం వద్ద ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను పలకరించిన జిల్లా పాలనాధికారి, వారికి రోజువారీగా సగటున ఏ మేరకు వేతనం సమకూరుతోందని ఆరా తీశారు. నర్స రీలను క్షేత్రస్థాయిలో సందర్శించిన సందర్భంగా వివిధ రకాల మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. విత్తనాలు ఎక్కడి నుంచి సేకరించారు, మొలకెత్తిన మొక్కల శాతం ఎంత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. హరిత హారం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టేందుకు మరో రెండు నెలల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున నిర్ణీత గడువు లోపు మొక్కలు అందించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని నర్సరీల నిర్వాహకులను ఆదేశించారు. నర్సరీల నిర్వహణను నిశితంగా పర్యవేక్షించాలని మండల అధికారులకు సూచించారు. మొలకెత్తని విత్తనాల స్థానంలో ఇతర మొక్కలు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటినుండే అన్ని విధాలుగా సన్నద్ధం కావాలన్నారు. ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్, హాజరవుతున్న కూలీల సంఖ్య, చేపడుతున్న పనులవివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధిగా పనులను గురిస్తూ, పెద్ద ఎత్తున కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్ఠల్ రావు తో కలిసి నవీపేటలోని పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు-మన బడి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. నాణ్యతతో పనులు జరిపిస్తూ, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. పూర్తయిన పనులకు వెంటది వెంట ఎఫ్.టీ.ఓ జెనరేట్ చేసి, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ చందర్, డీ ఈ ఓ దుర్గాప్రసాద్, ఎంపీడీఓ సాజిద్ అలీ, తహసీల్దార్ వీర్ సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బీజేపీ అసలు కుట్ర బయటపడింది

- నీచమైన రాజకీయ నిజాలు వెలుగులోకి
- వారి అనుచరులే వాహనంపై దాడి
- నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- శబాష్ జిల్లా పోలీస్ అని మెచ్చుకుంటన్న జిల్లా ప్రజలు

నిజామాబాద్ ప్రతినిధి మార్చి 18 (మనం న్యూస్): ఈ నెల 10న బిజెపి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మీసాల చంద్రయ్య పదాధికారుల సమావేశంలో పాల్గొని తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా డిచ్ పల్లి మండలం మాధవనగర్ వద్ద చంద్రయ్య కారుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఇన్నోవా కారు వెనుక అద్దాలు ధ్వంసం అయింది. కారులో ఉన్న చంద్రయ్యకు ఎలాంటి గాయాలు తగలలేదనీ స్వయానా చంద్రయానే రూరల్ పోలీసులకు తెలియజేశారు. ఈ ఘటనపై పోలీసులకు బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. అదే రోజు కేసు నమోదు చేసుకున్న డిచ్పల్లి పోలీసులు పురోగతి సాధించడంలో నిమగ్నం అయిపోయారు. వాహనంపై ఎవరు దాడి జరిపారు...? ఎందుకు జరిగింది....? జరగడానికి కారణాలు ఏమిటి...? వాహనంపై దాడి జరిగిందో..లేదో..? అని కొంత దూరం వరకు నిఘా లో కచ్చితంగా నిజాలు బయటపడతాయని ఆలోచనతో పోలీసులు ఇరువైపులా ఉన్న సిసి పుట్టేజిల్లాలో శూన్యంగా పరిశీలించారు. దీంతో బిజెపి పార్టీ అసలు కుట్ర బయటపడింది. బిజెపి పార్టీ జిల్లా ఇంచార్జ్ నాయకులపై వారి కార్యకర్తలే దాడులు చేస్తారు.... వారే పోలీసులకు ఫిర్యాదు చేస్తారు... ఇదే బిజెపి అసలు కుట్రపూరితమైన రాజకీయమని జిల్లా బిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నట్లు తెలుస్తుంది. పోలీసులు వారి శైలిలో విచారణ చేపడితే అసలు రంగు బయటపడిందనీ నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ట్విస్ట్ ఏంటంటే.. ఈ రాళ్ల దాడిని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీకి చెందిన నాయకులే ఈ దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. పోలీసుల విచారణలో నమ్మలేని నిజాలు వెలుగులోకి వచ్చాయి. బిజెపి జిల్లా ఇన్చార్జి మీసాల చంద్రయ్య కారుపై దాడికి పాల్పడ్డ నలుగురు బిజెపి పార్టీకే చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. అందులో ఆ పార్టీకే చెందిన ఓ ఫైర్ బ్రాండ్ గా చెప్పుకునే కీలక నేత అనుచరుడిగా ఉన్నట్లుగా సమాచారం. ఈ ఘటనపై డిచ్పల్లి పోలీసులను అడగగా.... దాట వేస్తున్నప్పటికి.... అధికార పార్టీకి చెందిన నేతలు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీ వారే వారి మధ్య అంతర్గత కలహాలతో... దాడులు చేసుకుంటూ... బీఆరెస్ మీద వేయటాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు. దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు బిఆరెస్ నాయకులు. మరోవైపు బిజెపి నాయకులకు ఈ విషయం మింగుడు పడని అంశంగా మారింది. మొదట అధికార పార్టీ నేతలే చేశారంటూ ఆరోపణలు చేసిన వారు ఇప్పుడు ముక్కున వేలేసుకుంటున్నారు. జిల్లాలోని ఆ కీలక నేత అనుచరులే... వారి పార్టీ నేతలపై దాడులకు పాల్పడటం జిల్లా బీజేపీ పొలిటికల్ స్ట్రీట్ లో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నాయకులు చేస్తున్న పాదయాత్ర గాని బహిరంగ సభలు గాని బి ఆర్ఎస్ నాయకులే దాడులు, రాళ్ల వర్షాలు కురిపిస్తున్నారని పలుమార్లు బహిరంగ ప్రకటన చేశారు. నిజామాబాద్ జిల్లాలో బిజెపి పార్టీ నాయకులపై బిఆర్ఎస్ పార్టీ అధికార అండదండలతో కిరాయి గుండాలతో మాపై దాడులు చేస్తున్నారని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాధవ్ నగర్ లో బిజెపి జిల్లా ఇంచార్జ్ ఇన్నోవా కారుపై దాడి నిజాలు బయటపడడంతో జిల్లా పోలీసు యంత్రాంగం మరో కోణంలో రంగంలోకి దిగి గతంలో కూడా నిజామాబాద్ ఎంపీ అరవింద్ పై దాడి జరిగిందని ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కేసులో కూడా అసలు సిసలైన నేరస్థులను కచ్చితంగా అదుపులోకి తీసుకున్నందుకు రహస్యంగా పోలీసు నిఘా యంత్రాంగం శూన్యంగా పరిశీలన కొనసాగుతుందని విశ్వసనీయ సమాచారం. బిజెపి పార్టీ ఇలాంటి కుట్రలకు పాల్పడుతుందని అసలు రంగు బయటపడటంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలలో చర్చలు కొనసాగుతున్నాయి. అసలు పోలీస్ లు తలుచుకుంటే ఎంతటి కేసులైన చేదించడం జరుగుతుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద బిజెపి కుట్రను బయటపెట్టినందుకు జిల్లా పోలీస్ శాఖ అధికారులకు శభాష్ జిల్లా పోలీసు అని పొగడ్తలతో ముంచేస్తున్నారు.

సర్వం కోల్పోయాం

- మృతి చెందిన విద్యార్థి తల్లి ఆవేదన
- మా కుటుంబాన్ని ఆదుకోండి
- ముందు మా భర్త చనిపోయాడు.. అసరాగా నిలుస్తున్న కొడుకును కోల్పోయాను
- ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకుంటున్నాం
- బాధితురాలు సహియా బేగం

నిజామాబాద్, మార్చి 18, (మనం న్యూస్): తన కొడుకు మృతి చెంది దాదాపు రెండు మాసాలు గడుస్తుందని, ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు గాని ఆర్థికంగా ఏ ఒక్కరు ఆదుకోలేదని మృతిచెందిన విద్యార్థి తల్లి సఫియా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో అనుమానస్పంద నంగా విద్యార్థి ఆయన నా కొడుకు షేక్ సోఫియాన్ మృతి చెందాడని మైనార్టీ గురుకుల పాఠశాల సంబంధిత అధికారులు మీడియా సమక్షంలో సూచించిన విషయం తెలిసిందెన్ని ఆమె అన్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్దిపూర్ శివారులోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిందని, ఈ ఘర్షణలో నా కొడుకు మృతి చెంది ఇప్పటివరకు దాదాపు రెండు మాసాలు పూర్తి కావాల్సి వస్తుందని మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన ఘర్షణ ఏ విధంగా జరిగిందో మాకు ఇప్పటివరకు అనుమాన స్పదంగానే ఉందని ఆమె అన్నారు. నా కొడుకు పుట్టిన ఐదు సంవత్సరాలకే నా భర్త అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగిందని ఆమె తెలియ జేశారు. ఎంతో కష్టపడి నా కొడుకును ఉన్నత అభ్యాసం చదివించాలనే ఉద్దేశంతో మైనార్టీ గురుకుల పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. మా కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడన్న ధీమతో ఉన్న మాకు విద్యార్థుల ఘర్షణ మా కుటుంబానికి చీకటిగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాకు భర్త లేడని చీకటి బతుకులో బ్రతుకుతున్న నాకు ఒక వెలుగును నింపే కొడుకు ఉన్నాడని ఎంతో ధైర్యంగా ఉంటే ఈ విద్యార్థుల మధ్య జరిగిన గొడవ చివరికి మా జీవితంలో అంధకారానికి నెట్టేసిందని ఆమె అన్నారు. ఇప్పటికైనా సర్వం కోల్పోయి చీకటి బతుకులో బతుకుతున్నా మా కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయంతో పాటు ఉద్యోగ ఉపాధి కల్పించాలని విలేకరుల ద్వారా విన్నవించుకుంటున్నాను.

మా కుటుంబానికి సహాయ సహకారాలు గాని ఆర్థికంగా ఆదుకు నేందుకు మాకు ఎవరు లేరని ఆమె అన్నారు. మా కుటుంబానికి ఆదుకునేందుకు ప్రభు త్వంతో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గాని, నగర ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా గాని, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కూతురైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నైనా ఆదుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాము. మా కుటుంబానికి ఆదుకొ లేని ఎడల ఒకవైపు వితంతురాలు మరోవైపు మా కొడుకును కోల్పోయిన నాకు చీకటి బతుకే మిగులుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఎంపీ

- సొంత పార్టీ నేతపై హత్యకు విఫల యత్నం

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 18, (మనం న్యూస్): తనపై కేంద్రానికి ఇస్తున్న నివేదిక అంశాన్ని జీర్ణించుకోలేక.. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి తన ప్రదాన అనుచరులు పవన్ పట్టేవార్, శివ కుమార్ మరియు తన వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ మనీష్ పటేల్ లతో నిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జ్ మీసాల చంద్రయ్యపై మాధవనగర్ రైల్వే గేట్ సమీపంలో రాళ్ల దాడి చేయించి హత్యకు కుట్ర పన్నాడు. జిల్లాలో బిజెపి పార్టీ నీచమైన రాజకీయాలకు పాల్పడుతుందని, కుట్ర రాజకీయం చేసేందుకు ప్రత్యేకంగా ఎంపీ అరవింద్ ఇలాంటి ఎత్తుగడలు వేసి కేంద్రంలోని బిజెపి పార్టీకి చెందిన ముఖ్య నాయకుల వద్ద తన మార్కును సంపాదించుకున్నందుకు కుట్ర పన్నుతు న్నా డని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆరోపిస్తున్నారు. ఎంపీ అరవింద్ గతంలో కూడా ఆర్మూర్ నియో జకవర్గంలో పర్యటిస్తుంటే జిల్లా పోలీస్ కమిషనర్ నాగరాజు ప్రత్యేకంగా మీరు జిల్లాలో పర్యటన చేస్తే మీపై వస్తున్న పసుపు రైతులు ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని ఈ పర్యటన రద్దు చేసుకోవాలని సూచించినప్పటికీ పోలీస్ అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా ఎంపీ అరవింద్ ఆర్మూర్ నియో జకవర్గం లో పర్యటించిన విషయం తెలిసిందే. దీంతో ఎంపీ అరవింద్‌పై అగ్రహంతో ఉన్న పసుపు రైతులు దాడి చేస్తే టిఆర్ఎస్ నాయకులు, గుండెలు దాడి చేశారని ఎంపీ అరవింద్ ఆరోపణ చేయ డం జరిగింది. నిజామాబాద్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ చంద్రయ్య పై బిజెపి నాయకులే దాడి చేయిం చారని అసలు సిసలైన కుట్ర బయటపడటంతో ఒకవైపు టిఆర్ఎస్ నాయకులకు మరో వైపు పోలీస్ వర్గాలకు అనుమానాలు వ్యక్తవుతున్నాయి. దాడులపై విచారణ కొనసాగించినట్లు ఆర్మూర్ నియోజక వర్గంలో దాడులపై కూడా శూన్యంగా పోలీస్ శాఖ విచారణ కొనసాగుతుందని విశ్వసనీయ సమాచారం.

హరితహారానికి మొక్కలను సిద్ధం చేసి ఉంచాలి

- డిఆర్‌డిఓ గోపాల్‌రావు

దౌల్తాబాద్, మార్చి 18, మనం న్యూస్ః వచ్చే హరితహారం సీజన్‌కు సరిపడా మొక్కలను నర్సరీలలో సిద్ధం చేసి ఉంచాలని డిఆర్‌డిఓ గోపాల్‌రావు సూచించారు. మండల పరిధిలోని గొడుగుపల్లి, లింగాయిపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల నర్సరీలను ఆయన శనివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచ్చే హరితహారం సీజన్‌కు సరిపడా మొక్కలను నర్సరీలలో సిద్ధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ ఎండా కాలంలో మొక్కలు ఎండి పోకుండా మొక్కలకు పాదులు చేసి నీరు పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేష్‌కుమార్, ఎంపిఓ సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఏపిఓ రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట

ఇంటి వద్దకే భద్రాద్రి రాములోరి కళ్యాణ తలంబ్రాలు

- వెల్లడించిన పోస్టల్ శాఖ

కొమురవెల్లి, మార్చి 18, మనం న్యూస్: భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను నేరుగా పోస్ట్ ద్వారా ఇంటి వద్దకే అందించనున్నట్లు తపాలాశాఖ జనగాం పోస్టల్ వెస్ట్ సబ్ డివిజన్ మూల రమాదేవి తెలిపారు. అర్చన, కళ్యాణ తలంబ్రాలు రూ.450లు, ముత్యాల తలంబ్రాలు రూ.150లకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటి వద్దకే పంపిస్తామన్నారు. మార్చ్ 28వ తేదీలోగా ప్రజలందరూ సమీపంలోని తపాలా కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

కన్నుల పండువగా దేవతావిగ్రహాల ప్రతిష్టా మహోత్సవాలు

కొండపాక, మార్చి 18, మనం న్యూస్: కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న దేవతా విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం పరమేశ్వ, సంతాన నాగేంద్ర స్వామి సమేత నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించారు. వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహాచండీ యాగం జరిపారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి తదితరులు ప్రముఖులు పాల్గొని పూజలు నిర్వహించారు. మహాచండీ యాగానికి హాజరైన 60 మంది దంపతులు మహా చండీయాగంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్, సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మండల పార్టీ అధ్యక్షులు కుమార్, నాచారం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, సర్పంచ్‌లు బచ్చలి మహిపాల్, కోల శ్రీనివాస్, నాయకులు తూము శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్, చంద్రం, కానుగుల కరుణాకర్, మల్లేశం, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహ దాతగా ఏకానందం

చేర్యాల, మార్చి 18, మనం న్యూస్: చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత దేవాలయానికి ఉల్లెంగుల సేవా ట్రస్టు ముందుకు వచ్చింది. సేవా ట్రస్టు చైర్మన్ ఉల్లెంగుల పద్మ ఏకానందం దంపతులు దుర్గామాత విగ్రహ దాతగా ముందుకు వచ్చారు. వెండికిరీట సహిత దాతగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకునూరు గ్రామస్తులు అన్ని కుల సంఘాల చేతుల మీదుగా వితరణ చేయడానికి ఒప్పుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మాజీ ఎంపిటిసి తాటికొండ వేణు, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పుప్పాల మహేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు తాటికొండ సదానందం, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ముచ్చాల వంశీ, సిద్దిపేట వారియర్స్ మల్లమారి నవీన్ కుమార్, మంతపురి సత్తయ్య, రణం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశపరీక్ష దరఖాస్తు గడువు పెంపు

మిరుదొడ్డి, మార్చి 18, మనం న

విశాఖ వన్డేకు వరుణుడి ముప్పు..



విశాఖపట్నం: భారత్-ఆస్ట్రేలియా మధ్య జరగనున్న రెండో వన్డేకు వర్షం ముప్పు పొంచి ఉంది. అయితే భారత్, ఆసీస్ మధ్య మ్యాచ్ సవ్యంగా జరగడంపై సందిగ్ధత నెలకొంది. మ్యాచ్ జరిగేరోజు ఆదివారం వర్షం పడే అవకాశాలుండడంతో అటు నిర్వహకులు, ఇటు అభిమానుల్లో ఆందోళన నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లో ఉప్పుడు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరిగినా అభిమానుల్లో ఉండే ఉత్సాహమే మరో లెవెల్ లో ఉంటుంది. హైదరాబాద్ లో రెగ్యులర్ గా జరుగుతున్నా.. ఏపీలో మాత్రం రొటేషన్ ప్రకారం మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చేందుకు ఏడాదికంటే ఎక్కువ సమయమే పడుతూ ఉంటుంది. విశాఖలో దాదాపు మూడేళ్ల తర్వాత వన్డే మ్యాచ్‌కు సాగరతీరం వేదిక కాబోతుంది. ఇప్పటికే టిక్కెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. భారత్, ఆసీస్ వన్డే సమరం కోసం విశాఖ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అటు స్టేడియంలో ఏర్పాట్లు కూడా పూర్తయి పోయాయి. అయితే తాజాగా వారికి నిరాశా కలిగించే వార్త కూడా బయటకు వచ్చింది. ఆదివారం విశాఖ వన్డేకు వర్షం అడ్డంకిగా నిలిచే అవకాశముంది. ఉపరితలద్రోణి కారణంగా రెండురోజులుగా పలు చోట్లు వర్షాలు కురుస్తున్నాయి. విశాకలో ఆదివారం వర్షం పడే అవకాశముండడంతో మ్యాచ్ జరగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకూ కూడా వర్షం కురిసే అవకాశాలు 80శాతం వరకూ ఉన్నాయి. ఏకధాటిగా వర్షం పడిన అవకాశాలు లేవని మాత్రం తెలుస్తోంది. దీని ప్రకారం చూస్తే మ్యాచ్ ఓవర్లను కుదించే పరిస్థితి రావొచ్చు.. అయితే వర్షం పడినా అత్యాధునికా డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో తక్కువ సమయంలోనే గ్రౌండ్ ను సిద్ధం చేస్తామని క్యూరేటర్ చెబుతున్నారు. మరోవైపు మూడేళ్ల తర్వాత జరుగుతున్న వన్డేకు వరుణుడు అడ్డుపడకూడదని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. విశాఖలో ఇప్పటి వరకూ ఇక్కడ జరిగిన 9 వన్డేల్లో వర్షంతో ఒకసారి మాత్రమే మ్యాచ్ రద్దయింది. ఒకవేళ వర్షం అంతరాయం కలిగించినా కనీసం టీ20 తరహా మ్యాచ్ అయినా జరగాలని క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

కొన్ని మార్పులు చేస్తే.. వన్డే క్రికెట్‌కు జీవం వస్తుంది

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్

న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌ది ప్రత్యేక స్థానం. ఆ తర్వాత వన్డేలను విపరీతంగా అభిమానులు వీక్షించేవారు. టీ20లు ఎప్పుడైతే వచ్చాయో.. వన్డే ప్రాభవం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. వన్డే ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలు మినహా ద్వైపాక్షిక సిరీసుల్లో ఈ ఫార్మాట్ మ్యాచ్‌లకు చోటు దక్కడం కూడా గగనంగా మారింది. దీంతో వన్డేలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఐసీసీ, క్రికెట్ బోర్డులపై ఉందనేది కాదనలేని సత్యం. ఈ ఫార్మాట్‌పై అభిమానుల్లో ఆసక్తి పెరగాలంటే కచ్చితంగా కీలక మార్పులు చేయాలని మాజీ క్రికెటర్లు ఘంటాపథంగా చెప్పారు. ఇప్పుడున్న 50 ఓవర్ల ఫార్మాట్‌ను 40కు కుదించాలని టీమ్‌ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కీలక సూచన చేశాడు. తాజాగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా రవిశాస్త్రి అభిప్రాయానికి మద్దతు పలికాడు. వన్డే మ్యాచ్‌లు బోర్ కొడుతున్నాయని చెప్పిన సచిన్.. ఆసక్తి పెంచడానికి పలు కీలక సూచనలనూ అందించాడు. ''గత కొన్నేళ్లుగా వన్డే క్రికెట్ ఫార్మాట్‌లో ఎలాంటి మార్పులు లేవు. తప్పకుండా కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఇప్పుడున్న ప్రకారం రెండు కొత్త బంతులను ఇవ్వడం వల్ల బ్యాటర్లకు అనుకూలంగా మారిపోయింది. గతంలో మాదిరిగా రివర్స్ స్వింగ్ చేసే అవకాశం బౌలర్లకు లభించడంలేదు. దాంతో 15వ ఓవర్ నుంచి 40వ ఓవర్ వరకు మ్యాచ్ బోర్ కొడుతోంది. అందుకే టెస్టు తరహాలో 50 ఓవర్ల క్రికెట్‌నూ రెండు ఇన్నింగ్స్‌లుగా విడదీసి ఆడించాలి. అప్పుడు మ్యాచ్ రసవత్తరంగా మారడంతో పాటు వాణిజ్యపరంగానూ కలిసొస్తుంది. టాస్, మంచు ప్రభావం, పిచ్ పరిస్థితులు ఇరు జట్లకూ అనుకూలంగా ఉండాలి'' అని సచిన్ తెలిపాడు.

కేకేఆర్‌కు వరుస షాక్‌లు..

టోర్నీ నుంచి కీలక ప్లేయర్స్ ఔట్

న్యూఢిల్లీ: ఇంకో పదిరోజుల్లో ఐపీఎల్-16 సీజన్ మొదలుకాబోతున్న నేపథ్యంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు వరుస షాకులు తాకుతున్నాయి. ఇదివరకే ఆ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వెన్నునొప్పి గాయం కారణంగా వచ్చే సీజన్‌లో ఆడేది అనుమానంగానే ఉండగా తాజాగా ఆ జట్టు స్టార్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్‌తో పాటు మరో బంగ్లా ప్లేయర్ లిటన్ దాస్ కూడా ఈ సీజన్‌లో పలు మ్యాచ్‌లకు దూరం కానున్నారు. కేకేఆర్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ బంగ్లా ప్లేయర్లకు ఆ దేశ క్రికెట్ బోర్డు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెష్ ఇవ్వలేదు.. ప్రస్తుతం బంగ్లాదేశ్.. స్వదేశంలో ఐర్లాండ్ తో జరుగుతున్న సిరీస్ లో ఆడుతోంది. ఐర్లాండ్-బంగ్లాదేశ్ ల మధ్య మూడు వన్డేలు, మూడు టీ20లు, ఒక టెస్టు మ్యాచ్ జరగాల్సి ఉంది. మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్లలో షకిబ్ తో పాటు లిట్ దాస్ కూడా ఉన్నాడు. ఏప్రిల్ 9 నాటికి ఐర్లాండ్-బంగ్లాదేశ్ ల మధ్య సిరీస్ లు ముగిస్తాయి. అప్పటికే ఐపీఎల్ మొదలవుతుంది. ఈ మ్యాచ్ లు ముగిసేదాకా బంగ్లాదేశ్.. షకిబ్, దాస్‌లకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం అనుమానమేనని తెలుస్తోంది.ఇప్పటికే వెన్ను నొప్పి గాయం కారణంగా నడవలేని స్థితిలో ఉన్న శ్రేయాస్ అయ్యర్ ఈ సీజన్ మొత్తానికి దూరమవుతాడని.. లేకుంటే కనీసం ఫస్టాఫ్ వరకైనా దూరం కానున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో అనుభవం ఉన్న షకిబ్ అల్ హసన్ కు సారథ్య పగ్గాలు అప్పజెప్పుతారనే వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు హసన్ కూడా ఈ సీజన్‌లో పలు మ్యాచ్‌లకు దూరం కానున్నాడని తెలియడంతో కేకేఆర్ అభిమానులు షాక్‌లో ఉన్నారు.అయ్యర్‌తో పాటు షకిబ్ కూడా దూరం కావడంతో మరి కేకేఆర్ నెక్ట్స్ కెప్టెన్ ఎవరు..? అనే ప్రశ్నకు ఆ జట్టును వేధిస్తుంది. మూడు రోజుల క్రితం ఆ జట్టు బ్యాటర్ రింకూ సింగ్ ను కేకేఆర్ సారథిగా నియమించనుందనే వార్తలు కూడా వినిపించాయి. ఈ మేరకు కేకేఆర్ తన ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ లో ఓ ప్యాన్ పోస్టుకు రిప్లై ఇస్తూ ఈ విషయాన్ని తెలిపిన కొద్దిసేపటికే మళ్లీ డిలీట్ చేసింది. తాజా పరిణామాలతో కేకేఆర్ అసలు కెప్టెన్‌గా ఎవరుంటారనేది ఆసక్తికరంగా మారింది.

కేఎల్ రాహుల్‌కి... అతియా ప్రత్యేక సందేశం

న్యూఢిల్లీ: టీమ్ ఇండియా స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ భారీ స్కోర్ చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఆయన జీవిత భాగస్వామి అతియా శెట్టి ఇన్‌స్టా వేదికగా రాహుల్‌కు ప్రత్యేకమైన సందేశం పంపింది. తన ఇన్‌స్టా స్టోరీస్‌లో కేఎల్, జడేజా ఫొటోను ఆమె పంచుకుంది. ''నాకు తెలిసిన అత్యంత దృఢమైన వ్యక్తి కేఎల్ రాహుల్'' అని దానికి క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఏడాది జనవరిలో కేఎల్ రాహుల్ తన ప్రియురాలు, నటి అతియా శెట్టి మెడలో మూడు ముళ్లు వేసిన విషయం తెలిసిందే. ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో రాహుల్ ఆటతీరుపై హార్దిక్ పాండ్య సైతం ప్రశంసలు కురిపించాడు. ''ఈ రోజు మా ఆట చూసి గర్వపడుతున్నా. ఎనిమిది నెలలుగా వన్డేలకు దూరంగా ఉన్న జడేజా అద్భుతంగా రాణించాడు. నా బౌలింగ్, బ్యాటింగ్ని నేను ఎంజాయ్ చేశాను. కేఎల్, జడ్డూ బ్యాటింగ్ చేసిన విధానం.. విమర్శకుల నోరు మూయించింది'' అని పాండ్య పేర్కొన్నాడు.కేఎల్ రాహుల్ గత కొంతకాలంగా భారీ స్కోరు సాధించట్లేదు. దీంతో ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడు, నాలుగు టెస్టుల్లో స్థానం కోల్పోయాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కి వచ్చాడు. అయినప్పటికీ తనపై వచ్చిన విమర్శలన్నిటికీ బ్యాట్‌తో సమాధానం చెబుతూ 91 బంతుల్లో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కష్టకాలంలో జడేజా సహకారంతో భారత్‌కు అండగా నిలబడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

రెండో వన్డేకి రోహిత్ శర్మ!

న్యూఢిల్లీ: ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమ్‌ఇండియా 1-0 ఆధిక్యంలో దూసుకెళ్లింది. ముంబయి వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే. కేఎల్ రాహుల్ (75), రవీంద్ర జడేజా (45) భారత్‌ను గెలిపించారు. దీంతో వైజాగ్‌లో జరిగే రెండో వన్డేలోనూ విజయం సాధించి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమ్‌ఇండియా భావిస్తోంది. ఈ క్రమంలో భారత అభిమానులకు శుభవార్త. బావమరిది పెళ్లి కారణంగా తొలి వన్డేకు దూరమైన టీమ్‌ఇండియా సారథి రోహిత్ శర్మ జట్టులో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం. రెండో వన్డేలో కెప్టెన్ రోహిత్ శర్మ ఆడితే తుది జట్టు నుంచి ఎవరిని తప్పిస్తారు..? తొలి మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ సూపర్ ఇన్నింగ్స్‌తో తన స్థానానికి ఢోకా లేకుండా చేసుకున్నాడు. ముంబయిలో విఫలమైన ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్‌లో ఒకరిపై వేటు తప్పదు. సీనియర్ అయిన సూర్యకుమార్‌కు మరో ఛాన్స్ ఇవ్వొచ్చు. దీంతో ఇషాన్‌ను పక్కన పెట్టేయడం ఖాయం. బౌలింగ్ విభాగంలో మార్పులేమీ ఉండకపోవచ్చు. అదనంగా మరొక బ్యాటర్ / స్పిన్నర్‌ను తీసుకోవాలంటే కుల్దీప్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ తీసుకుంటే ఉత్తమం. ఒకవేళ రోహిత్ అందుబాటులోకి రాకపోతే మాత్రం ఇదే జట్టుతో హార్దిక్ కొనసాగుతాడు. అప్పుడు వచ్చిన ఛాన్సును ఇషాన్ సద్వినియోగం చేసుకోకపోతే మరోసారి చోటు దక్కడం కష్టమే. అలాగే సూర్యకుమార్ యాదవ్ కూడా ఫామ్‌లోకి రావాల్సిన అవసరం ఉంది.

ముంబయి ఇండియన్స్‌ని కట్టడి చేసిన యూపీ వారియర్స్

న్యూఢిల్లీ: మహిళల ప్రిమియర్ లీగ్‌లో ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకో వాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ బౌలర్లు రాణించారు. పటిష్ఠమైన ముంబయి జట్టును తక్కువ పరుగులకే కట్టడి చేశారు. టాస్ నెగ్గిన యూపీ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ హీలీ మ్యాథ్యూస్ (35), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (25), వాంగ్ (32) మినహా ఎవరూ రెండంకెల స్కోరు సాధించలేకపోయారు. యాస్తికా భాటియా 7 పరుగులు, నాట్ స్కివెర్ 5, అమేలీ కెర్ 3, అమన్జోత్ కౌర్ 5, హమైరా కాజీ 4, ధారా గుజ్జర్ 3, కలిత 3 (నాటౌట్) నిరాశపరిచారు.

సోఫీ సూపర్ బౌలింగ్

అద్భుతమైన బ్యాటర్లు ఉన్న ముంబయి భారీ స్కోరు సాధించకుండా అడ్డుకోవడంలో యూపీ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ (3/15) కీలక పాత్ర పోషించింది. కీలక వికెట్లను పడగొట్టింది. ఆమెకు తోడుగా రాజేశ్వరి గైక్వాడ్ 2, దీప్తి శర్మ 2, అంజలి శర్వాని ఒక వికెట్ తీశారు. ఇద్దరు బ్యాటర్లు రనౌట్గా వెనుదిరిగారు.

గాయత్రి, ట్రెసా జోడి ఓటమి సంచలనాలకు సెమీస్‌లో ముగింపు..

బర్మింగ్‌హామ్: ప్రతిష్టాతక్మ ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన యువ జంట గాయత్రి పుల్లెల, ట్రెసా జోలీల సంచలన ప్రదర్శన సెమీస్‌లో ముగిసింది. బర్మింగ్‌హామ్‌లో శనివారం జరిగిన సెమీస్ మ్యాచ్‌లో కొరియాకు చెందిన బేక్ నా హా, లీ సో హీ జంట చేతిలో 10-21, 10-21తో ఓటమి పాలయ్యారు.46 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో గాయత్రి, ట్రెసాలు పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. తొలి గేమ్‌లో 0-4తో వెనుకబడిన గాయత్రి జోడి ఆ తర్వాత కాస్త ప్రతిఘటించడంతో 9-13కు తగ్గింది. ఆ తర్వాత అదే టెంపోను కొనసాగించడంలో విఫలమైన ఈ జోడి చివరకు రెండు వరుస గేముల్లో ఓడి సెమీస్లోనే తమ పోరాటాన్ని ముగించారు. ఒకవేళ ఫైనల్ చేరి ఉంటే మాత్రం ఈ ఇద్దరు చరిత్ర సృష్టించేవారు. కానీ ఏం చేస్తాం మంచి చాన్స్ మిస్ అయింది.

రామ్‌చరణ్ ఆ పాత్ర చేసి ఉంటే..: పరుచూరి

మెగాస్టార్ చిరంజీవి నటించిన హిట్ చిత్రం 'వాల్తేరు వీరయ్య'. పగ, ప్రతీకారం నేపథ్యంలో వచ్చిన ఈ కమర్షియల్ సినిమాపై పరుచూరి గోపాలకృష్ణ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మెగా అభిమానులకు ఈ సినిమా ఓ వరం అని ఆయన అన్నారు. కథా కథనం, రవితేజ, చిరంజీవి నటన.. అద్భుతంగా ఉందని చెప్పారు. రవితేజ పోషించిన పాత్రను ఒకవేళ రామ్‌చరణ్ చేసి ఉంటే ఎలా ఉండేదనే విషయాన్నీ ఆయన ప్రస్తావించారు. ''వాల్తేరు వీరయ్య' హిట్ అయ్యిందని తెలిసినప్పుడు ఎంత ఆనందించానో సినిమా చూస్తున్నంత సేపు అంతే సంతోషాన్ని పొందాను. కొన్ని సినిమాలు మనల్ని వెంటాడుతూనే ఉంటాయి. కానీ, ఇది వెంటాడే సినిమా కాదు. మళ్లీ మళ్లీ చూడాలనిపించే సినిమా. దర్శకుడు కథను చక్కగా తెరకెక్కించాడు. క్లైమాక్స్ షాట్‌కు ఆడిటోరియం మొత్తం షాక్ అయిపోయి ఉంటుంది. సినిమా పూర్తయ్యాక వచ్చే సందేశం అందరితో చప్పట్లు కొట్టిస్తుంది. ఇందులో రవితేజ పోషించిన పాత్రను రామ్ చరణ్ చేసి ఉంటే ఎలా ఉంటుందా? అని ఆలోచించాను. రవితేజ పాత్ర చిత్రీకరణ చూశాక.. చరణ్ చేస్తే బాగోదనే నిర్ణయానికి వచ్చా. ఎందుకంటే, తమ్ముడి పాత్రలోచరణ్‌కు అన్యాయం జరిగినట్టు చూపిసే.. చిరంజీవి పాత్రకు మైనస్ మార్కులు పడేవి. ఆ పాత్రకు రవితేజను ఎంపిక చేసుకోవడం బాగుంది. ఆయన అద్భుతంగా నటించాడు. ప్రేక్షకులు సరిగ్గా గమనిస్తే.. ఈ సినిమాలో రవి బాడీ లాంగ్వేజ్ కాస్త భిన్నంగా ఉంటుంది. చిరంజీవి సినిమా కాబట్టి.. మెగా ఆడియన్స్ పల్సు దృష్టిలో ఉంచుకుని ఆయన నటించాడు. చిరంజీవి, రవితేజ.. వాళ్ల అనుబంధం, హీరోయిన్స్‌తో ప్రేమాయణం.. వంటివి మాత్రమే చూపిస్తే సినిమా హిట్లు అయ్యేది కాదు. కథా కథనం బాగుంటే.. సినిమా నిడివి ఎంత ఉన్నా ప్రేక్షకులు కళ్లార్పకుండానే చూస్తారు. అలా చూసినప్పుడు తప్పకుండా ఆ సినిమా హిట్టైనట్టే. అదే ఇక్కడ జరిగింది. తనకు వర్టిగో వ్యాధి ఉందని చెప్పే సన్నివేశాల్లో చిరంజీవి నటన అద్భుతంగా ఉంటుంది. ఆ వ్యాధితో ఆయన ఏమైపోతాడోననే భయాన్ని ప్రేక్షకుల్లో కలిగిం చాడు దర్శకుడు. డైలాగ్స్, ఊహకందని ట్విస్టులతో సినిమా చాలా బాగుంది. ఈ సినిమా చూస్తున్నం తసేపు పాతికేళ్ల క్రితం చిరంజీవి గుర్తుకువచ్చారు. 1980,90ల్లో ఆయన బాడీ లాంగ్వేజ్ ఎలా ఉందో.. ఇందులోనూ సేమ్ అలాగే కనిపించారు. ఇక ప్రకాశ్రాజ్, కేథరిన్ బాగా చేశారు. వారి పాత్రలూ సినిమా విజయంలో స్థానం దక్కించుకున్నాయి'' అని పరుచూరి వివరించారు.

మెగాస్టార్ సినిమాలో అక్కినేని హీరోకి బంపరాఫర్

సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య'తో బ్లాక్బస్టర్ హిట్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి.. వరుసగా పలు ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారు. వాటిల్లో భోళా శంకర్ ఒకటి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. తమిళంలో మంచి విజయం సాధించిన 'వేదాళం' సినిమాకు ఇది రీమేక్. ఇందులో చిరంజీవి సోదరి పాత్రలో స్టార్ హీరోయిన్ కీర్తి సురేశ్ నటిస్తోంది. ఇప్పుడు ఈ సినిమాలో ఓ అక్కినేని హీరో కూడా చేరినట్టు లేటెస్ట్‌గా చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆ హీరో మరెవ్వరో కాదు.. సుశాంత్. అతని పుట్టినరోజు సందర్భంగా.. భోళా శంకర్ మేకర్స్ ఈ విషయాన్ని రివీల్ చేశారు. ఇందులో అతడు కీర్తి బాయ్‌ఫ్రెండ్‌గా కనిపించనున్నాడు.తొలుత హీరోగా మాత్రమే ప్రయత్నాలు చేసిన సుశాంత్.. ఇప్పుడు వైవిధ్యభరితమైన పాత్రల్లో నటించేందుకు ఆసక్తి చూపుతున్నాడు. ఇదివరకే 'అల వైకుంఠపురములో' సుశాంత్ ఓ కీ రోల్లో నటించిన విషయం తెలిసిందే! ఇప్పుడు అతడు ఏకంగా మెగా ఆఫర్ పట్టేశాడు. నిజానికి.. ఈ భోళా శంకర్ సినిమాను ఏప్రిల్ 14వ తేదీన రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ.. షూటింగ్ జాప్యం అవ్వడంతో వాయిదా వేయక తప్పలేదు. కొత్త రిలీజ్ డేట్ని ఇంకా ప్రకటించాల్సి ఉంది. మెహర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చిరు సరసన మిల్కీ బ్యూటీ తమన్నా కథానాయికగా నటిస్తుంది. ఏకే ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు మహతి స్వరసాగర్ సంగీతం సమకూరుస్తున్నాడు.

మనం సినిమా

తీరం తాకనున్న 'ఎన్టీఆర్ 30' తుఫాన్

నందమూరి అభిమానుల్లో ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్న అప్డేట్ బయటకి వచ్చేసింది. ఎన్టీఆర్ 30 ముహూర్తం ఎప్పుడు? ఏ రోజు ఎన్టీఆర్-కొరటాల శివ సినిమా స్టార్ట్ అవుతుంది అని చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఫాన్స్‌కి స్వీట్ షాక్ ఇస్తూ 'తుఫాన్ హెచ్చరిక' అంటూ ఎన్టీఆర్ ఆర్ట్స్ నుంచి ఒక ట్వీట్ బయటకి వచ్చింది. ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా అనౌన్స్‌మెంట్ తోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన 'ఎన్టీఆర్ 30' మూవీ లాంచ్ మార్చ్ 23న జరగబోతుంది అంటూ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. నిజానికి ఈ ముహూర్త కార్యక్రమం గత నెలలోనే జరగాల్సి ఉండగా తారకరత్న మరణించడంతో 'ఎన్టీఆర్ 30' లాంచ్ వాయిదా పడింది. కొత్త డేట్ మార్చ్ 23ని లాక్ చేసి ఎన్టీఆర్ 30 సినిమా ముహూర్త కార్యక్రమాన్ని చెయ్యడానికి చిత్ర యూనిట్ రెడీ అయ్యారు. ఈ ముహూర్త కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి వస్తాడు అనే రూమర్ వినిపిస్తోంది. ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనే విషయం తెలియాల్సి ఉంది.ఆచార్య సినిమా నుంచి చిరుకి కొరటాల శివకి మధ్య గ్యాప్ వచ్చింది అనే మాట ఇండస్ట్రీలో చాలా ఎక్కువగా వినిపిస్తోంది. ఈ మాటకి ఎండ్ కార్డ్ వెయ్యడానికి అయినా చిరు, ఎన్టీఆర్ 30 ముహూర్త కార్యక్రమానికి వస్తాడని అంతా అనుకుంటున్నారు. జనతా గ్యారేజ్ తర్వాత ఎన్టీఆర్-కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమాపై భారి అంచనాలు ఉన్నాయి. శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఎన్టీఆర్ 30 విషయంలో కొరటాల శివ చాలా జాగ్రత్తలు తీసుకున్నాడు. రాజమౌళితో సినిమా చేసిన తర్వాత ఏ దర్శకుడితో వర్క్ చేసిన ఆ మూవీ ఫ్లాప్ అవుతుంది అనే సెంటిమెంట్ కి విపరీతంగా బలైన కొరటాల శివ, ఎన్టీఆర్ విషయంలో అలాంటి తప్పు జరగకూడదనే స్క్రిప్ట్ ని పక్కాగా రెడీ చేసాడట. రాజమౌళి సినిమా తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న ఈ సినిమాతో కొరటాల శివ ఎలా అయినా హిట్ కొట్టి ఆ సెంటిమెంట్ కి ఎండ్ కార్డ్ వేస్తాడేమో చూడాలి. నెక్స్ట్ సమ్మర్ ని టార్గెట్ చేస్తూ ఎన్టీఆర్ 30 రెగ్యులర్ షూటింగ్‌ని మార్చ్ 30న మొదలుపెట్టనున్నారు.

ర్యాప్ సాంగ్‌తో రఫ్ఫాడించిన బాలయ్య!

=ఆహాలో ప్రసారం అవుతున్న తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 2 మరో స్థాయికి చేరుకుంది. లాస్ట్ సీజన్‌లో టాప్ సిక్స్ కంటెస్టెంట్స్‌తో కలిసి సందడి చేసిన నందమూరి నట సింహం బాలకృష్ణ ఈసారి వేలాది మందిలోంచి ఎంపికైన పన్నెండు మంది కంటెస్టెంట్స్‌ను పరిచయం చేశారు, అయితే అది ర్యాప్ సాంగ్ రూపంలో కావడం విశేషం. తెలుగు ఇండియన్ ఐడల్ కు ఎంపికైన శ్రుతి, జయరాం, ప్రణతి, కార్తీక్, లాస్య ప్రియ, చక్రపాణి, మానస, ఆదిత్య, సౌజన్య, వైష్ణవి, సాకేత్, యతి లను ఒక్కొక్కరిగా వేదికపైకి రాగయుక్తంగా పిలుస్తూ బాలకృష్ణ వారితో కలిసి స్టెప్పులేశారు. ఆ తర్వాత అదే ఊపులో న్యాయ నిర్ణేతలు తమన్, గీతామాధురి, కార్తీక్ లనూ ఆహ్వానించారు. ఎన్బీకే టాప్ 12 కంటెస్టెంట్స్ ను ప్రెజెంట్ చేయగానే 'జై బాలయ్యా' అంటూ ఫ్లోర్ దద్దరిల్లింది. శుక్రవారం ఎపిసోడ్ లో విశాఖ నుండి వచ్చిన సౌజన్య మొదటగా పాట పాడింది. బాలకృష్ణ వందో చిత్రం 'గౌతమీ శాతకర్ణి'లోని ఆ పాట వినగానే బాలయ్య ఖుషీ అయిపోయారు. బొమ్మ బ్లాక్ బస్టర్ పెర్ఫార్మెన్స్ అంటూ కితాబిచ్చారు. అంతేకాదు సౌజన్య చిట్టి కూతురుకు బాలకృష్ణ వెండి కాలి పట్టీలను కానుకగా ఇచ్చారు. ఆ తర్వాత సాకేత్ విశ్వక్ సేన్ మూవీ 'ఫలక్ నుమా దాస్'లోని మెలోడీ గీతాన్ని పాడి ఆకట్టుకన్నాడు. అతన్ని బాలకృష్ణ అభినందించాడు. మూడో కంటెస్టెంట్ గా వచ్చిన లాస్య ప్రియ 'సింహా' చిత్రంలోని టైటిల్ సాంగ్ ను ఆలపించింది. సిద్ధపేట నుండి తన బామ్మ బాలకృష్ణకు చూడానికి వచ్చారని చెప్పడంతో ఆమెను స్టేజ్ ఎక్కించారు. తాను ఎన్టీయార్ అభిమానినని, ఆయన పోషించిన రాముడు, కృష్ణుడు పాత్రల చిత్రపటాలను తాను ఇంట్లో పెట్టుకున్నానని బామ్మగారు చెప్పారు. అంతేకాదు బాలకృష్ణతో కలిసి 'నన్ను దోచుకొందువటే' గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత ఆమెకోసం బాలకృష్ణ ప్రత్యేకంగా బొబ్బట్లు వేసి పెట్టారు. ఈ ఎపిసోడ్ లో చివరగా మానస 'సీతయ్య' సినిమాలోని 'ఒక్క మగాడు' పాటను పాడింది. ముందుపాట సమయంలో తన తండ్రి ఎన్టీయార్ ను తలుచుకున్న బాలయ్య ఈ సినిమాలో హీరోగా నటించిన అన్న హరికృష్ణను స్మరించుకున్నారు. ఆమెది బొమ్మ బ్లాక్ బస్టర్ పెర్ఫార్మెన్స్ అంటూ కితాబిచ్చారు. బాలకృష్ణ ఎంట్రీతో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 2లో జోష్ పెరిగింది. బాలకృష్ణతనదైనమార్క్‌పంచ్‌లతోన కొందరితో ఆడుకున్నాడుముఖ్యంగా హేమచంద్ర, కార్తీక్ లను ఆటపట్టించాడు

కో-స్టార్‌ను బ్లాక్, అన్ బ్లాక్ చేసిన ఐకాన్ స్టార్!

హీరోయిన్ భానుశ్రీ మెహ్రో గుర్తుందా!? గుణశేఖర్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన 'వరుడు' సినిమాలో హీరోయిన్! ఆ సినిమా తర్వాత అమ్మడికి చెప్పుకోదగ్గ అవకాశాలు రాలేదు.దానికి కారణం లేకపోలేదు. ఆ చిత్ర దర్శకనిర్మాతలు ఓ స్ట్రేటజీ ప్రకారం మూవీలో హీరోయిన్ ఎవరు అనే విషయాన్ని హైడ్ చేశారు. సినిమా విడుదలైన తర్వాత భానుశ్రీ మెహ్రో ఐడెంటిటీని రివీల్ చేశారు. కానీ సినిమా అప్పటికే ఫ్లాప్ టాక్ తెచ్చుకోవడంతో భానుశ్రీ మెహ్రోకు రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అల్లు అర్జున్, భానుశ్రీ మెహ్రో హైదరాబాద్‌లో కొన్ని పెళ్ళిళ్ళలకు హాజరై నవ వధూవరులకు శుభాకాంక్షలు కూడా తెలిపారు. కానీ ఆ పబ్లిసిటీ కూడా మూవీ కలెక్షన్స్‌ను పెంచలేకపోయింది.ఇదిలా ఉంటే ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకప